RNI.No.TELTEL/2000/00272

ASHISH MEDIA SERVICES (AMS)
You can download news from our 'AMS News Agency'
Logon to our website and registar.
News from the Unreached
AMS NEWS
www.ashishmediaservices.blogspot.com
Contant No. :9247698676

Estd.: 2000
www.voodayam.com /voodayam /Voodayam

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

రిపోర్టర్లు కావలెను...
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.
- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్
సెల్: 9247698676

సంపుటి : 28 || సంచిక :106 || హైదరాబాద్ || శనివారం, మే 24, 2025 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 3.00 || పేజీలు : 12




## బసవేశ్వర విగ్రహాన్ని ఆవిష్కరించిన సీఎం...

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం సంగారెడ్డి జిల్లాలో పర్యటించారు. జిల్లాలోని జహీరాబాద్ మండలం హుగ్గెల్లిలో బసవేశ్వర మహారాజ్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. మంత్రులు కొండా సురేఖ, దామోదర రాజనర్సింహ, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎంపీ సురేష్ షెట్కర్, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

### అందరికీ నాణ్యమైన విద్య

# అదే మా ప్రభుత్వ లక్ష్యం

◆ "ఎడ్యుకేషన్ ఎక్స్ పో - 2025" ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్**

అందరికీ నాణ్యమైన విద్యను అందించడమే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, అందుకు అనుగుణంగానే ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల, శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం హెచ్ఐసీసీలో టీవీ 9, క్యాబ్ కన్సల్టెంట్స్ సంయుక్తాధ్వర్యంలో ఏర్పాటు చేసిన "ఎడ్యుకేషన్ ఎక్స్ పో - 2025''ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. విద్య, వైద్యంపై తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఈ సందర్భంగా ఆయన వివరించారు. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో విద్యా వ్యవస్థ నిర్లక్ష్యానికి గురైందని, దాన్ని తిరిగి గాడిలో పెట్టి అందరికి నాణ్యమైన విద్యను అందించేందుకు శ్రీకారం చుట్టామన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ



అభివృద్ధికి అప్పుడూ... ఇప్పుడూ కాంగ్రెస్ పార్టీ మాత్రమే కృషి చేసిందన్నారు. మన విద్యార్థులు ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడే అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించేందుకు 1991 - 1992 లోనే అప్పటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఓ వైపు సర్కార్ బడులను బలోపేతం చేస్తూనే... మరోవైపు ప్రైవేట్ విద్యా సంస్థల ఏర్పాటును ప్రోత్సహించిందన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థలకు ధీటుగా సర్కార్ బడులను తీర్చి దిద్దేందుకు చిత్తశుద్ధితో పని చేస్తున్నామన్నారు. తెలంగాణ యువత ప్రతిభే మనకు పెద్ద ఆస్తి అని, అందుకే ప్రపంచ స్థాయి దిగ్గజ కంపెనీలు మన దగ్గర పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొస్తున్నాయన్నారు. రాష్ట్రంలో ఏటా 2.5 లక్షల మంది గ్రాడ్యుయేట్ పట్టా తీసుకుంటున్నారని, కానీ... వారిలో చాలా మందికి పరిశ్రమలకు అవసరమైన కనీస నైపుణ్యాలు ఉండటం లేదన్నారు. ఈ అంతరాన్ని తగ్గించేందుకు ప్రైవేట్ విద్యా సంస్థలు కృషి చేయాలని సూచించారు. నాణ్యమైన విద్యను అందించి విద్యార్థులను అత్యుత్తమ నైపుణ్య మానవ వనరులుగా తీర్చి దిద్దాలని, అందుకోసం "యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ"తో భాగస్వామ్యం కావాలని వారిని కోరారు. ఉన్నత విద్యపై తల్లిదండ్రులు, విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న టీవీ 9 యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. ఇలాంటి సదస్సులను గ్రామీణ ప్రాంతాల్లోనూ నిర్వహించేందుకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలాకృష్ణా రెడ్డి, పలు ప్రైవేట్ విద్యా సంస్థలు, టీవీ 9, క్యాబ్ కన్సల్టెంట్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

### తెలంగాణను ప్రశంసలతో ముంచిన మిస్ వరల్డ్ కాంటెస్టెంట్లు

# మహిళల భద్రత, సాధికారతకు ఆదర్శంగా నిలుస్తున్న తెలంగాణ

● 'తెలంగాణ అభివృద్ధి, ఆత్మీయత, ఆత్మగౌరవానికి ప్రతీక" ు అంతర్జాతీయ అందాల కిరీటధారులు

హైదరాబాద్, మే 23, 2025: 72వ మిస్ వరల్డ్ ఫెస్టివల్‌లో భాగంగా హైదరాబాద్‌లో నిర్వహించిన "హెడ్-టు-హెడ్ చాలెంజ్" ఫినాలే సందర్భంగా, వివిధ ఖండాల నుంచి వచ్చిన అందాల కిరీటధారులు తెలంగాణ రాష్ట్రాన్ని ు ముఖ్యంగా హైదరాబాద్‌ను ు అభినందనలతో ముంచెత్తారు. ఈ పోటీ సందర్భంగా జడ్జీలు అడిగిన ప్రశ్నలకు తెలంగాణ సంస్కృతి, అభివృద్ధి, మహిళల సాధికారత, భద్రతకు సంబంధించి ఎశీ౯వర్ఘుత౦ చేసిన వ్యాఖ్యలు ప్రపంచ దృష్టిని ఆకర్షించాయి.

మహిళల భద్రతపై అభినందనలు:

తెలంగాణ రాష్ట్రం మహిళల భద్రతను హక్కుగా గుర్తించి, తగిన చర్యలు తీసుకుంటుందన్న విషయాన్ని పలువురు స్పష్టం చేశారు. భద్రత అనేది ఒక హక్కు, దానిని అందించడంలో తెలంగాణ ముమ్మందు ఉందన్నారు. హైదరాబాద్ నగర వీధుల్లో మహిళలు రాత్రిపూట కూడా భయపడకుండా స్వేచ్ఛగా తిరగగలగడం



ఆశ్చర్యాన్ని కలిగించిందని చెప్పారు. ఇది ఒక సురక్షిత నగరానికి ప్రతీక అని అభివర్ణించారు. పోలీస్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించి, అక్కడ షీ టీమ్స్, హాక్ ఐ, 24 x 7 పర్యవేక్షణ వంటి సాంకేతిక భద్రతా వ్యవస్థలను పరిశీలించి మహిళల రక్షణ కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వారికి విశేషంగా అక్కర్శించయని అన్నారు.తెలంగాణను ప్రపంచానికి ఎలా పరిచయం చేస్తారు?తెలంగాణ సాంకేతికత, వైద్య రంగాల్లో అభివృద్ధి చెందడమే కాకుండా, మహిళల హక్కులు, విద్య, సాధికారతకు కూడా అత్యున్నత ప్రాధాన్యతనిచ్చే రాష్ట్రంగా పలువురు వివరించారు. ఇది ప్రపంచానికి శక్తివంతమైన సందేశాన్ని అందిస్తున్నదని అభిప్రాయపడ్డారు.తెలంగాణ ప్రజల ఆత్మీయత, ఆదరణ, ఆతిథ్య భావం ప్రత్యేకంగా నిలిచిందని అన్నారు. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలు స్ఫూర్తిదాయకంగా అనిపించాయని, 'బ్యూటీ విత్ పర్పస్' భావన ఇక్కడ జీవనశైలిల్లో కనిపించిందని చెప్పారు.తెలంగాణ అనుబంధాల తాటిపై నిలిచిన భూమి, స్నేహబంధాలకు నిలయం, సంస్కృతికి ప్రతీకగా భావిస్తున్నామని చెప్పారు.72వ మిస్ వరల్డ్ కాంటెస్టెంట్ల కళ్లలో తెలంగాణ ఒక అభివృద్ధి చెందిన, మహిళలకు భద్రత కలిగిన, ఆత్మీయత నిండిన ప్రగతిశీల రాష్ట్రంగా నిలిచింది. వారు వ్యక్తం చేసిన అభిప్రాయాలు తెలంగాణ కీర్తి, అతిద్య, పురోగతిని అంతర్జాతీయంగా తెలియజేస్తున్నడంలో సందేహం లేదు.

# యుద్ధప్రాతిపదికన పాలేరు సాగర్ యూటీ పనులు

◆ ఎట్టి పరిస్థితుల్లోనూ జూలై 10లోగా నీటిని విడుదల చేయాల్సిందే

◆ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి పొంగులేటి



హైదరాబాద్ : ఖమ్మం జిల్లాలో సుమారు నాలుగు లక్షల ఎకరాలకు సాగునీటిని అందించే పాలేరులోని నాగార్జున సాగర్ ఎడమ ప్రధాన కాలువ అండర్ టన్నెల్ ( యూటీ) నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ఎట్టిపరిస్థితుల్లోనూ వచ్చే జూలై 10వ తేదీనాటికి పూర్తిచేసి వానాకాలం సీజన్‌కు రైతాంగానికి నీటిని విడుదల చేయాలని ఆదేశించారు. శుక్రవారం ఆయన కూసుమంచి మండలం జుజ్జులరావుపేటలో జరుగుతున్న పాలేరు సాగర్ కాలువ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు సెప్టెంబర్‌లో పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలం జుజ్జులరావు పేట సమీపంలో పాలేరు రిజర్వాయర్ దగ్గర ప్రధాన కాలువపై అండర్ టన్నెల్ ( యూటీ) కొట్టుకపోయిందన్నారు. రైతులకు ఇబ్బంది కలగకూడదన్న ఆలోచనతో అప్పట్లో తాత్కాలిక ఏర్పాట్లు చేసి సాగునీటిని అందించడం జరిగింది. శాశ్వత ప్రాతిపదికన రూ 14.20 కోట్లతో ఈ యూటీ కాలువ మరమ్మతులను ప్రారంభించడం జరిగిందని ఖమ్మం జిల్లాలో వ్యవసాయ రంగానికి జీవనాధారమైన ఈ కాలువ మరమ్మతులను పూర్తిచేసి సాగునీరు అందిస్తాం. దీనివలన ఖమ్మం జిల్లాలో సుమారు నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుండగా ఒక్క పాలేరు నియోజకవర్గంలో 1.33 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. వానాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని అత్యంత ప్రాధాన్యతా క్రమంలో అవసరమైతే రోజుకు రెండు షిఫ్ట్‌ల క్రమంలో పనిచేసి గడువులోగా నిర్మాణపనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

# ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్

### నేడు నిటి అయోగ్ సమావేశంలో పాల్గొననున్న సీఎం

### ప్రధాని మోడీతో భేటీ కానున్నరేవంత్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ బయల్దేరి వెళ్లారు. శనివారం అక్కడ జరిగే నీతి అయోగ్ సమావేశంలో పాల్గొనేందుకు వీలుగా ఆయన శుక్రవారం సాయంత్రం హస్తినకు చేరుకున్నారు. 2018 తర్వాత తొలిసారిగా నీతిఆయోగ్ సమావేశానికి హాజరవుతున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంతే కావటం గమనార్హం. ఢిల్లీ ప్రగతి మైదాన్‌లోని భారత్ మండపంలో శనివారం జరిగే నీతిఆయోగ్ సమావేశానికి సీఎం హాజరుకానున్నారు. భారత్ మండపంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఇతర ముఖ్యమంత్రులతో కలిసి ఆయన అల్పాహారం స్వీకరించనున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కలిసి గ్రూప్ ఫోటో కార్యక్రమంలో పాల్గొంటారు.

**సీఎం పర్యటనువివరాలు...**

వికసిత్ రాజ్య ఫర్ వికసిత్ భారత్ ఎజెండాగా ఏర్పాటు చేసిన నీతి అయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ మీటింగ్లో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ను ఆవిష్కరించనున్న ముఖ్యమంత్రి.

ు2047 నాటికి తెలంగాణ రాష్ట్రం సాధించదల్చుకున్న లక్ష్యాలు.. పాలసీలు.. సుపరిపాలన విధానాలు.. రాష్ట్రాల అభివృద్ధికి కేంద్రం అందించాల్సిన సహాయ సహకారాలపై రాష్ట్రం తరఫున ప్రత్యేక నివేదిక సమర్పించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణ అభివృద్ధే లక్ష్యంగా పెట్టుబడుల సాధన, మౌలిక వసతుల అభివృద్ధికి తెలంగాణ రైజింగ్‌తో ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం

తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా మార్చడం లక్ష్యంగా పెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.

ుఐటీ, ఫార్మా, అర్బనైజేషన్‌లో ముందున్న తెలంగాణ ఆ రంగాల్లో మరింత ముందుకు పోయేందుకు ప్రజాప్రభుత్వం చేపడుతున్న చర్యలను వివరించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ుఆర్ఆర్ఆర్, రేడియల్ రోడ్లు, డ్రైపోర్ట్, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, ఐటీఐలను ఏటీఆర్‌లుగా మారుస్తూ మౌలిక వసతులు, యువతకు నైపుణ్య శిక్షణతో పాటు ప్రపంచ స్థాయి సౌకర్యాలతో యూనివర్సిటీల ఏర్పాటుపై సీఎం ప్రసంగం

సాగు రంగం అభివృద్ధికి చేసిన రుణమాఫీ, వరికి బోనస్, సంక్షేమంలో భాగంగా అందిస్తున్న సన్న బియ్యం, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే పథకం... మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ సరఫరా, రూ.500కే సిలిండర్ సరఫరాలను వివరించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

సామాజిక సాధికారితలో భాగంగా ఎస్సీ కులాల ఉప వర్గీకరణ, కుల గణన, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని శాసనసభలో తీర్మానించిన విషయాన్ని ప్రస్తావించనున్న ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

## ఎస్సీ గురుకులాల మూసివేత నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి.

### -పేదలకు నాణ్యమైన విద్యను దూరం చేస్తారా?

### -కెవిపిఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి టి స్కైలాబ్ బాబు

రాష్ట్రవ్యాప్తంగా 12 గురుకుల జూనియర్ కళాశాలలను మూసివేయాలనే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవిపిఎస్) రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు ఒక ప్రకటనవిడుదల చేశారు రాష్ట్ర ప్రభుత్వం గురుకుల జూనియర్ కళాశాలలో విద్యార్థులు లేరనే సాకుతో జూనియర్ కళాశాల మూసివేయడం పేద విద్యార్థులకు నాణ్యమైన ఉన్నతఉద్యను దూరం చెడమేనని విమర్శించారు ప్రభుత్వం అడ్మిషన్ల ప్రక్రియ జాప్యం వల్లనే గురుకుల జూనియర్ కళాశాలలో విద్యార్థులు చేరలేకపోతున్నారని అన్నారు. కళాశాలలో అడ్మిషన్లు విద్యా సంవత్సరం ప్రారంభంలో నే తక్షణ ప్రవేశాల విధానం అమలు చేయడం లేదని అన్నారు. అడ్మిషన్లు జాప్యం చేయడం వలన గురుకుల జూనియర్ కళాశాలలో విద్యార్థులు అడ్మిషన్ పొందలేకపోతున్నారని అన్నారు. గురుకుల జూనియర్ కళాశాలను మూసి వేయడం వల్ల పేదవిద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జూనియర్ కళాశాల మూసివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అప్పుల్లో ఉందని స్వయానా ముఖ్యమంత్రి ప్రకటించారని, కోతల్లో భాగంగా పేదవిద్యార్థుల భవిష్యత్ పై దాడి చేస్తుందన్నారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు.

## "సీఎం ప్రజావాణి"ని సందర్శించిన ట్రైనీ ఐ.ఏ.ఎస్. అధికారులు

-చిన్నారెడ్డి, దివ్యలతో భేటీ



హైదరాబాద్ : మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో శుక్రవారం జరిగిన " సీఎం ప్రజావాణి" ని శిక్షణ పొందుతున్న తెలంగాణ రాష్ట్ర క్యాడర్ ఐఏఎస్ అధికారుల బృందం సందర్శించింది.సీఎం ప్రజావాణి అమలు జరుగుతున్న తీరును వారు క్షుణ్ణంగా పరిశీలించారు. పలు అంశాలపై సీఎం ప్రజావాణికి వస్తున్న ప్రజలు అందజేసే వినతి పత్రాల దరఖాస్తులను హెల్ప్ డెస్క్ సిబ్బంది సహకారాన్ని ఇవ్వడం, డెస్క్ అధికారులు వాటిని స్వీకరించి ఆన్లైన్లో సంబంధిత శాఖలకు పంపించే విధానాన్ని, ప్రజావాణి ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ జీ. చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి వారితో జరుపుతున్న సమన్వయ తీరును శిక్షణ పొందుతున్న ఐ.ఏ.ఎస్. అధికారులు పరిశీలించారు. అత్యవసర వైద్య సేవలు అందించే విభాగాన్ని కూడా వారు పరిశీలించారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న ఐఏఎస్ అధికారులు సీఎం ప్రజావాణి ఇన్చార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ లతో భేటీ అయ్యారు. సీఎం ప్రజావాణి గురించి వారు అడిగి తెలుకున్నారు.ప్రజల సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రజావాణి, ప్రవాసి ప్రజావాణి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని చిన్నారెడ్డి వారికి తెలిపారు. సీఎం ప్రజావాణిలో సమస్యల పరిష్కారం ప్రస్తుతం 68 శాతం ఉందని, రానున్న రోజుల్లో 70 శాతానికి మించి అత్యుత్తమ ఫలితాలు ఉంటాయని చిన్నారెడ్డి పేర్కొన్నారు. ప్రజల నుంచి పిటిషన్స్ తీసుకుని సమస్యలు విని సంబంధిత శాఖల అధికారులకు ఫోన్ చేసి, పిటిషన్స్ పై ఎండార్స్ మెంట్ చేసి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు చిన్నారెడ్డి వారికి వివరించారు.సీఎం ప్రజావాణి అమలు తీరు తమకు ఎంతో స్ఫూర్తిని కలిగించిందని, భవిష్యత్తులో ప్రజా సమస్యల పరిష్కారంలో తమకు ఇక్కడి అనుభవాలు చాలా ఉపయోగపడతాయని ట్రైనీ ఐఏఎస్ అధికారులు ప్రణయ్ కుమార్, సాలోని చాబ్ర పేర్కొన్నారు.

# సంపాదకీయం

## ప్రభుత్వ బడిని కాపాడుకోలేమా!

ప్రభుత్వ బడిని కాపాడటం, సంస్కరణల కోసం నూతనంగా నియమించిన తెలంగాణ విద్యాకమిషన్ సర్కార్‌కు కొన్ని సూచ నలు చేసింది. బీదీడు పిల్లల కోసం ఇప్పుడున్న ప్రభుత్వ బడుల స్థానంలో నర్సరీ నుండి రెండవతరగతి వరకు "తెలంగాణ ఫౌండేషన్ స్కూల్" మండ లానికి నాలుగు ఏర్పాటు చేయాలని," నర్సరీ నుండి ఇంటర్ వరకు "తెలం గాణా పబ్లిక్ స్కూల్" మండలానికి కనీసం మూడు చొప్పున ఏర్పరచాలని సిఫార్సు చేసింది, అంతే కాదు, 2025-26 విద్యా సంవ త్సరం నుండి 2029-30కి ఈ ప్రణాళిక అమలు కోసం తగిన ఆర్థిక అంచనా కూడా ఇచ్చింది. మండలంలో నాలుగు ఫౌండేషన్ స్కూల్‌కు 3.5 కోట్ల చొప్పున 14కోట్లు, మూడు పబ్లిక్ పాఠశాలలకు ఒక్కో పాఠశాలకు 12కోట్ల చొప్పున 36కోట్లు వెరసి మండలానికి 50కోట్ల రూపాయలు ఖర్చు అంచనా వేసింది. ఈ లెక్కన 2025-26 ఏడాదికి గానూ వంద మండ లాలు ప్రభుత్వ బడులు తీసుకుంటే ఈఏడాది 5వేల కోట్లు ఖర్చుచేయాలి.బడ్జెట్ కంటేముందే ప్రభుత్వానికి తెలంగాణ విద్యాకమిషన్ నివేదిక ఇచ్చినా బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదు. మరి ప్రభుత్వ పాఠశాల సంస్కరణ ఎలా జరుగుతుంది? ఇంకా పాఠశాల యాక్సెస్ కోసం విద్యాకమిషన్ పలు సూచనలు చేసింది. క్యాచ్‌మెంట్ ఏరియా నుండి పాఠశాల వరకు అవసరమైతే ట్రాన్స్‌పోర్టు సౌకర్యం ఏర్పాటు చేయాలని సిఫార్సు చేసింది. ఈ సిఫార్సు కొత్తదేమీకాదు! సర్వ శిక్షాఅభియాన్ ఇంతకు ముందు యాక్సెస్‌లేని పాఠశాలలకు సిఫార్సు చేసిన ట్రాన్స్‌పోర్ట్ సౌకర్యాన్నే తాజాగా కమిటీ సిఫార్సు చేసింది. దశాబ్దంన్నర క్రితమే సర్వ శిక్షా అభియాన్ ఈ సిఫార్సు చేసింది. అయినా పాలకులు పట్టించుకోకపోవడం వల్ల ఆ పథకం అమలు కాలేదు? ఇప్పుడు మినీబస్సులు,ఆటోలు నిరుద్యోగులకు ఇచ్చి ఉచిత రవాణా సౌకర్యం కల్పించడం అనే ఒక మంచి ఆలోచన తెలంగాణ విద్యా కమిషన్ చేసింది.ఇక గ్రామాలు, పట్టణం మరికొన్నిచోట్ల ఉన్న ఈ వేలాది ప్రభుత్వ పాఠశాలకువిలువైన భూములు న్నాయి. కొన్ని దశాబ్దాలు గా కోట్లాది రూపాయలు వెచ్చించి సర్వశిక్షా అభియాన్ కల్పించిన భవనాలు ఉన్నాయి. ఇంటర్నెట్‌తో పాటు కంప్యూటర్ సౌక ర్యాలు, లేబొరేటరీ సౌకర్యాలు సైతం ఈ పాఠశాలల్లో అంతంత మాత్రమే. బోధించడానికి నిష్ణాతు లైన, శిక్షణ పొందిన ఉపాధ్యా యులు ఉన్నారు. కానీ! "అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్లు" పాఠశాలలో చదువుకునే విద్యార్థుల సంఖ్య రోజురోజుకూ దిగజారి పోతు న్నది. అందులో నూటికి నూరు శాతం వర్తిస్తేనే ప్రభుత్వ పాఠశాల ఏరియాలో పిల్లలు లేరా? ఉన్నారు.కానీ,వారు ప్రభుత్వ పాఠశాల దాటి బస్సుల్లో ప్రయివేటుకు వెళ్తున్నారు. మరికొందరు హాస్టల్ సౌకర్యం ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలకు బాట పడుతున్నారు. పాలకులు ఎవరు అధికారంలోకి వచ్చినా కొన్ని దశాబ్దాలుగా ఓ చిత్రమైన వైఖరిని వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో ఉన్న ముప్పై వేల పైచిలుకు ప్రభుత్వ పాఠశాలలకు నిధులు కేటాయించడం కష్టమని, కొద్ది నిధులతో ప్రజల కోసం తామేదో విద్యావ్యవస్థలో కొత్త ప్రయోగం చేస్తున్నట్లు నటిస్తు న్నారు.అరకొరా రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రక టించి ప్రభుత్వ పాఠశాలలో నమోదును, విద్యార్థుల సంఖ్యను తగ్గించి దెబ్బ తీస్తున్నారు? ప్రజల్ని మసి భూసి మభ్యపెడుతున్నారు? తక్కువ బడ్జెట్‌తో ఉన్నత ఫలితాలు తీసుకొస్తున్నామని చెప్పుకోవడ నికి పనికొస్తాయి తప్ప ఇలాంటి ప్రయోగాల్లో చిత్త శుద్ధి కనపడదు! వీటితో ప్రజలకు ఎలాంటి ఉప యోగం ఉండదని ఇప్పటికే ఆ వ్యవస్థలు నిరూ పించాయి. అంతిమ సారాంశం ఏమిటంటే సకల సౌకర్యాలున్న ప్రభుత్వ పాఠశాలల్లో చదవు కోవాల్సిన విద్యార్థులను అటు ప్రయివేటు పాఠశాల వ్యవస్థ, ఇటు గవ్నమెంటే అర్థం కాని ప్రత్యేక పాఠశాలల ఏర్పాటు, వెరసి రాష్ట్రంలో ఉన్న ముప్పై వేల పైచిలుకు ప్రభుత్వ పాఠశాలలకు సగానికిపైగా మూతపడే దిశగా ప్రయా ణం కొనసాగుతున్నాయి. 2023-24 ప్రభుత్వ విద్యా గణాంకాల్ని అనుసరించి రాష్ట్రంలో ప్రభుత్వ రంగంలో ప్రాథమిక పాఠశాలలు 19,734, ప్రాథమి కోన్నత 3,237, ఉన్నత 4843, రెసిడెన్షియల్ 403, వీటికి అదనంగా ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలలు మరో 662 ఉన్నాయి. మొత్తంగా 30,684 ప్రభుత్వ పాఠశాలలు ప్రస్తుతం మనుగడలో ఉన్నాయి.ఇక ప్రయివేటు రంగంలో గుర్తింపు పొందిన 12,126 పాఠ శాలలుండగా ఇందులో అత్యధికంగా ఆరువేల పైచిలుకు ప్రాథ మిక పాఠశాలలతో కూడిన ఉన్నత పాఠశాలలే!? ప్రభుత్వ పాఠశాలల్లో అర్హతలు, శిక్షణ పొందిన, సబ్జెక్టు నైపుణ్యం కలిగిన 1,48, 456 మంది ఉపాధ్యాయులు పని చేస్తుండగా, కేవలం పన్నెండు వేల ప్రయివేటు రంగంలోని పాఠ శాలల్లో సరైన కనీస వేతనంగానీ, సరైన శిక్షణగానీ, తగిన మందిలో కనీసం నైపుణ్యంగానీ లేని1,89, 438 మంది ప్రయివేటు ఉ పాధ్యాయులు ఉన్నారు.అంతేకాదు, ప్రభుత్వ పాఠశాలలో ప్రతి19 మందికి ఒక ఉపాధ్యాయుడు ఉంటే, ప్రయివేటు పాఠశాలలో అనుపాతం 24గా ఉంది. అంటే ఇక్కడ ప్రయివేటు యాజమాన్యాలు లాభాలే ధ్యేయంగా పని చేయడంతో పాటు ఉపాధ్యాయులకు తక్కువ వేతనాలిస్తూ శ్రమదోపిడీకి పాల్పడుతున్నట్లు ప్రభుత్వ గణాంకాలే స్పష్టం చేస్తున్నాయి.ఇక ప్రభుత్వ పాఠశాలల్లో కూడా అనాలోచిత అసమతుల్యత ఉంటున్నది. విద్యార్థులు అత్యధికంగా ఉన్న వందల రెసిడెన్షియల్ పాఠశాలల్లో అరకొర వేతనాలతో పని చేసే ఉ పాధ్యాయుల పర్యవేక్షణలో ఎక్కువ సంఖ్య లో విద్యార్థులు ఉండగా, రాష్ట్రంలోని ఐదు వేల పైచిలుకు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో అన్ని రకాల అర్హత, నైపుణ్యం ఉన్న ఉపాధ్యాయులున్నప్పటికీ సరైన సంఖ్యలో విద్యార్థుల నమోదు లేదు? ఈ అగాథానికి మూలం ముందు చూపు లేని, తాత్కా లిక ప్రచారం పటాటోప చర్యలే. దశా బ్దాలుగా ప్రభుత్వ పాఠశాల వ్యవస్థపై కొనసాగు తున్న నిర్లక్ష్యధోరణి, పాలకుల ప్రయివేటు విద్యా వ్యవస్థను ప్రోత్సహించే విద్యా,ఉద్యోగ బాధ్యతల నుండి వైదొలిగే చర్యల్లో పాలకులు నిమగ్న మవ్వడమే. ప్రభుత్వ విద్యారంగంలో ఉన్న పాఠశాల లు స్థితిగతులు గాలికొదిలి కొత్తదనం, ఎక్సలెన్సీ పేరుతో ప్రభుత్వ పాఠశాలలకు సమాంతరంగా వివిధ రకాల రెసిడెన్షియల్ పాఠశాలల వ్యవస్థను ఏర్పరచడం ప్రభుత్వ పాఠశాలలకు మరో శాపంగా మారింది. కొత్తగా ఏర్పాటు చేసిన గురుకులాలు తప్పని కాదు, కానీ అదే స్థాయిలో ప్రభుత్వ పాఠశా లలను కూడా బలోపేతానికి చర్యలు తీసుకోక పోవడం ప్రధాన లోపం. ప్రభుత్వ విద్యారంగం అస్తవ్యస్తం మూలంగానే సమా జంలో కుల,మత, ప్రాంతీయ వైష్యమ్య బీజాలతో పాటు శరీరక శ్రమపట్ల సరైన గౌరవం, క్రమశిక్షణ లోపించింది.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యతోపాటు సామాజిక అవగాహన, వ్యక్తిత్వ వికాసం, సవాళ్లను ఎదుర్కొనే శక్తి విద్యార్థుల్లో సహజ సిద్ధంగా అలవడుతుందన్న విషయం పాలకులు గుర్తించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కడ లోపాలు జరుగుతున్నాయో గుర్తించి వాటిని సరిదిద్ది విద్యార్థుల నమోదుకు అవసరమైన చర్యలు తీసుకోవడం, నాణ్యమైన భోజన వసతులు ఏర్పాటు చేయడం, మరికొన్ని పాఠశా లలకు ఉచిత రవాణా సౌకర్యాలు ఏర్పాటు చేయడం లాంటి విద్యాకమిషన్ సూచనలు పరిగణనలోకి తీసుకోవా ల్సిందే. ఇప్పటికే బడిబాట కార్యక్రమం, జూన్ 12నుంచి పాఠశాలలు ప్రార ంభం కానున్న నేపథ్యంలో ఈ కమిటీ సిఫార్సులపై విద్యాశాఖ సమగ్ర కసరత్తు చేయాల్సి ఉంది. ఈ విషయంలో ప్రభుత్వ విద్యావేత్తలు, ఉపాధ్యాయ సంఘాలు ఆలోచనలు, సలహాలు తీసుకోవడం కూడా అవసరం. తెలంగాణా విద్యా కమిషన్ నివేదిక బుట్టదాఖలు కాకుండా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ర్థుల నమోదు పెంచే దిశగా అడుగులు వేయాలి. అలాగే రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు కనీసం ఇరవై శాతం నిధులు కేటాయించాలి. అందరికీ సమానమైన ప్రభుత్వ విద్య మాత్రమే. అదే ఆయా కుటుంబాల దశదిశ మారుస్తుంది. తద్వారా దేశంలో ప్రతిభాపూర్ణ మానవ వనరుల అభివృద్ధికి ఉపయోగపడుతుంది. దేశ ప్రతిష్టను పెంచేందుకు సహకరిస్తుంది.

# నెతన్యాహు అరాచకం

నియంతల ఏలుబడిలో పౌరహక్కులకు తావు ఉండదు. మంచీ, మానవత్వానికి చోటు దొరకదు. నిరంకుశత్వానికే అక్కడ అగ్రతాంబూలం. కానీ, నేటి ఆధునిక యుగంలో ప్రజాస్వామ్యం ముసుగులో నియంతలను తలదన్నే దేశాలున్నాయంటే నమ్మశక్యం కాదు. అలాంటి దేశాల జాబితాలో అగ్రస్థానం ఇజ్రాయెల్ దేనంటే ఆశ్చర్యపోనక్కరలేదు. పేరుకు పార్లమెంటరీ ప్రజాస్వామ్యం వర్ధిల్లుతున్న ఈ దేశంలో అధికార పీఠంపై కూర్చున్నది అక్షరాలా ఓ నియంత. ఆ పెద్దమనిషి పేరు బెంజమిన్ నెతన్యాహు. ఆయన నేతృత్వంలో గాజాపై గత 18 నెలలుగా ఇజ్రాయెల్ సాగిస్తున్న మారణకాండలో 52 వేల మందికి పైగా అసువులు బాశారు. లక్షలాదిమంది క్షతగాత్రులయ్యారు. అయినా ఆయన యుద్ధకాంక్ష మాత్రం తీరలేదు సరికదా, రానురాను మరింత పెచ్చరిల్లుతోంది. గాజాపై 'పరిపూర్ణ విజయం' సాధించేవరకూ విశ్రమించబోనని ఇటీవల ఆయన చేసిన శపథమే ఇందుకు ఉదాహరణ. 'గాజాను మొత్తం స్వాధీనం చేసుకుంటాం.అక్కడ నెలకొన్న కరవు పరిస్థితులను నివారించవలసి ఉంది' అంటూ ఆయన తాజాగా చేసిన ప్రకటన గిచ్చి జోలపాడటమనే సామెతను గుర్తు చేయక మానదు. గాజాను ఇంతటి దుర్భర స్థితిలోకి నెట్టిన నెతన్యాహు ఇప్పుడు దానిని బాగు చేస్తామనడాన్ని చూసి ముక్కున వేలేసుకోనివారు ఉండరు. గాజాలో ప్రస్తుత పరిస్థితిని వర్ణించడానికి మాటలు చాలవు. ఎక్కడ చూసినా శిథిల భవనాలు, బక్కచిక్కిన మనుషులు. ఆకలి బాధను తట్టుకోలేక కళ్లముందే బిడ్డలు చనిపోతుంటే ఏడవడానికి కూడా ఓపికలేని మాతృమూర్తులను చూస్తే ఎవరికైనా గుండె చెరువుకాక మానదు. గాజాకు తక్షణ మానవతాసాయం అందకపోతే, రానున్న 48 గంటల్లో 14వేల మంది చిన్నారులు క్షుద్బాధతో చనిపోయే ప్రమాదం ఉందని ఐక్యరాజ్యసమితి ఆందోళన వ్యక్తం చేసిందంటే, అక్కడి పరిస్థితి ఎంత భీతావహంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. కానీ నెతన్యాహు మనసు మాత్రం కరగడం లేదు. గత కొన్ని నెలలుగా మానవతాసాయంపై ఉక్కుపాదం మోపిన ఆ పెద్దమనిషి, ఐక్యరాజ్య సమితి హెచ్చరికతోనూ దిగిరాకపోగా, పరిమితి సాయానికి మాత్రమే అనుమతినిస్తామనడం కరడుగట్టిన రాక్షసత్వానికి నిదర్శనం. హమాస్ ఉగ్రవాదుల ఏరివేతే లక్ష్యంగా యుద్ధం ప్రారంభించిన నెతన్యాహు ఆ లక్ష్యానికి ఎగనామం పెట్టి, ఆస్పత్రులు, శరణార్థి శిబిరాలపైనా యథేచ్ఛగా బాంబుల వర్షం కురిపిస్తూ అమాయకుల ప్రాణాలు హరిస్తున్నారు. ఇప్పటివరకూ ఇజ్రాయెల్ సైన్యం హతమార్చిన యాభైరెండు వేలమందిలో హమాస్ ఉగ్రవాదులు ఎంతమందో ఆయన చెప్పగలరా? జనవరి నెలలో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని తుంగలో తొక్కి మళ్లీ యుద్ధానికి సిద్ధపడిన నెతన్యాహు ప్రధాన లక్ష్యం గాజా ఆక్రమణే. గాజాను స్వాధీనం చేసుకుని, కరవు పరిస్థితులను నివారిస్తామని నెతన్యాహు చెబుతుండగా, అక్కడి ప్రజలను వేరే చోటికి తరలించి, గాజాను అద్భుతమైన పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అంటున్నారు.మొత్తానికి ఇద్దరికీ ఒకటే లక్ష్యం.. గాజాను హస్తగతం చేసుకోవడం. అమెరికా అధ్యక్ష పదవిని చేపట్టీ పట్టగానే ఆధునిక శాంతిదూత అవతారమెత్తిన ట్రంప్, రష్యా- ఉక్రెయిన్‌బీ హమాస్- ఇజ్రాయెల్ యుద్ధాలపై గుడ్లురిమారు. తక్షణమే యుద్ధవిరమణ జరగకపోతే జాగ్రత్త అంటూ హెచ్చరించారు. కానీ, వాస్తవంలో తాను ఆశించింది జరగకపోగా, ఇజ్రాయెల్‌ను కనీసం చర్చల వేదికపైకి కూడా రప్పించలేకపోతున్నారు. అంతెందుకు, గాజాపై ఇజ్రాయెల్ అమానుష కాండను తాజాగా బ్రిటన్, ఫ్రాన్స్, కెనడా ముక్తకంఠంతో ఖండించగా అమెరికా వాటితో గొంతు కలపకపోవడం దేనికి సంకేతం? ఇజ్రాయెల్‌తో స్వేచ్ఛా వాణిజ్య చర్చలను సైతం నిలిపివేసి, బ్రిటన్ తన నిబద్ధతను చాటుకోవడం ప్రశంసనీయం. హమాస్ చెరలో ఉన్న బందీల విడుదలే లక్ష్యంగా 2023 అక్టోబర్ 1న యుద్ధం ప్రారంభించిన నెతన్యాహు ఇప్పుడు తన లక్ష్యాన్ని తానే తుంగలో తొక్కి గాజా ఆక్రమణ దిశగా అడుగులు వేయడానికి స్వప్రయోజనాలతోపాటు రాజకీయ ప్రయోజనాలు కూడా కారణం. యుద్ధాన్ని ఎంతకాలం కొనసాగిస్తే అంతకాలం తాను పదవిలో కొనసాగవచ్చునన్నది ఆయన ఆలోచనగా కనబడుతోంది. ఇప్పటికే నెతన్యాహుపై అనేక అవినీతి ఆరోపణలపై వివిధ కోర్టులలో విచారణ జరుగుతోంది. మరోవైపు నిరంతర యుద్ధం పట్ల ఇజ్రాయెల్ లోనూ నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రపంచ దేశాలు ఇప్పటికైనా మేలుకోవాలి. బ్రిటన్, ఫ్రాన్స్, కెనడా దేశాల బాటలో ఇజ్రాయెల్‌పై వత్తిడి తెచ్చేందుకు చేయిచేయి కలిపి ముందుకు రావాలి. గాజాకు మానవతా సాయం అందించడమే తక్షణ కర్తవ్యంగా నెతన్యాహు మెడలు వంచేందుకు ప్రణాళికాబద్ధంగా ముందడుగు వేయాలి.

# గ్రీన్‌గ్యాస్‌కు గ్లోబల్ ట్యాక్స్...

గ్లోబల్ వార్మింగ్ కట్టడికోసం గ్రీన్‌హౌస్ ఉద్గారాల (హరిత వాయువుల వెల్లువ)పై గ్లోబల్ ట్యాక్స్ విధించడానికి షిప్పింగ్ వనరుగా ఉన్న ప్రధాన దేశాలు అంగీకారం తెలిపాయి. దీని ప్రకారం నౌకలు విడుదల చేసే ప్రతి టన్ను కార్బన్ డైయాక్సైడ్‌పై ఇకనుంచి కనీసం 100 డాలర్ల వంతున పన్ను విధించనున్నాయి. ఆయా దేశాల నౌకలు లక్షాలను చేరలేకపోయినా, ఇంటర్నేషనల్ మారిటైం ఆర్గనైజేషన్ నెట్ జీరో ఫండ్‌కు నిధులు అందించకున్నా 2028 నుంచి ఈ ట్యాక్స్‌ను వసూలు చేయనున్నారు. ఇందుకు సంబంధించి ఏప్రిల్ 11న లండన్‌లో 60కి పైగా దేశాల ప్రతినిధులతో ఇంటర్నేషనల్ మారిటైం ఆర్గనైజేషన్ (ఐఎంఒ) సమావేశం జరిగింది. అయితే అగ్రరాజ్యం అమెరికా మాత్రం దీనికి గైర్హాజరు కావడం గమనార్హం. ఓడల్లో వాడే ఇంధనానికి సైతం ఈ సమావేశం పలు ప్రమాణాలను నిర్దేశించింది. మొత్తం ఉద్గారాల్లో షిప్పింగ్ వాటా 3 శాతమని ఐక్యరాజ్యసమితి గణాంకాలు చెబుతున్నాయి. ఓడల సంఖ్యతోపాటు వాటి పరిమాణం పెరుగుతుండడం, అందుకు అనుగుణంగా ఇంధనవాడకం విపరీతంగా పెరిగిపోతుండటంతో రానున్న రోజుల్లో షిప్పింగ్ ఉద్గారాలు ఇంకా ఎక్కువవుతాయని భావిస్తున్నారు. ఐఎంఒ భేటీలో కుదిరిన ఒప్పందంపై సెక్రటరీ జనరల్ ఆర్సెనియో డొమింగెజ్ హర్షం వెలిబుచ్చారు. వాతావరణ మార్పులను ఎదుర్కోవడానికి షిప్పింగ్ ఆధునికీకరణకు ఎన్నో సంక్లిష్టమైన సవాళ్లను ఎదుర్కొంటూ ఈ బృందం అర్థవంతమైన ఏకాభిప్రాయాన్ని సాధించిందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రపంచ వాణిజ్యానికి సముద్ర నౌకా రవాణా అన్నది వెన్నుముక వంటిది. ఏటా సుమారు 12 బిలియన్ టన్నుల సరకు నౌకలపై రవాణా అవుతుందని యునైటెడ్ నేషన్స్ ట్రేడ్ అండ్ డెవలప్‌మెంట్ (యుఎన్‌సిటిఎడి) 2023 నివేదిక వెల్లడిస్తోంది. 2022లో సముద్ర వాణిజ్యం 0.4 శాతం తగ్గినా, కంటైనర్ల ద్వారా రవాణా (2024 నుంచి కంటైనర్ల రవాణా ఏటా 3% పెరుగుతోంది) చమురు, గ్యాస్ రవాణా 2022 నుంచి క్రమంగా 6%, 4.6 శాతం పెరుగుతుండడంతో 2028 నాటికి మొత్తం సముద్ర వాణిజ్యం 2.1% నుంచి 2.2% వరకు పెరుగుతుందని అంచనా.ఈ విధమైన పెరుగుదల ఇంధన వాడకానికి మరింత ఆజ్యం పోస్తుంది. గత దశాబ్దకాలంగా షిప్పింగ్ ఉద్గారాలు విపరీతంగా పెరుగుతున్నాయి. ఏటా విడుదలయ్యే ఒక బిలియన్ మెట్రిక్ టన్నుల కార్బన్‌డైయాక్సైడ్ ఉద్గారాలు, 3% గ్లోబల్ గ్రీన్‌హౌస్ గ్యాస్‌తో సమానం. భారీ నౌకలు ప్రతి ట్రిప్పుకు ఎక్కువ సరకును రవాణా చేస్తుంటాయి. భారీ మొత్తంలో ఇంధనాన్ని మండిస్తుంటాయి. పనామా, లిబేరియా, మార్షల్ దీవుల్లో ఇదే పరిస్థితి. ప్రపంచం మొత్తం మీద రవాణా అయ్యే టన్నుల సరకుల్లో మూడోవంతు ఈ రేవుల ద్వారానే జరుగుతుంది. అంతే సమానంగా ఉద్గారాలు విడుదల అవుతుంటాయి. ఇంటర్నేషనల్ మారిటైమ్ ఆర్గనైజేషన్ (ఐఎంఒ) 2023 సవరించిన గ్రీన్‌హౌస్ గ్యాస్ (జిహెచ్‌జి)వ్యూహం (స్ట్రాటెజీ) ఆశించే లక్ష్యాలను నిర్దేశించింది. 2008 నాటి ఉద్గారాలస్థాయిలను ప్రామాణికంగా తీసుకుని 2030 నాటికి 20% నుంచి 30% వరకు ఉద్గారాలు తగ్గించాలని, 2050 నాటికి జీరో స్థాయికి చేరుకోవాలని నిర్దేశించింది.

అయినప్పటికీ, ఎలాంటి చొరవ తీసుకోకుంటే ఉద్గారాలు మరింత ఎక్కువగా పెరుగుతాయని అంచనా వేశారు. యునైటెడ్ నేషన్స్ ట్రేడ్ అండ్ డెవలప్‌మెంట్ గుర్తించడం బట్టి భౌగోళిక రాజకీయ మార్పులు, ఉక్రెయిన్ యుద్ధం వంటి పరిణామాలు, మళ్లీ చమురు, ఆహార ధాన్యాల నౌకల రవాణా టన్నుల భారం కన్నా మరింత దూరం సాగేలా చేస్తున్నాయి. 2023లో చమురు రవాణా దూరంతోపాటు సుదీర్ఘకాలం సాగింది. ఐఎంఒ మెరైన్ ఎన్విరాన్‌మెంట్ కమిటీ నిర్ణయించిన గ్లోబల్ కార్బన్ టాక్స్ మేరకు ఆయా లక్షాల నౌకలు నెట్ జీరో నిధులను అందించడం కానీ, లేదా ఉద్గారాల నియంత్రణ కానీ చేయలేకపోతున్నాయని వ్యాఖ్యానించింది. ఇది వాడుతున్న ఇంధన ప్రమాణాల బట్టి ఆధారపడి ఉంది. ఉద్గారాలను పూర్తిగా, లేదా కొంత స్థాయివరకు తగ్గించడానికి దోహదపడే హైడ్రోజన్, మెథనాల్, అమెనియా వంటి వాటిని ప్రోత్సహించడం అవసరం. ప్రకృతికి విరుద్ధమైన మానవ కార్యకలాపాల వల్ల భూమి వేడెక్కిపోతూనే ఉంది. 1850లో భూ ఉష్ణోగ్రతను నమోదు చేయడం మొదలైనప్పటి నుంచి అత్యుష్ణ సంవత్సరంగా 2023 రికార్డు సృష్టించగా, వెంటనే 2024 ఆ రికార్డును బద్దలు కొట్టింది. ప్రపంచ వాతావరణ సంస్థ (డబ్ల్యూఎంఒ) గత జనవరిలో ఈమేరకు ఓ నివేదిక విడుదల చేసింది.

అసలు గడచిన పదేళ్లు భూమిపై గత 125000 ఏళ్లలోనే అత్యుష్ణ సంవత్సరాలని ఐరోపా, బ్రిటన్, జపాన్ దేశాల వాతావరణ సంస్థలు నిర్ధారించాయి. బొగ్గు, చమురు ఆధారిత పారిశ్రామిక విప్లవం వచ్చినప్పటి నుంచి భూ ఉష్ణోగ్రత పెరుగుతూ వస్తోంది. ఈ పెరుగుదల 1.5 సెల్సియస్ డిగ్రీలకు (2.7 ఫారన్ హీట్) మించకుండా చూడాలని 2015లో పారిస్ వాతావరణ సభ తీర్మానించింది. కానీ ఈ ఏడాది భూ ఉష్ణోగ్రత ఆ పరిమితిని మించి 1.6 సెల్సియస్ డిగ్రీలకు పెరిగిందని ఐరోపా కమిషన్‌కు చెందిన కొపెర్నికస్ వాతావరణ విభాగం తెలిపింది. జపాన్ ఈ పెరుగుదలను 1.57 డిగ్రీలుగా, బ్రిటన్ 1.53 డిగ్రీలుగా లెక్కగట్టాయి. వాతావరణ మార్పుల వల్ల వరదలు, తుపానులు, అనావృష్టి తలెత్తి గత ఏడాది ప్రపంచ వ్యాప్తంగా 14,000 కోట్ల డాలర్ల నష్టం జరిగింది. శిలాజ ఇంధనాలైన బొగ్గు, చమురు, సహజ వాయువులను మండించడం వల్లనే వాతావరణంలో కర్బనం పెరిగి ఉష్ణోగ్రతను పెంచుతోంది. పారిశ్రామిక విప్లవంనుంచి సంపన్న ఐరోపా, అమెరికా ఖండ దేశాలు శిలాజ ఇంధనాలను మండించడం ద్వారా ప్రపంచానికి 170 లక్షల కోట్ల డాలర్ల నష్టం కలిగించాయి. ఈ నష్టాలను అధిగమించడానికి వర్ధమాన దేశాలకు లక్షల కోట్ల డాలర్ల సహాయం చేయాల్సిన సంపన్న దేశాలు కేవలం 30,000 కోట్ల డాలర్లను అదీ 2035 కల్లా విదిలిస్తామని ప్రతిపాదించాయి. భూగోళం వేడెక్కడ మనేది కఠోరమైన వాస్తవమని డబ్ల్యుఎంఒ తాజా నివేదిక మరోసారి రుజువు చేస్తోందని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ వ్యాఖ్యానించారు. భూతాపం పెరగడం మాతాశిశు ఆరోగ్యాన్ని కూడా దెబ్బతీస్తోంది. వేడి ఎక్కువగా ఉండే రోజుల సంఖ్య పెరుగుతున్నందున నెలలు నిండక ముందే శిశు జననాలు సంభవిస్తున్నాయి. తల్లులకు ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. 202024 మధ్య కాలంలో 247 దేశాలు, 940 నగరాల్లో అధిక వేడిరోజులు రెట్టింపు అయ్యాయని తేల్చారు. గడిచిన అయిదేళ్లలో భారత్‌లో గర్భిణులకు ప్రమాదకరమైన రీతిలో జాతీయ స్థాయిలో ఏటా సగటున ఆరు అదనపు అత్యుష్ణ రోజులు నమోదైనట్టు నివేదికలు చెబుతున్నాయి.

# రాజీలేని పోరాట యోధుడు



తెలంగాణ ప్రాంతం దశాబ్దాల కాలం నుండి ఉద్యమాలకు ఆలవాలం. నిరంకుశ వాదంపై అలుపెరుగని పోరాటం చేసిన కార్యస్థలం. నిజాం రాచరిక పాలన సాగుతున్న ఆ రోజుల్లో ప్రజలు బానిసలుగా బతికేవారు. నరకం చూసేవారు. ఖాసీం రజ్వీ అనుచరుల అకృత్యాలకు అడ్డూ అదుపూ లేకుండా ప్రజల ధన, మాన ప్రాణాలకు రక్షణ కరువైన దుస్థితి. తెలంగాణ పల్లెల్లో ఒకవైపు భూస్వాములు, రజాకార్ల ఆకృత్యాలపై సాయుధ దళాలు దాడులకు దిగుతుంటే.. మరోవైపు సింగరేణి బొగ్గు గనుల్లో నెలకొన్న దుర్భర పరిస్థితులు కార్మికుల్లో చైతన్యాన్ని కలిగించాయి. ఈ ప్రాంతంలోని దేవులపల్లి శేషగిరిరావు అనే వ్యక్తి ఇల్లందు, కొత్తగూడెం కేంద్రాలుగా బొగ్గు గని కార్మికుల్లో పోరాట చైతన్యాన్ని నింపారు. నిజాం కాలంలోనే కార్మికులను రహస్యంగా సంఘటిత పరిచి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ను స్థాపించారు. భూస్వాములు, పోలీసుల దాడులను తిప్పికొట్టేందుకు శేషగిరిరావు సాయుధ దళానికి నాయకత్వం వహించారు. సాయుధ దళంతో భద్రాచలం ఏరియాలోని నెల్లిపాక అడవుల మీదుగా మణుగూరు వెళ్తున్న క్రమంలో జరిగిన ఎదురుకాల్పుల్లో శేషగిరి దళం నామ రూపాలు లేకుండా పోయింది. ఉద్యమ కారుడు శేషగిరిరావు కాల్చి చంప బడినపుడు శేషగిరి రావు పేరులోని గిరిని తన పేరు ముందుంచుకుని నల్లమల ప్రసాద్, నల్లమల గిరిప్రసాద్‌గా మారి గిరి దళాన్ని ముందుకు నడిపాడు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం పల్లెలకు పరిమితం కాలేదు. బొగ్గు గనుల్లో దుర్భర జీవితాలు అనుభవిస్తున్న కార్మికులు కూడా ఉద్యమంలో పాల్గొన్నారు. ముఖ్యంగా నిజాంకు ముఖ్య అనుచరుడిగా ఉన్న ఖాసీం రజ్వీ అనుచరుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా మడిమ తిప్పని పోరాటాలు కొనసాగించారు. గార్ల, బయ్యారం, ఇల్లందు ప్రాంతాల్లో నిజాంకు వ్యతిరేకంగా ఉద్యమాలు జరిగాయి. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఈ ప్రాంతం మధిర నియోజకవర్గం పరిధిలోకి వచ్చేది. అప్పట్లో మధిర వరంగల్ జిల్లాలో భాగస్వామ్యంగా ఉండేది. మధిర నియోజకవర్గం లోని ప్రతి ఊరు ఆనాటి నిజాం కు వ్యతిరేకంగా పోరాడింది. ప్రధానంగా ఆంధ్ర ప్రాంతంలో బ్రిటిష్ ప్రభుత్వం ఉండడంతో అక్కడి పోరాట ప్రభావం మధిరపై కనిపించేది. ఫలితంగా కమ్యూనిస్టులు ఇక్కడ ఆంధ్ర మహాసభ పేరుతో పెద్ద ఎత్తున ఉద్యమాలు నడిపారు. మధిర లోని అల్లినగరంలో ప్రారంభమైన ఉద్యమం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నాంది అని చరిత్రకారుల భావన. కమ్యూనిస్టు పార్టీ నేతలు నల్లమల గిరిప్రసాద్, బొమ్మకంటి సూర్యనారాయణ, మల్లు స్వరాజ్యం ఆధ్వర్యంలో ఆనాడు క్యాంపులు నిర్వహించారు. అలా ఆనాటి ప్రజా ఉద్యమాలతో విడదీయ జాలని సంబంధం, అనుబంధం కలిగి ఉన్నాడు నల్లమల గిరి ప్రసాద్. ఖమ్మం శాసనసభ్యులుగా, రాజ్యసభ సభ్యులుగా, సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా, స్వాతంత్ర్య సమరయోధుల స్కీనింగ్ కమిటీ చైర్మన్ గా, విశాలాంధ్ర విజ్ఞాన సమితి అధ్యక్షుడిగా, భారత కమ్యూనిస్టు పార్టీ అఖిల భారత డిప్యూటీ జనరల్ సెక్రటరీగా, తెలంగాణ సాయుధ పోరాట యోధునిగా పేరెన్నిక గన్న భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమం మచ్చలేని మహా నాయకుడు నల్లమల గిరిప్రసాద్. ఖమ్మం జిల్లా, మధిర మండలం, తొండల గోపవరం గ్రామంలో ఏప్రిల్ 6, 1931లో నల్లమల ప్రసాద్ జన్మించాడు. మద్రాస్ కళాశాలలో చదివే సమయంలో ఆంధ్రా మహాసభ కార్యకలాపాల పట్ల ఆకర్శితులయ్యాడు. 1947లో చదువుకు స్వస్తిచెప్పి ఆంధ్రా మహాసభలో, తర్వాత కమ్యూనిస్టుపార్టీలో చేరాడు. నిజాం రాక్షస రజాకారుల మూకలు గ్రామాలపై పడి బీభత్సకాండ జరుపుతుండగా ప్రజలు తిరబడి సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో తుపాకి చేతబట్టి సాయుధుడయ్యాడు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నాయకుడు శేషగిరిరావును కాల్చి చంప బడినపుడు "శేషగిరి రావు" పేరులోని "గిరి"ని తన పేరు ముందుంచుకుని నల్లమల ప్రసాద్, నల్లమల గిరిప్రసాద్‌గా మారి గిరి దళాన్ని నడిపాడు. సాయుధ పోరాటం అనంతరం ఐదు సంవత్సరాల అజ్ఞాత జీవితం గడిపాడు. 1953లో అప్పటి ప్రభుత్వం గిరిప్రసాద్‌పై అనేక కేసులు నమోదుచేసి జైలుకు పంపగా, ఆ కేసులలో ఏదీ రుజువు కాలేదు. గిరి ప్రసాద్ 1953లో ఉద్యమ కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శిగా ఎన్నికై 11 సంవత్సరాల పాటు కొన సాగాడు. 1962లో ఖమ్మం నుండి శాసన సభ్యునిగా ఎన్నికయ్యాడు. కమ్యూనిస్టు పార్టీ చీలిక సమయంలో సిపిఐ బలమైన రాజకీయ శక్తిగా ఎదిగేందుకు విశేష కృషి చేశాడు. 1978లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికై 1991 వరకు పని చేశాడు. విశాలాంధ్ర విజ్ఞాన సమితి అధ్యక్షునిగా, 1992నుంచి రాజ్యసభ సభ్యుడుగా పనిచేశాడు. 1992లో సి.పి.ఐ. జాతీయ కార్యదర్శిగా, 1996లో ఉప ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యాడు. స్వాతంత్ర్య సమరయోధుల స్క్రీనింగ్‌కమిటీ చైర్మన్‌గా పనిచేశాడు. కమ్యూనిస్టు సిద్ధాంతాలకు జీవితాంతం కట్టుబడిన నల్లమల గిరిప్రసాద్ 1997, మే 24 న ఈ లోకాన్ని వదిలి వెళ్ళాడు.



రామ కిష్టయ్య సంగన భట్ల...

# అలంకారప్రాయంగా కామన్వెల్త్

కామన్వెల్త్ అనేది.. ఆయా దేశాలు ఎలాంటి లాంఛనప్రాయమైన కట్టుబాట్లూ లేకుండా.. సుహృద్భావంతో స్నేహపూర్వకంగా చారిత్రక సంబంధాలను కొనసాగిస్తూ కలిసివుండటానికి గల ఒక మార్గం. కామన్వెల్త్... ప్రపంచంలోని మూడో వంతు జనాభా గల దేశాల కూటమి. ఎన్నో మతాలు, జాతులు, భాషలు, సంస్కృతుల వారు ఇందులో భాగంగా ఉన్నారు. బ్రిటీష్ సామ్రాజ్యం దాని వలస రాజ్యాల స్థాపన ప్రక్రియను ప్రారంభించినప్పుడు, మాజీ బ్రిటిష్ కాలనీల నుండి స్వతంత్ర రాష్ట్రాల ఏర్పాటుకు, గతంలో సామ్రాజ్యంలో భాగమైన దేశాల సంస్థ యొక్క అవసరం ఏర్పడింది.కామన్వెల్త్ దినోత్సవాన్ని అంతకు ముందు 'ఎంపైర్ డే' అని పిలిచేవారు. అప్పటి రాయల్ కామన్వెల్త్ సొసైటి అయిన రాయల్ కలోనియల్ ఇన్స్టిట్యూట్ కెనడియన్ శాఖ 'ఎంపైర్ డే 'జరపాలన్న సూచన చేసింది. ఈ ప్రతిపాధనను 1898 లో కెనడియన్ ఎడ్యుకేషన్ అసోసియేషన్ సమావేశంలో ప్రవేశ పెట్టగా ఏకగ్రీవంగా అమోదించారు. అలా 'ఎంపైర్ డే ' ఓ జాతీయ కార్యక్రమమైనది. 1884లో, లార్డ్ రోజ్‌బెరీ అనే బ్రిటిష్ రాజకీయ నాయకుడు మారుతున్న బ్రిటిష్ సామ్రాజ్యాన్ని "కామన్వెల్త్ ఆఫ్ నేషన్స్" గా అభివర్ణించాడు. ఇరవయ్యో శతాబ్దం ఆరంభంలో బ్రిటిష్ వలస పాలనలోని పలు దేశాలు స్వాతంత్ర్యం పొందటం ప్రారంభమైంది. ఆ క్రమంలో ఆయా దేశాలకు బ్రిటన్‌కు మధ్య.. ఆయా దేశాల మధ్య సంబంధాలు ఎలా ఉండాలనేందుకు ఒక రాజ్యాంగ బద్ధమైన వ్యవస్థ అవసరమైంది.1916 మే 24 వ తేదీన యునైటెడ్ కింగ్డమ్ లో తొలిసారిగా 'ఎంపైర్ డే' ను దేశవ్యాప్తంగా జరుపుకున్నారు . 70 వేల స్కూళ్ళు , స్టాక్ ఎక్షేంజ్ వంటి సంస్థలు జెండా వందనం చేసి జాతీయ గీతంను ఆలపించారు. 1921 జనవరిలో 'ఎంపైర్ డే ' ఉద్యమాన్ని వీలైనంతగా ముందుకు తీసుకువెళ్ళాలని భావించిన ' మీథ్ రాయల్ కలోనియల్ ఇన్స్టిట్యూట్ ను లాంచనంగా అహ్వానించారు. ఇన్స్టిట్యూట్ సభ్యులతో ఏర్పాటు చేసిన కమిటీ, మీథ్ బృందము కలిసి ఉద్యమ కార్యక్రమాలను రూపొందించారు.1927 నుండి 1929 వరకు ఉద్యమ తొలి అధ్యక్షుడుగా మీథ్ కొనసాగాడు. 1901 లో మరణించిన క్వీన్ విక్టోరియా జన్మదినం అయిన మే 24 వ తేదీన ఏటా 'ఎంపైర్ డే' నిర్వహించాలని నిర్ణయించారు. అలా 1931లో 'బ్రిటిష్ కామన్వెల్త్ ఆఫ్ నేషన్స్' ఏర్పడింది.1931 లో, యునైటెడ్ కింగ్‌డమ్, కెనడా, ఐరిష్ ఫ్రీ స్టేట్, న్యూఫౌండ్లాండ్, యూనియన్ ఆఫ్ సౌత్ ఆఫ్రికాతో... ఐదు ప్రారంభ సభ్యులతో బ్రిటిష్ కామన్వెల్త్ నేషన్స్ వెస్ట్ మినిస్టర్ శాసనం క్రింద స్థాపించ బడింది. 1931లో 'బ్రిటిష్ కామన్వెల్త్ ఆఫ్ నేషన్స్' ఏర్పడగా, . 1949లో ఆ పేరు నుండి 'బ్రిటిష్' పదాన్ని తొలగించారు. ఆ కూటమిలో చేరటమనేది ఆయా దేశాల ఇష్టాయిష్టాల మేరకే జరుగుతుంది. అలా 53 దేశాలు ఇందులో సభ్యులుగా చేరాయి. చివరిగా చేరిన మొజాంబిక్, రువాండాలకు బ్రిటిష్ వలసరాజ్యంతో ఎలాంటి సంబంధం లేదు. బ్రిటిష్ వలస పాలన నుంచి విముక్తమైన దేశాల కూటమిగా అది మారింది.ఆధునిక కామన్వెల్త్ కూటమి మొదట ఆస్ట్రేలియా, కెనడా, భారత్, న్యూజిలాండ్, పాకిస్తాన్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, యూకేలు సభ్య దేశాలుగా స్వతంత్ర దేశాల 'ఫ్రీ అసోసియేషన్' పేరుతో అది ఏర్పడింది. ఆ తరవాత అది 'కామన్వెల్త్ నేషన్స్'గా రూపాంతరం చెందింది. కామన్వెల్త్ కూటమిలో భాగమైన అత్యధిక దేశాలు బ్రిటిష్ సామ్రాజ్య పాలనతో ఏదో విధంగా సంబంధం ఉన్నవే. రవాండా, మొజాంబిక్ లాంటి దేశాలు మాత్రమే వాటికి అతీతం. రవాండా 2009లో, మొజాంబిక్ 1995లో కామన్వెల్త్ దేశాల కూటమిలో భాగమయ్యాయి. అవి గతంలో బ్రిటిష్ పాలనలో లేవు. ప్రపంచ దేశాలన్నింటి విస్తీర్ణంలో పావు భాగాన్ని కామన్వెల్త్ దేశాలే ఆక్రమిస్తున్నాయి.విస్తీర్ణం పరంగా కెనడా కామన్వెల్త్ కూటమిలో తొలిస్థానంలో, ప్రపంచంలో రెండో స్థానంలో ఉంది. ఆస్ట్రేలియా, భారత్‌లు కూడా విస్తీర్ణం పరంగా చాలా పెద్దవి. సమోవా, టువాలు, ఆంటిగ్వా లాంటి చిన్న దేశాలు కూడా కూటమిలో భాగంగా ఉన్నాయి. ప్రస్తుతం ప్రపంచ జనాభా దాదాపు 8.2 బిలియన్ ప్రజలు ఉన్నారు. 2024లో, ఐక్యరాజ్యసమితి అంచనా ప్రకారం ఇది 8.1 బిలియన్లకు చేరుకుందని పేర్కొంది, ప్రపంచ జానాభాలో మూడో వంతు ప్రజలు కామన్వెల్త్ కూటమిలో భాగమైన 53 దేశాల్లోనే జీవిస్తున్నారు. ఈ దేశాల్లో ఎక్కువమంది 30 ఏళ్ల లోపువారే.ఈ కూటమిలో జనాభా పరంగా భారతే అతిపెద్ద దేశం. మొత్తం కామన్వెల్త్ కూటమి దేశాల జనాభాలో సగం భారత్‌లోనే ఉంది. కూటమిలోని 31 దేశాల జనాభా 16 లక్షల కంటే తక్కువే. 2012 దాకా కామన్వెల్త్ కూటమికి ఎలాంటి రాజ్యాంగం లేదు. ఆ తరవాతే ప్రజాస్వామ్యం, లింగ సమానత్వం, శాంతి, భద్రత లాంటి 16 విలువలకు సభ్య దేశాలు కట్టుబడి ఉండాలని తీర్మానించు కున్నాయి. కామన్వెల్త్ సెక్రటేరియట్ లండన్‌లో ఉంది. విద్యా రంగం నుంచి పట్టణ ప్రణాళిక వరకూ అనేక రంగాల్లో కామన్వెల్త్ సంస్థలు కృషి చేస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో ఆయా దేశాల్లో ఎన్నికలు సక్రమంగా జరిగేలా చూసేందుకు పరిశీలకులు కూడా హాజరవుతుంటారు. అంతర్జాతీయ వ్యవహారాల్లో ఇతర దేశాల మీద ఆ కూటమి చూపే ప్రభావం ఏదీ లేదనే చర్చ ఉంది. సభ్య దేశాల మధ్య వాణిజ్య సంబంధాల కోసం కామన్వెల్త్ చేస్తున్నదేమీ లేదు. ఇందుకోసం అన్ని దేశాలూ ఏదో ఒక ప్రాంతీయ కూటమి లోనో అంతర్జాతీయ కూటమి లోనో భాగస్వాములుగా ఉన్నాయి. కామన్వెల్త్ అనేది రెండేళ్ల కోసారి కామన్వెల్త్ దేశాల రాజకీయ అధినేతల సమావేశం, నాలుగేళ్లకోసారి కొన్ని పతకాల కోసం క్రీడలను నిర్వహించే అలంకార ప్రాయమైన సంస్థగా మిగిలిపోతున్నదనే విమర్శలు కూడా లేక పోలేదు

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

నాగర్ కర్నూల్ మే 23( వుదయం ప్రతినిధి)శుక్రవారం నాడు జిల్లాలోని తెలకపల్లి మండలం చిన్న ముద్దునూరు గ్రామంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంస్థ గోడౌన్ వద్ద గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, తెలకపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ముందుగా కొనుగోలు ప్రక్రియ ను పర్యవేక్షణ చేసి తేమ శాతం వచ్చిన ధాన్యన్ని వేగవంతం గా కొనుగోలు జరపడం ట్యాగ్ చేసిన మిల్లులకు తరలిస్తున్న తీరును నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న వసతులను, ప్రమాణాలను పరిశీలించిన కలెక్టర్, రైతులతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. రైతులు ఎదుర్కొంటున్న చిన్నచిన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు ధాన్యాన్ని తరలించే విధానంపై పౌరసరఫరాల అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ %"%.. జిల్లా లో ధాన్యం కొనుగోలు లో గణనీయమైన వృద్ధి దిశగా ముందుకు పోతున్నట్లు చెప్పారు. అధిక వర్షాలను దృష్టిలో పెట్టుకుని గడిచిన వారం రోజుల్లో కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని తరలించడానికి లారీలను అదనంగా సమకూర్చుకొని, కొనుగోలు కేంద్రాల ధాన్యం తరలించడానికి అందుబాటులో ఉంచామని చెప్పారు. వర్షాలను దృష్టిలో పెట్టుకుని ధాన్యాన్ని తరలించేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. జిల్లాలోని మొత్తం 222 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం సేకరిస్తున్నట్లు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం తరపున అన్ని చర్యలు తీసుకుంటూ జిల్లాలో ఈ వారంలోగా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేస్తామని కలెక్టర్ వివరించారు. వాతావరణ పరిస్థితుల నుంచి ధాన్యాన్ని రక్షించేందుకు ప్రతి కొనుగోలు కేంద్రంలో సరిపడే టార్పాలిన్లు అందుబాటులో ఉండాలని. రైతులు ఇబ్బందులు పడకుండా అన్ని వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలి అని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ తెలియజేశారు.

కలెక్టర్ వెంట తెలకపల్లి తహసిల్దార్ జకీర్ ఆలీ కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

# నడి కూడా మండల రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు.

**యూరియా వాడకాన్ని తగ్గించండి - అవసరం మేరకే రసాయనిక మందులను వాడండి.**

పరకాల మే 23 (వుదయం ప్రతినిధి): నడికూడా మండల రైతు వేదిక నందు వ్యవసాయ శాస్త్రవేత్తలు డా ఎం.మధు డా వై. హరి ఆధ్వర్యంలో శుక్రవారం రోజున రైతు ముంగిట్లో శాస్త్ర వేత్తలు అనే కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి 6 అంశాల పైన ముఖ్యంగా మాట్లడటం జరిగింది. వాటిలో




1. తక్కువ యూరియా వాడండి సాగు ఖర్చును తగ్గించండి.
2. అవసరం మేరకు రసాయనాలను వినియోగించండి నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడండి.
3. రసీదులను భద్రపరచండి కష్టకాలంలో నష్టపరిహారాన్ని పొందండి
4. సాగు నీటిని ఆదా చేయండి భావితరాలకు అందించండి
5. పంట మార్పిడి పాటించండి సుస్థిర ఆదాయాన్ని పొందండి
6. చెట్లను పెంచండి పర్యావరణాన్ని కాపాడండి.

యూరియాను అధిక మోతాదులో వాడటం వల్ల నేల యొక్క ఆమ్లత్వం పెరిగి నేలలోని సూక్ష్మ జీవులు నశించడమే కాకుండా ఇతర పోషకాలను పంట తీసు కోకుండా చేసి దిగుబడులను తగ్గిస్తాయి. కాబట్టి యూరియా సిఫారసు చేసిన మేరకు 3 నుండి 4 దఫాలుగా ఇతర పోషకాలతో కలిపి వేసుకోవాలి. వాతావరణ మార్పులకు అనుగుణంగా పంట మార్పిడి విధానం ద్వారా నేలసారాన్ని సహజ సిద్ధంగా పెంచే పప్పు ధాన్యపు పంటలు, నూనెగింజ పంటలను మరియు నీటిని తక్కువగా వినియోగించుకునే చిరు ధాన్య పంటలను వరి తర్వాత యాసంగిలో వేసుకున్నట్లయితే అధిక దిగుబడులను సాధించవచ్చు. నీటిని ఆదా చేసే యాజమాన్య పద్ధతులైన సూక్ష్మ బింధు సేద్యం మరియు మల్చింగ్ ద్వారా 50-60 శాతం నీటిని సంరక్షించుకోవడమే కాక అధిక దిగుబడులను సాధించుకోవచ్చు. వరి సాగుచేసే నేలల్లో నీరు ఇంకే గుణం కోల్పోయి, భూగర్భ జలాల మట్టం తగ్గిపోతుంది. ఒక ఎకరం వరి సాగు చేసే నీళ్ళతో 3 ఎకరాల జొన్న, మొక్కజొన్న మరియు వేరుశనగ పంటలను సాగు చేసుకోవచ్చని శాస్త్రవేత్తలు రైతుల కు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్ర మానికి హాజరైన మండల వ్యవసాయ అధికారి పోరిక జైసింగ్ మాట్లడుతూ తొలకరి వర్షాలకు జీలుగ, మరియు పెసర్లు, వరి నాట్లకు ముందు వేసుకొని భూమిలోనే 45 రోజుల తర్వాత కలియ దున్నడ%శీ% వలన నేలలోని కర్బన పదార్థం పెరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు మాదారపు. రామకృష్ణ, జోరు ప్రశాంత్, కిన్నెర చికిత, వ్యవసాయ కళాశాల విద్యార్థినులు మరియు రైతు సోదర సోదరీమణులు పాల్గొనడం జరిగింది.

# అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలకు పటిష్ట భద్రత...

**నిరంతరం అధికారులకు సిబ్బందికి వైర్లెస్ సెట్ ద్వారా సూచనలు...**

**భక్తులకు సులభంగా మాల విరమణ దర్శనం అయ్యేలా ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చొరవ...**





జగిత్యాల మే 23 (వుదయం ప్రతినిధి) పెద్ద హనుమాన్ జయంతిని పురస్కరించుకొని కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంలో భక్తుల రద్దీ పెరిగిన నేపథ్యంలో జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ అర్ధరాత్రి ఆకస్మికంగా పర్యటించారు ఈ సందర్భంగా భద్రతా ఏర్పాట్లు ట్రాఫిక్ మేనేజ్మెంట్ అత్యవసర సేవల ఏర్పాట్లను సమీక్షించారు భద్రతా ఏర్పాట్లను స్వయంగా తనిఖీ చేస్తూ పోలీస్ అధికారులకు సిబ్బందికి సెట్ ద్వారా సూచనలు ఆదేశాలు ఇస్తూ అధికారులను సిబ్బందిని సమన్వయ పరుస్తూ రాత్రి వేళల్లో కూడా పటిష్టమైన బందోబస్తు ఉండేలా అనుకోని సంఘటనలు జరిగితే తక్షణమే స్పందించేలా యంత్రాంగం సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు అంతేకాక భక్తులతో స్వయంగా మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు హనుమాన్ జయంతి నేపథ్యంలో ప్రజల భద్రతే ముఖ్యమని అన్ని విభాగాల సమన్వయంతో హనుమాన్ జయంతిని శాంతియుతంగా సురక్షితంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు

# అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని పరిశీలన...

## జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్

జగిత్యాల మే 23 (వుదయం ప్రతినిధి) జగిత్యాల రూరల్ మండలం చలిగల్ వ్యవసాయ మార్కెట్లో కోనాపూర్ తిప్పన్నపేట గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు తడిసిన ధాన్యాన్ని పరిశీలించి రైతులు అధర్యపడవద్దని తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి ప్రభుత్వ పరంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని అనంతరం అధికారులతో మాట్లాడిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ తడిసిన ధాన్యం కొనుగోలు విషయంపై జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అదనపు కలెక్టర్లతో మాట్లాడడం జరిగిందన్నారు తడిసిన ధాన్యం కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని రికార్డు స్థాయిలో 60 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు వడ్ల కొనుగోలులో హమాలీల కొరత కూడా



కొంత ఆలస్యం కావడానికి కారణమన్నారు నైరుతి రుతుపవనాలు ముందుగా రావడం వల్ల కూడా నష్టం జరిగిందని ప్రకృతి వైపరీత్యమును ఎవరు ఆపలేరన్నారు రైతులకు అన్ని విధాల అండగా ఉంటామని తెలంగాణ రాష్ట్రంలో సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నామన్నారు చలిగల్ లో 1444 క్వింటాళ్ల సన్న వడ్లను కొనుగోలు చేశామని పేద సన్న కారు రైతులకు రైతు భరోసా అమలు చేయడం జరిగిందన్నారు కొత్త రేషన్ కార్డులు కూడా మంజూరు చేయడం జరిగిందని అకాల



వర్షాలు ఉన్న నేపథ్యంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నామని ప్రభుత్వ పరంగా అన్ని విధాల అండగా ఉంటామన్నారు ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తోపాటు తహసిల్దార్ శ్రీనివాస్ ప్యాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి మల్లారెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు దామోదర్ రావు నక్క రవీందర్ రెడ్డి పెండెం రాములు బాల ముకుందం కోల శ్రీనివాస్ శేఖర్ గౌడ్ గంగారెడ్డి పురిపాటి రాజిరెడ్డి భువనగిరి నారాయణ సీఈవో వేణు మల్లేష్ కొప్పు మహేష్ వెంకటేష్ అధికారులు రైతులు వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శన...

## కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



కోరుట్ల మే 23 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం మోహన్ రావు పేట గ్రామంలోని మరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సందర్శించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో నెలల తరబడి జాప్యం చేస్తున్నారని పేర్కొన్నాను వరి పంట కోసే నెల రోజులు కావస్తున్న ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు చేపట్టలేదని ఆగ్రహ వ్యక్తం చేశారు ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవద్దం జరుగుతుందని ప్రభుత్వం గొప్పలు చెప్పడం తప్ప ఎక్కడ సమర్థవంతంగా జరగడం లేదని విమర్శించారు సాయంత్రం వేళలో ఉరుములు ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు మరోవైపు నియోజకవర్గంలో తూకం వేసిన ధాన్యం బస్తాలు నిలువలు ఉన్నాయని లారీల కోసం రైతులు ఎదురుచూస్తున్నారు అన్నారు మరో 15 రోజులు గడిస్తే వర్షాలు పడతాయని అప్పుడు ధాన్యం పరిస్థితి ఏంటని ప్రశ్నించారు

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కలవకుంట్ల సంజయ్ తో పాటు జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు చీటీ వెంకట్రావు చిటి వెంకట్రావు భారత రాష్ట్ర సమితి పార్టీ కోరుట్ల మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు రైతులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ప్రముఖ బంజారా ప్రవచనకర్త సోమ్లా దాదా ఎస్పీ నాయక్ మహారాజ్ కు ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్

హుస్నాబాద్మే23వుదయం (ప్రతినిధి): సిద్దిపేట జిల్లా అక్కన్నపేట్ మండల కేంద్రంలోని కపూర్ నాయక్ తండ గ్రామపంచాయతీ పరిధిలోగల దేవా నాయక్ తండ ఒక చిన్న మారుమూల గిరిజన ప్రాంతంలో పుట్టి పెరిగి చిన్న చిన్నగా స్టేజి మీద పాటలు పాడుకుంటూ పెద్దగా గాయకుడిగా నాటకుడిగా దిగారు నిన్న హైదరాబాద్ ఆడిటోరియంలో ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ వారి ఆధ్వర్యంలో బుక్ ఆఫ్ రికార్డర్ లో సెలెక్ట్ అయిన వారికి అవార్డులు ఇవ్వడం జరిగింది కార్యక్రమంలో భాగంగా ప్రముఖ బంజారా ప్రవచనకర్త ఎస్పీ నాయక్ గారికి వండర్ బుక్ రికార్డులో చోటు దక్కింది తను చేసిన సేవలను గుర్తించి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ఇండియా చీఫ్ కోఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్ గారి చేతుల మీదగా అలాగే డీసీపీ మధుకర్ స్వామి గారి చేతుల మీదగా ఈ అవార్డును ప్రధానం చేశారు బింగి నరేందర్ గౌడ్ మాట్లాడుతూ ఎస్పీ నాయక్ గారు అతి చిన్న వయసులో బంజారా జాతిలో పేరు ప్రఖ్యాతలు సంపాదిస్తూ అటు భక్తి మార్గంలో ఇటు సమాజంలో జాతి శ్రేయస్సు కోసం అనునిత్యం ఓ బోధకుడిలా ఓ సేవకుడిలా పనిచేస్తున్నారు అన్నారు తన ప్రతి తండాలో విగ్రహ ప్రతిష్టలు చేస్తూ గుళ్ళు గోపురాలలో తండాలు తిరుగుతూ బంజారా ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ హాతి రాం బాబా ఇలా బంజారా జాతిలో ఉన్న దైవాల చరిత్రలను బోధిస్తూ బంజారా జాతిని సన్మార్గంలో నడిపిస్తున్న నాయకుడు అంటూ కొనియాడారు ఎన్నో పాటలు రాసి పాడి బంజారా భక్తి పాటల మాంత్రికుడుగా పేరు తెచ్చుకొని అనేక వేదికలపై ఎన్నో ప్రశంసలు అందుకున్నారు వాటిలో అప్పా అవార్డు. బంజారా స్వరం అవార్డు. గద్దర్ అవార్డు. కీర్తి పురస్కారం. కొమరం భీమా వార్డ్. ఇలా ఒకటి కాదు రెండు కాదు అనేక అవార్డు అందుకుంటూ తను సేవలను గుర్తించి గతంలో ఇండియాన్ ఎంపైర్ యూనివర్సిటీ బెంగళూరు వారు కూడా గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు ఇలాంటి పాటల మాటల మాంత్రికుడికి ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ వాళ్లం నిర్ణయించి ఇతనికి అవార్డు మేము ఇవ్వడం జరిగింది కనుమరుగైపోతున్నటువంటి బంజారా సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుతూ తన భక్తి ప్రవచనాలతో మాట పాటలతో బంజారా ప్రజలను ఇలాగే చైతన్యం పరుస్తూ ముందుకు




నడవాలని మనసారా కోరుతూ ఆ ముక్కోటి దేవతల ఆశీస్సులు తనపై ఎల్లవేళలా ఉండాలని మనమందరం కోరుకుందాం అంటూ మీడియాతో బింగి నరేందర్ గౌడ్ మాట్లాడారు కార్యక్రమంలో భాగంగా ఎస్పీ నాయక్ గారు మాట్లాడుతూ ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డులో నాకు చోటు కలిగినందుకు ధన్యుణ్ణి అంటూ నేను చేసే సేవలను గుర్తిస్తూ అనేక అవార్డులు నాకు వరించాయి నా ఊపిరి ఉన్నంతవరకు బంజారా జాతి శ్రేయస్సు కోసం బంజారా ధర్మం కోసం దేశ ధర్మం కోసం నేను అనునిత్యం పనిచేస్తానంటూ ఎస్పి నాయక్ ఓ మాటల్లో చెప్పారు ఎస్పి నాయక్ తెలుగు వన్ ఛానల్ లో పనిచేస్తూ టోరిగోర్ బంజారా ఛానల్లో నడిపిస్తూ ప్రతిరోజు ఉదయం తన ప్రవచనాలు చెబుతూ అనేక తండాలు తిరుగుతూ తన బోధనలు వినిపిస్తూ ఉంటాడు కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ మండలంలో నందారం గ్రామం కపూర్ నాయక్ గ్రామపంచాయతీ పనిలోగుల దేవా నాయక్ తండ కు చెందిన మారుమూల తండాల్లో పంతులు మంక్తి దంపతులకు చిన్న కుమారుడైన ఈ ఎస్ పి నాయక్ చిన్న చిన్న పాటలతో తన ప్రస్థానం మొదలై ఇప్పుడు రచయితగా గాయకుడిగా టీవీ యాంకర్ గా మోటివేషన్ స్పీకర్గా ప్రవచనకర్తగా ఇలా అనేక రంగాల్లో తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకొని దేశవ్యాప్తంగా తన సేవలు జాతికి అందించడంలో ఏమాత్రం తక్కువ కాదు ఇలాంటి బంజారా వాగ్గేయకారుడు ఎస్పి నాయక్ గారికి ఇలాంటి అవార్డులు ఇంకెన్నో రావాలని కోరుకుంటున్నాను

# నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవు

## తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి

బెల్లంపల్లి, మే23 (వుదయం ప్రతినిధి) తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం నకిలీ పత్తి విత్తనాలపై పోలీసు, వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నకిలీ విత్తనాలు వాడడం వల్ల భూమి యొక్క సారవంతం కోల్పోయి రానున్న రోజుల్లో పంట యొక్క దిగుబడి తగ్గి పర్యావరణం పై కూడా ప్రభావం చూపే అవకాశం ఉందని అన్నారు.



కౌలు రైతులు కూడా ఈ నకిలీ విత్తనాలను వాడడం వల్ల భూసారం దెబ్బతింటుందని ఈ నకిలీ విత్తనాలు వాడటం వల్ల రెండు మూడు క్వింటాళ్లు అధిక లాభం వస్తుందని ఆశపడితే పంట నష్టపోయిన తర్వాత కూడా మీకు ప్రభుత్వం నుండి ఎలాంటి నష్టపరిహారం వాటిల్లదు. నకిలీ పత్తి విత్తనాలు ఎట్టి పరిస్థితుల్లో వాడకూడదని ఒకవేళ గుట్టుచప్పుడు కాకుండా దొంగ చాటున వీటిని పంట పొలాల్లో విత్తనాలు నాటుతున్నారని సమాచారం అందిన వెంటనే అక్కడికి వచ్చి పట్టుకొని చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ప్రతి ఒక్క రైతు ఫెర్టిలైజర్ దుకాణాల్లో వ్యవసాయానికి సంబంధించిన ఏ విత్తనాలు తీసుకున్న తప్పనిసరిగా రసీదును తీసుకోవాలని అదేవిధంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వారు చెప్పే సూచనలు పాటిస్తే మీకు అధిక దిగుబడి రావడంతో పాటు లాభాలు కూడా రావడం జరుగుతుంది ..ఈ యొక్క గ్లైపోసిట్ నకిలీ విత్తనాలు వాడడం వల్ల రైతులకు చర్మ సంబంధిత వ్యాధులు కూడా వచ్చే అవకాశం ఉంది కాబట్టి ఎవరు కూడా ఇలాంటి నకిలీ విత్తనాలలు అమ్మడం, కొనడం కానీ చేయకూడదని అదే విధంగా ఏ గ్రామంలోనైనా నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వెంటనే పోలీసు వారికి తెలియపరచాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం తాండూర్ ఎంపీడీవో కార్యాలయం నుండి ఐబీ కేంద్రం వరకు భారీ ర్యాలీ చేసి ఐబీ కేంద్రంలో రైతులతో మానవహారం ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

కార్యక్రమం లో భాగంగా నకిలీ పత్తి విత్తనాలు వాడొద్దు అని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాండూర్ ఎంపీడీవో శ్రీనివాస్ మండల వ్యవసాయ అధికారిని సుష్మ తో పాటు , రైతులు వివిధ పార్టీల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు

మునుగోడు, మే23వుదయం (ప్రతినిధి): మాడుగులపల్లి మండల కేంద్రంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాడుగులపల్లి మండల మాజీ జడ్పీటీసీ పుల్లెంల సైదులు హాజరై, కేక్ కట్ చేసి, స్వీట్లు, పండ్లను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలంగాణ కోసం తన మంత్రి పదవిని త్యాగం చేసిన గొప్ప నాయకుడని ప్రశంసించారు.

# రాత్రి కురిసిన వర్షంతో హుస్నాబాద్ లో పలు ఇండ్లలోకి నీరు

హుస్నాబాద్,మే23వుదయం (ప్రతినిధి): హుస్నాబాద్ మున్సిపాలిటీలో నిన్న రాత్రి కురిసిన భారీ వర్షం వలన డ్రైనేజీలు ఉప్పొంగి మెయిన్ రోడ్ లో పలువురు ఇళ్లలోకి మురుగు నీరు ప్రవేశించింది. ఇప్పుడే ఈ రకంగా ఉంటే వర్షాకాలంలో మా పరిస్థితి ఏమిటి అని పలువురు వాపోతున్నారు. పట్టణ ప్రజలకు ఆ సౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని బీఎస్పి పార్టీ నియోజకవర్గం ఇన్చార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ శుక్రవారం మున్సిపల్ కమిషనర్ ని డిమాండ్ చేయడం జరిగింది.

# ధర్నా కరపత్రాల ఆవిష్కరణ

కాగజ్నగర్,మే23వుదయం (ప్రతినిధి): కాగజ్నగర్ మండలంలోని వంగ్రరి, బటుపల్లి గ్రామాల్లోని ఉపాధి హామీ కూలీలను శుక్రవారం రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సమావేశమయ్యారు. ఈ నెల 30వ తేదీన ఆసిఫాబాదులోని కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న ధర్నా కరపత్రాలను ఆవిష్కరించారు. ఉపాధిహామీ కూలీలకు రోజువారీ రూ. 600, ఏడాదిలో 200 రోజులు పని దినంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ.. జిల్లా కన్వీనర్ ముంజం ఆనంద్ కుమార్ పేర్కొన్నారు.

# కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలు..

మునుగోడు, మే23వుదయం (ప్రతినిధి): కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాల సందర్భంగా శుక్రవారం 9వ రోజు భక్తుల రద్దీ కొనసాగుతుంది. జ్ఞాన సరస్వతి ఘాటు వద్ద వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి, గోదావరి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయానికి భక్తుల రద్దీ నెలకొంది. స్వామివారిని దర్శించుకుని భక్తులు మొక్కులు చెల్లించుకుంటున్నారు. శుక్రవారము శ్రీ పురుష సూక్త హోమము నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న చల్లా ధర్మారెడ్డి.



పరకాల మే 23 (వుదయం ప్రతినిధి): దామెర మండలం ఊరుగొండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు జనుపాల రమేష్ – స్వప్న దంపతుల కుమార్తె అంకిత – సిద్ధార్థ ల వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిన వారు ఇంటి నిర్మాణం లో ఎక్కువ ఖర్చు కాకుండా కట్టడి చేయాలి.

## హౌజింగ్ పిడి రవీందర్.



పరకాల మే 23 (వుదయం ప్రతినిధి): ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లో లబ్దిదారులకు ఎక్కువ ఖర్చు కాకుండా చూడడానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు అధ్యక్షతన మండల స్థాయిలో ఏర్పాటు చేసిన కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని ఇట్టి ఇండ్లు నిర్మాణంలో ఎక్కువ ఖర్చు కాకుండా కట్టడి చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఇంటి నిర్మాణం విషయంలో ప్రభుత్వం నియమ నిబంధనల మేరకే నిర్మించాలని ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, హౌసింగ్ డీఈ,యంపీడీఓ జిల్లా కలెక్టర్ వరకు పర్యవేక్షణ చేస్తారని డైరక్టర్ హౌజింగ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా చెక్ చేసి ఏలాంటి అవకతవకలు జరిగినా సంబంధిత అధికారుల పై చర్యలు తీసుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల లేబర్ అధికారి జి.వినోద్ కుమార్, హౌజింగ్ ఏఈ ఆకాంక్ష, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పలువురు



నల్గొండ మే 23(వుదయం ప్రతినిధి): రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి నల్గొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గం, చిట్యాల మండలం తాళ్ల వెల్లంల గ్రామ మాజీ సర్పంచ్, గౌడ సంఘం అధ్యక్షులు, చిట్యాల లైన్స్ క్లబ్ అధ్యక్షులు జనగాం రవీందర్ గౌడ్ హైదరాబాద్ లో మినిస్టర్స్ క్వార్టర్స్ లో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, తాళ్ల వెల్లంల తాజా మాజీ ఎంపీటీసీ వడ్డేపల్లి లక్ష్మయ్య తో కలిసి ఆయన మంత్రిని గజమాలతో సత్కరించారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పామానాగుళ్ల శివ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ప్రభుత్వానికి ఎమ్మెల్యే జారేకు ధన్యవాదాలు తెలియజేసిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు





దమ్మపేట, మే23(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం మొద్దులగూడెం గ్రామపంచాయతీలో శుక్రవారం రోజు ఇందిరమ్మ ఇళ్లకు అర్హత కలిగిన లబ్దిదారులకు హక్కు పత్రాలను పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మొద్దులగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు మోరంపూడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ప్రభుత్వంలో ఇల్లు మంజూరు చేయించడం జరుగుతుందని అన్నారు. గడిచిన 10 సంవత్సరాలలో ఒక్క ఇల్లు కూడా ఇవ్వడం చేతకాని టిఆర్ఎస్ విమర్శలు మాని జరుగుతున్న అభివృద్ధిని సంక్షేమాన్ని ప్రజలకు చేరవేయడంలో సహాయకారిగా ఉండాలి అప్పుడే ప్రజల్లో కాస్తయినా గౌరవం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మండల అధికారులు, సెక్రటరీ, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఉర్దూ అకాడమీ లైబ్రరీలో మౌలిక వసతులు కల్పిస్తాం

ఆదిలాబాద్, మే23(వుదయం ప్రతినిధి): ఉర్దూ భాష అభివృద్ధికి కృషి చేస్తానని ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహెర్ బిన్ హందన్ అన్నారు. తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు అందుకున్న షాహిద్ అహ్మద్‌ను ఆదిలాబాద్‌లో శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఉర్దూ అకాడమీ సంబంధించిన లైబ్రరీలో మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కంది శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, జహీర్, పత్తి ముజ్జు ఉన్నారు.

# ధాన్యం కొనుగోలు చేయాలని నిరసన

బోథ్, మే23(వుదయం ప్రతినిధి): కౌటాల మండలం ముత్తంపెట్ గ్రామంలోని ప్రధాన రహదారిపై శుక్రవారం రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తమ కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. భారీ వర్షానికి రైతులు తమ పంట పొలాల్లో పండించిన ధాన్యం తడిసి పోతుందన్నారు. దీన్ని ప్రభుత్వం కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. ఇప్పటికైనా బాధిత రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో పేద ప్రజలకు సొంతింటి కల నెరవేరబోతుంది

## ఎమ్మెల్యే జారే





దమ్మపేట, మే23(వుదయం ప్రతినిధి): అశ్వారావుపేట నియోజకవర్గ గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, స్వగ్రామమైన గండుగులపల్లి గ్రామ పంచాయతీలో ఇందిరమ్మ గృహాలకు అర్హత పొందిన లబ్ధిదారులకు హక్కుపత్రాలను శుక్రవారం రోజు గండుగులపల్లి క్యాంప్ కార్యాలయంలో పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సామాన్యులకు గృహహక్కుల కోసం కృషి చేస్తోందన్నారు ప్రతి పేద కుటుంబం తల దాచుకునే ఇంటిని కలిగి ఉండాలనే లక్ష్యంతో ఇందిరమ్మ గృహాల అమలను వేగంగా అమలు చేస్తోందన్నారుఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్ రెడ్డి, ఎంపీఓ రామారావు, స్థానిక కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లక్కపేట శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు. ఆలయ చైర్మన్ అంబీర్ మహేందర్.



పరకాల మే 23 (వుదయం ప్రతినిధి): పరకాల మల్లక్క పేట శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థాన ఆలయ చైర్మన్ అంబీర్ మహేందర్ ఆధ్వర్యంలో దేవస్థానం (ఈవో ) ఆలయ కార్య నిర్వహణ అధికారి పర్యవేక్షణలో ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. హుండీ లెక్కింపులో భాగంగా 82,355 రూపాయలు నగదు రూపేనా ఆలయ ఉండి ఆదాయంగా తెలుపడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఆలయ కార్య నిర్వహణ అధికారి ధర్మకర్తల మండలి ఆలయ పూజారులు దేవాలయం సిబ్బంది భక్తులు పలువురు పాల్గొనడం జరిగింది.

# పరకాల పట్టణ కేంద్రంలో రెడ్ క్రాస్ బ్లడ్ స్టోరేజ్ సెంటర్ నూతన భవనానికి భూమిపూజ.

## పల్లె పల్లెకు రెడ్ క్రాస్ సేవలు.





పరకాల మే 23 (వుదయం ప్రతినిధి ): పరకాల పట్టణ కేంద్రంలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించనున్న బ్లడ్ స్టోరేజ్ సెంటర్ నూతన భవనానికి శుక్రవారం రోజున భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి వరంగల్ పార్లమెంటు సభ్యురాలు డా. కడియం కావ్య,జిల్లా కలెక్టర్ మరియు రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి పి. ప్రావీణ్య రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డా. పి. విజయచందర్ రెడ్డి రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావు మరియు పాలకవర్గ సభ్యులు సంయుక్తంగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ....పరిపూర్ణ సామాజిక మార్పు కోసం యువతను స్ఫూర్తిదాయక మార్గంలో నడిపించాలి అని అన్నారు. మత్తుపదార్థాల వాడకాన్ని అరికట్టేందుకు అన్ని శాఖలు సమన్వయంతో కృషి చేయాలన్నారు. రెడ్ క్రాస్ భవన నిర్మాణానికి రూ. కోటి 50 లక్షల నిధులు మంజూరయ్యాయి అని, మరిన్ని సేవల కోసం అవసరమైతే నా వంతు సహాయం చేస్తాను,అని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ...రెడ్ క్రాస్ సేవలు గ్రామీణ ప్రాంతాలకు విస్తరించాలి. రక్తాన్ని సేకరించి భద్రపరచడమే కాకుండా, ప్రమాదాల సమయంలో, ప్రసవాల్లో, థలసీమియా బాధితులకు ఇది ప్రాణ రక్షక సాధనంగా నిలుస్తుంది. ప్రతి ఒక్కరూ కనీసం మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలి. అలాగే కౌమార దశ బాలికల కోసం అవసరమైన ఐరన్ మాత్రలను అందించే కార్యక్రమం ప్రారంభించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ మరియు రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి పి. ప్రావీణ్య రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డా. పి. విజయచందర్ రెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావు, బొమ్మినేని పాపిరెడ్డి (ట్రెజరర్), సభ్యులు పుల్లూరు వేణుగోపాల్, డా. మాగంటి శేషుమాధవ్, డా. సంధ్యారాణి, బిళ్ళ రమణారెడ్డి, శాశ్వత సభ్యులు, సిబ్బంది, ప్రభుత్వ అధికారులు, పోలీసు అధికారులు, మున్సిపల్ ప్రతినిధులు, ఇతర పార్టీల నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# ఈ నెల29న ఉచిత కంటి చికిత్స శిబిరం



నాగర్ కర్నూల్ మే 23(వుదయం ప్రతినిధి) జిల్లా వైద్య ఆరోగ్యశాఖ,జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ వారి ఆధ్వర్యంలో ఈనెల 29న గురువారం నాడు ఉదయం 9నుండి 11గంటల వరకు ఉచిత కంటి చికిత్స శిబిరము నిర్వహిస్తున్నట్లు నాగర్ కర్నూలు ఆప్తాలమిక్ అధికారి కొట్ర బాలాజీ శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ భవనంలోని గది నెంబర్ 102లో కంటి శిబిరం ఉదయం 9నుండి 11గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిబిరంలో రోగులకు ప్రత్యేక కంటి పరీక్షలు,సాధారణ పరీక్షలు నిర్వహించి,అందులో అవసరమైన వారికి, క్యాటరాక్టు పొర గల వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు మహబూబ్ నగర్ ఏనుగొండ లయన్ రామ్ రెడ్డి కంటి ఆసుపత్రిలో నిర్వహించ నున్నట్లు తెలిపారు. రోగులకు ప్రత్యేక అంబులెన్స్ ద్వార ఏనుగొండకు పంపనున్నట్లు తెలిపారు. రోగులు ముందుగా బి.పి,షుగర్ పరీక్షలు చేసుక్కొని రిపోర్టు వెంట తెచ్చుకోవాలని తెలిపారు. ఈ ప్రాంత రోగులు ఆధార్ కార్డు,రేషన్ కార్డు,ఓటర్ కార్డు,ఏదేని గుర్తింపు కార్డు అయన జిరాక్స్ కాపీ, ఫోన్ నెంబర్ ని తమ వెంట తెచ్చుకోవాలని తెలిపారు వివరాలకు 9440876556, 7386940480 లో సంప్రదించాలన్నారు.

# ముష్టిబండ గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం





దమ్మపేట, మే23(వుదయం ప్రతినిధి): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి ఆధ్వర్యంలో వ్యవసాయ కళాశాల అశ్వరావుపేట శాస్త్రవేత్తలు శ్రీలత మరియు డాక్టర్ కే నాగ అంజలి దమ్మపేట మండలంలోని ముష్టిబండ గ్రామంలో శుక్రవారం రోజు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో భూసార పరీక్షకి మట్టి నమూనా సేకరణను వివరించారు, అలాగే భూసార పరీక్ష ఆధారిత ఎరువులు యాజమాన్యాన్ని వివిధ పంటలో చేపట్టి నేల రసాయన ఎరువుల వాడకం తగ్గించాలని మరియు సాగు ఖర్చు తగ్గించుకోవాలని డాక్టర్ కె. నాగాంజలి తెలియజేశారు. పామాయిల్ ఇతర ఉద్యాన మరియు వ్యవసాయ పంటలలో చీడపీడల మరియు తెగుళ్ల యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. ఇందులో భాగంగా జీవ నియంత్రణ కారకాలైనటువంటి ట్రైకోడెర్మా, సుడోమోనాస్, లను ఎలా ఉపయోగించాలో తెలియజేశారు. ఈ జీవ నియంత్రణ కారకాలు భూమిలో ఉన్న హానికర సూక్ష్మజీవులని తొలగించి ప్రయోజకరమైన సూక్ష్మజీవులని పెంచుతాయని, ఈ విధంగా నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడాలని తద్వారా భవిష్యత్తులో అధిక దిగుబడులని సాధించవచ్చును డాక్టర్ పి శ్రీలత రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రైతులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు

నిర్మల్, మే23(వుదయం ప్రతినిధి): గుడిహత్నూర్ మండలంలో శుక్రవారం రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని సీతగొంది గ్రామం వైజపూర్ వెళ్లే ఎక్స్ రోడ్ సమీపంలో ఆదిలాబాద్ వైపు వెళ్తున్న బస్సును వెనుక నుండి కారు ఢీకొంది. అయితే అదే సమయంలో వెనుక నుండి వస్తున్న లారీ కూడా కారును ఢీకొంది. ఈ ప్రమాదంలో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గాయడిన వారిని రిమ్స్ కు తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని ఆందోళన

ముథోల్, మే23(వుదయం ప్రతినిధి): కల్లాలలో ఉన్న వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి న్యాయం చేయాలని కోరుతూ సర్సాపూర్ (జి) రైతులు ఆందోళనకు దిగారు. 22 జాతీయ రహదారిపై బైఠాయించి రైతులు ఆందోళన చేయడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. వర్షాలకు తడిసి పాడైన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేయాలని శుక్రవారం డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. స్థానిక పోలీసులు చేరుకొని వారిని సముదాయించే ప్రయత్నం చేస్తున్న వినకుండా రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపడుతున్నారు.

# లేడీ హోంగార్డును అభినందించిన ఎమ్మెల్యే

చొప్పదండి, మే23(వుదయం ప్రతినిధి):హనుమాన్ జయంతి సందర్భంగా కొండగట్టు ఆంజనేయ స్వామి దర్శనానికి వచ్చిన చొప్పదండి మండలం కాట్నపల్లి గ్రామానికి చెందిన బండారి శంకరమ్మ అనే వృద్ధ భక్తురాలు అస్వస్థకు గురైంది. దీంతో వెంటనే లేడీ హోంగార్డు కేసరి స్వరూప తన భుజాలపై మోసుకెళ్లి 108 ద్వారా జగిత్యాల ఆస్పత్రికి తీసుకువెళ్లి చికిత్స అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆమెను శాలువాతో సత్కరించి ప్రోత్సాహక నగదు అందించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జన్మదిన వేడుకలు



తుంగతుర్తి/శాలిగౌరారం, మే 23, (వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు%డ% సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జన్మదిన వేడుకలను నల్లగొండ జిల్లా, శాలిగౌరారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరం రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి స్వీట్లను పంపిణీ చేశారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు పండ్లు,

బ్రెడ్లును పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మండల,జిల్లా నాయకులు,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్ రెడ్డి,వైస్ చైర్మన్, డైరెక్టర్లు, ప్యాక్స్ ఛైర్మెన్,వైస్ చైర్మన్ ,గ్రామ శాఖ అధ్యక్షులు,,కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ముప్పై ఆరు మందికి జరిమానాలు

సిరిసిల్ల, మే23(వుదయం ప్రతినిధి): గత కొన్ని రోజులుగా సిరిసిల్ల పట్టణంలో ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో పట్టుబడిన 36 మందికి సిరిసిల్ల మెజిస్ట్రేట్ జరిమానాలు విధించినట్లు శుక్రవారం ట్రాఫిక్ ఎస్ఐ దిలీప్ మీడియాకు తెలిపారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ.. ప్రమాదాల నివారణకు కృషి చేయాలని కోరారు. సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్లో మందుబాబులకు కౌన్సిలింగ్ ఇచ్చినట్లు చెప్పారు.

## కౌసల్య కాలనీలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు...



కుత్బుల్లాపూర్, మే 23,(వుదయం ప్రతినిధి),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ లో స్థానిక మాజీ కార్పొరేటర్, ఆలయ ధర్మకర్త ఆగం రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.

డివిజన్ లోని కౌసల్య కాలనీలో వెంచేసి ఉన్న శ్రీ వెంకట శివ రామాలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా ఆంజనేయ స్వామికి ఆలయ ధర్మకర్త, 17వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆగం రాజు ముదిరాజ్ స్వామి వారికీ పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి కృపతో కార్పొరేషన్ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. అనంతరం అన్న ప్రసాద వితరణ చేసారు. సాయంత్రం ఆలయ ధర్మకర్త,17వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆగం రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో శోభ యాత్ర అంగరంగ వైభవంగా జరిపించారు. ఈ వేడుకలో భక్తులు, డివిజన్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని శోభ యాత్రను జయప్రదం చేసారు.

## సైనిక్ స్కూల్ కి పరకాల శారద స్కూల్ విద్యార్థుల ఎంపిక.



పరకాల మే 23 (వుదయం ప్రతినిధి): ఏప్రిల్ లో 2025 లో నిర్వహించిన ఆల్ ఇండియా సైనిక్ స్కూళ్ల ఎంట్రన్స్ లో శారదా విద్యాలయం హైస్కూల్ విద్యార్థులు మునిగాల అభినవ్ (6వ తరగతిక) బాలవేని శ్రీ చరణ్ (9వ తరగతి)లు క్వాలిఫైడ్ అయినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ మార్క సత్రనారాయణ తెలిపారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కృషి పట్టుదలతో కష్టపడి చదివితే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చునని విద్యార్థులు నిరూపించారని పేర్కొన్నారు. విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు అభినందించారు.

## ప్రైవేట్ పాఠశాలలలో అధిక ఫీజులను నియంత్రించాలి

జడ్చర్ల, మే23(వుదయం ప్రతినిధి): ప్రవేట్ పాఠశాలలలో ఫీజులను నియంత్రించాలని జడ్చర్ల తహసిల్దార్ నర్సింగ్ రావుకు బీసీ జాగృతి సేన నాయకులు శుక్రవారం మెమోరాండం అందజేశారు. ప్రతి విద్యా సంవత్సరంలో జడ్చర్ల పట్టణంలో పుట్టగొడుగుల వెలుస్తున్న ప్రవేట్ పాఠశాలలలో కొన్ని పాఠశాలలు ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా ఆటస్థలం లేకుండా, ఇరుకు తరగతి గదులతో పాటు, ఫస్ట్ ఫ్లోర్లో క్లాసులు నిర్వహిస్తూ విద్యార్థులను ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు.

# జిల్లా రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లించాలి

**ప్రత్యామ్నాయ పంటల సాగు, ప్రకృతి వ్యవసాయం పట్ల జిల్లా రైతులను ప్రోత్సహించాలి**

**వరి, పత్తి వంటి సంప్రదాయ పంటలే కాకుండా, కూరగాయలు, పండ్ల తోటలు, వాణిజ్య పంటలు సాగు చేయడం, ప్రకృతి వ్యవసాయం చేసేలా రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలి**

**రైతు ఉత్పత్తి సంస్థల ఏర్పాటు, మరింత మంది అభ్యుదయ రైతుల ను తయారు చేయడం పై దృష్టి సాధించాలి**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**





నల్గొండ మే 23(వుదయం ప్రతినిధి): ప్రత్యామ్నాయ పంటల సాగు, ప్రకృతి వ్యవసాయం పట్ల జిల్లా రైతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. వరి, పత్తి వంటి సంప్రదాయ పంటలే కాకుండా, కూరగాయలు, పండ్ల తోటలు, వాణిజ్య పంటలు సాగు చేయడం, ప్రకృతి వ్యవసాయం చేసేలా రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలన్నారు. శుక్రవారం ఉదయాదిత్య భవన్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు, అభ్యుదయ రైతులు, వ్యవసాయ అధికారులతో రానున్న వానకాలం వ్యవసాయ సాగు సంసిద్ధత పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు క్రమం తప్పకుండా పండించే వరి, పత్తి వంటి పంటల వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రత్యేకించి వరిలో శ్రమ ఎక్కువ, ఆదాయం తక్కువగా ఉండడం, పంట అమ్మకంలో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం, అకాల వర్షాల వంటి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వీటన్నిటిని దృష్టిలో ఉంచుకుని జిల్లా రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్ళించాలని, ముఖ్యంగా కంది, కూరగాయలు, పండ్ల తోటలు,అధిక ఆదాయం ఇచ్చే వాణిజ్య పంటలవైపు వారిని మళ్లించాలని తెలిపారు. వీటితోపాటు, ప్రకృతి వ్యవసాయం పై ఎక్కువ దృష్టి కేంద్రీకరించేలా రైతులకు అవగాహన కల్పించాలని, రైతు ఉత్పత్తి సంస్థల ఏర్పాటు, మరింత మంది అభ్యుదయ రైతుల ను తయారు చేయడం పై దృష్టి సాధించాలని కోరారు. ఉద్యాన పంటలు, నూతన వంగడాల సాగుకు సంబంధించి ప్రతి 2 మండలాలను కలిపి ఒక క్లస్టర్ ఏర్పాటు చేసి మార్కెటింగ్ కు ప్రోత్సాహం కల్పించేలా నెలలోపు ప్రతిపాదనలు సమర్పించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఉద్యాన పంటల సాగు, ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు ప్రభుత్వం తరఫున సబ్సిడీ, డ్రిప్ వంటి సౌకర్యాలను కల్పిస్తామని తెలిపారు. ప్రత్యామ్నాయ పంటలు, ఉద్యాన పంటలు, కూరగాయల పంటల సాగు, అధిక దిగుబడులు సాధించే అంశాలపై వచ్చేవారం అవగాహన సదస్సులు నిర్వహించాలని ఆదేశించారు. వ్యవసాయ రంగంలో అద్భుతమైన ఫలితాలు సాధించేందుకు రైతులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు, ప్రభుత్వం సమగ్రమైన ఆలోచనతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని మాజీ శాసనసభ్యులు, కట్టంగూరు రైతు ఉత్పాదక సంస్థ వ్యవస్థాపకులు నంద్యాల నరసింహారెడ్డి అన్నారు. వివిధ రకాల పంటల సాగు, ప్రకృతి వ్యవసాయంలో అద్భుతాలు సాధిస్తున్న అభ్యుదయ రైతులు మరి కొంతమంది అభ్యుదయ రైతులను తయారు చేయాలని, రైతులలో వ్యాపార దృక్పథం పెరగాల్సిన అవసరం ఉందని, రైతులు పండించిన పంటలకు పటిష్ట మార్కెట్ వ్యవస్థ ఉండాలని, మధ్యదళారీ వ్యవస్థ తగ్గాలని అన్నారు. వ్యవసాయంలో ఉత్పాదకత పెరిగి పెట్టుబడి తగ్గేలా చూడాలన్నారు. ప్రతి పంటకు పటిష్టమైన మార్కెట్ వ్యవస్థను ఏర్పాటు చేయటమే కాకుండా, సూక్ష్మ పరిశ్రమలు, ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయడం వల్ల రైతులు పండించిన పంటలకు విలువ ఆధారిత సౌకర్యం కలుగుతుందన్నారు. జిల్లాలో గడచిన 10 సంవత్సరాలలో నీటిపారుదల సౌకర్యాలు పెరిగినందున రైతులు వరి వైపు కాకుండా ఇతర ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని కోరారు. చందంపేట అభ్యుదయ రైతు పద్మా రెడ్డి మాట్లాడుతూ సేంద్రియ ఎరువులతో పంటలు పండించడం, సంప్రదాయ పద్ధతిలో భూగర్భ జలాలు పెంచేందుకు కందకాల తవ్వకం, ఉద్యాన, కూరగాయల పంటల వల్ల గడిచిన 10, 15 సంవత్సరాల నుండి వ్యవసాయంలో తాను అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నానని, గత 14 సంవత్సరాలుగా పంటలకు ఎలాంటి రసాయన ఎరువులు వినియోగించలేదని తెలిపారు.వరి ద్వారా రైతులకు ఎలాంటి లాభం లేదని, అందువలన ప్రత్యామ్నాయ పంటలవైపు రైతులు వెళ్ళవలసిన అవసరం ఉందని, ఇందుకు ప్రభుత్వం అవసరమైన వ్యవసాయ పనిముట్లు, సబ్సిడీ అందజేయాలని కోరారు. ప్రకృతి వ్యవసాయ రైతు మరియు ప్రకృతి వ్యవసాయ జిల్లా స్థాయి కమిటీ సభ్యులు అంజిరెడ్డి మాట్లాడుతూ తాను గడిచిన పది సంవత్సరాల నుండి ఏలాంటి పురుగుమందులు, ఎరువులు వాడకుండా సాధారణ పంటలతో పాటు, పనస, మామిడి , చెమ్మ వంటి కూరగాయలను పండిస్తున్నానని, రైతు స్వయం సమృద్ధి సాధించడంతోపాటు, ఆరోగ్యం, స్వచ్ఛమైన, అత్యుత్తమ పోషక విలువలు కలిగిన పంటలను పండించేందుకు తాను ప్రకృతి వ్యవసాయం చేస్తున్నట్లు తెలిపారు. సహజంగా పండిన పంటలలో సారం ఎక్కువగా ఉంటుందని అన్నారు. కరోనా కారణంగా చావుకు దగ్గరగా వెళ్ళిన తాను హైదరాబాదు నుండి తన సొంత గ్రామానికి వచ్చి ఆవులతో, దేశవాళి విత్తనాలను వినియోగించి ప్రకృతి వ్యవసాయం చేసిన తర్వాత తన ఆరోగ్యం బాగు పడిందని, పత్తి, వరి పంటలను, ఇతర పంటలను సైతం ఎలాంటి రసాయన మందులు వాడకుండా పంటలను పండిస్తున్నానని, తన దగ్గర వినియోగదారులు వంద రూపాయల విలువచేసే వ్యవసాయ ఉత్పత్తులను కూడా 200 ఇచ్చి కొంటున్నారని, వ్యవసాయం ద్వారా జీవన విధానాన్ని మార్చుకునే విధంగా రైతులు,ప్రజలను తయారు చేయాల్సిన అవసరం ఉందని, గత ఐదు సంవత్సరాలలో తాను ఎరువులు పురుగు మందుల పై 10 రూపాయలు ఖర్చు చేయలేదని చండూరు మండలం, జక్కులవారి గూడెం కు చెందిన ప్రకృతి వ్యవసాయ రైతు జక్కుల వెంకటేష్ అన్నారు. వ్యవసాయంపై ఉన్న మక్కువతో వచ్చిన ప్రభుత్వ ఉద్యోగాన్ని సైతం వదులుకొని గ్రామానికి వచ్చి ముందుగా సెమి ఆర్గానిక్ వ్యవసాయం చేస్తూ తర్వాత పూర్తిగా సేంద్రీయ వ్యవసాయంపై దృష్టి సారించానని, మార్కెటింగ్ చేసుకునే అవకాశం ఉన్న ప్రతి రైతు సేంద్రియ వ్యవసాయం చేయాలని నిడమనూరు మండలం, గుంటుపల్లి కి చెందిన రైతు నవీన్ రెడ్డి అన్నారు. తాను పండించిన పంటలను నల్గొండ తో పాటు, హైదరాబాదులో అమ్మేందుకు



స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నానని, నల్గొండలో ప్రస్తుతం రెండు స్టాల్స్ నిర్వహిస్తున్నానని, త్వరలోనే హైదరాబాద్లో మరో స్టాల్ ఏర్పాటు చేస్తున్నానని, సేంద్రియ పద్ధతిలో పండించిన పంటలను డబుల్ రేట్ ఇచ్చి కొనేందుకు వినియోగదాలు సిద్ధంగా ఉన్నారని, అందువల్ల రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు వెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు. తానొక్కడినే సేంద్రీయ వ్యవసాయం చేయటమే కాకుండా, గ్రామాన్ని మొత్తాన్ని సేంద్రియ గ్రామంగా మార్చాలని కంకణం కట్టుకున్నట్లు తెలిపారు. మందులు, స్ప్రేయర్లు, ట్రాక్టర్లు అన్ని ఏర్పాటు చేసుకుని గోదాం కూడా కట్టించుకుని రైతుకు అన్ని సులభంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు నవీన్ రెడ్డి తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం కో-ఆర్డినేటర్ శ్రీనివాస్, అభ్యుదయ రైతులు కోట్టం సత్తిరెడ్డి, శ్రీనివాసరావు, మందడి గోపాల్ రెడ్డి, పల్లె జగన్, కనగల్ రాంరెడ్డి, బొడ్డుపల్లి ఈదయ్య, పెద్దఊర పాత ఎల్లయ్య, ఐలాపురం వెంకన్న తదితరులు నూతన పద్ధతిలో పండిస్తున్న ఉద్యాన, కూరగాయల సాగు, పామాయిల్ తోటల పెంపకం, ప్రకృతి వ్యవసాయం, లాభాలు, దిగుబడులు తదితర అంశాలపై వివరించారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, ఉద్యాన శాఖ అధికారి అనంతరెడ్డి, తదితరులు ఈ సదస్సుకు హాజరయ్యారు. కూరగాయల సాగు సాగు, పామాయిల్ పై రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన కరపత్రాన్ని, బుక్ లెట్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

# రెడ్ క్రాస్ సొసైటీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి.!

**ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే రేవూరి**

**హనుమకొండ జిల్లా పరకాలలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బ్లడ్ స్టోరేజ్ సెంటర్, భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ విజయ్ చందర్ రెడ్డి, రాష్ట్ర రెడ్ క్రాస్ పాలకమండలి సభ్యులు ఈవి శ్రీనివాస్**



హనుమకొండ, మే 23(వుదయం జిల్లా ప్రతినిధి) : రెడ్ క్రాస్ సొసైటీ సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. శుక్రవారం రోజున హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గ కేంద్రంలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించనున్న బ్లడ్ స్టోరేజ్ సెంటర్ నూతన భవనానికి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. బ్లడ్ స్టోరేజ్ సెంటర్, రెడ్ క్రాస్ సొసైటీ బిల్డింగ్ నిర్మాణ పనులను ఎంపీ కడియం కావ్య, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధుల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగాఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ వైద్యులుగా తమకు రక్తం విలువ తెలుసునని అన్నారు. తాను బ్లడ్ స్టోరేజ్ సెంటర్లో వైద్యురాలిగా పనిచేసినట్లు తెలిపారు. ప్రతి జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీ రక్త నిధి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర గవర్నర్ సూచించారని పేర్కొన్నారు. రెడ్ క్రాస్ సేవలు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా గవర్నర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని నాలుగు జిల్లాలలో రెండు జిల్లాలు హనుమకొండ, వరంగల్ లలో రెడ్ క్రాస్ సొసైటీలు ఉన్నాయని అన్నారు. అదేవిధంగా భూపాలపల్లి, జనగామ జిల్లాలలో కూడా వీటిని ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. థలసేమియా బాధితులకు ఎప్పటికప్పుడు రక్తం ఎక్కించాల్సి ఉంటుందన్నారు. థలసేమియా భారీన పడిన చిన్నారులకు అప్పుడప్పుడు రక్తం లభించకపోవడంతో హైదరాబాద్ కు వెళ్తుంటారని పేర్కొన్నారు. అట్లాంటి వారందరికీ రెడ్ క్రాస్ ద్వారా సేవలు అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ రెడ్ క్రాస్ సేవలు మరింతగా విస్తరించాలని కోరారు. రెడ్ క్రాస్ సొసైటీ కి ప్రజాప్రతినిధులుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. రెండు రోజుల క్రితం ఇక్కడ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో డిజబులిటీ సెంటర్ తో పాటు థలసేమియా సెంటర్ను ఏర్పాటు చేయాలని తనకు వినతి పత్రాన్ని అందించారని పేర్కొన్నారు. ఇది కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉన్నందున ఢిల్లీ కి వచ్చినట్లయితే హెల్త్ డిపార్ట్మెంట్ వారితో మాట్లాడి వాటి ఏర్పాటుకు కృషి చేద్దాం అన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ కొత్త తరహా సేవలను కృషి చేయాలని, ఇందులో భాగంగా మేనుస్ట్రువల్ హైజిన్ తో పాటు కౌమార దశ బాలికలకు రక్తహీనత ఏర్పడుతుంది కాబట్టి ఎప్పటికప్పుడు రక్త పరీక్షలు నిర్వహించి హిమోగ్లోబిన్ పెరగడానికి ఐరన్ మాత్రలను అందించాలన్నారు. మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించాలని సూచించారు. చిన్నచిన్న కేంద్రాలలో ముందుగా ఈ సేవలను ప్రారంభించాలన్నారు. ఇలాంటివి చేపట్టినట్లయితే రెడ్ క్రాస్ సేవలు పెరిగినట్లు అవుతాయని అన్నారు. డ్రగ్స్ మహమ్మారి పట్ల అవగాహన కల్పించాలని కోరారు. డి అడిక్షన్ సెంటర్ ను ప్రారంభించాలని కోరుతున్నట్లు తెలిపారు. వివిధ రకాల సేవలను అందించడం ద్వారా రెడ్ క్రాస్ సొసైటీ సేవలు ప్రతి ఊరి చివరి వరకు చేరతాయన్నారు. వివిధ రకాల సేవలను అందించడం ద్వారా సమాజాన్ని ఆదుకున్న వారవుతారని పేర్కొన్నారు. ఆరోగ్యవంతులు రక్తదానం చేయవచ్చునని తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా రక్తదాన శిబిరాలు నిర్వహించి అవసరార్థులకు అందజేయాలన్నారు. బ్లడ్ స్టోరేజ్ సెంటర్లో రక్త నిల్వలకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ పరకాల పట్టణంలో కోటిన్నర నిధులతో ఆధునిక వసతులతో బ్లడ్ స్టోరేజ్ సెంటర్, రెడ్ క్రాస్ సొసైటీ భవన నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. సేవా భావంతో రెడ్ క్రాస్ సొసైటీ ముందుకెళ్తుందని చెప్పున్నారు. పరకాలలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ను ఏర్పాటు చేయడం సంతోషకరంగా ఉందన్నారు. ఆపద సమయంలో ఆదుకునే సొసైటీగా రెడ్ క్రాస్ కు ప్రజలలో మంచి పేరు ఉందన్నారు. బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ని ఏర్పాటు చేయడం ద్వారా ప్రాణదాతలుగా నిలిచిన వారవుతారని అన్నారు. పరకాల చుట్టుపక్కల ఉన్న ప్రాంతాలలో అత్యవసర పరిస్థితులలో ఉన్నవారికి రక్త



నిధి కేంద్రం అందుబాటులోకి వస్తుందన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సామాజిక స్పృహ కల్పించే వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తుంటారని పేర్కొన్నారు. సమాజానికి మన వంతు బాధ్యతగా యువత రక్తదానం చేయడానికి ముందుకు రావాలన్నారు. రక్తదానం చేయడం వల్ల ఎలాంటి ఇబ్బందులు ఉండవని పేర్కొన్నారు. రక్తదానంపై అపోహలు వద్దని సూచించారు. ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం వలన ఆరోగ్యం మరింత మెరుగవుతుందన్నారు. రక్తదానం పై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. రక్తదానం చేయడం వలన ప్రాణదాతలుగా నిలుస్తామన్నారు. రక్తదానం చేయడంపై ప్రజలలో చైతన్యం తీసుకురావాలన్నారు. పరకాలలో ఏర్పాటుచేస్తున్న బ్లడ్ స్టోరేజ్ సెంటర్ కు, అభివృద్ధి చేసేందుకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని సొసైటీకి హామీ ఇచ్చారు. గ్రామాలలో గుడుంబా, డ్రగ్స్ నిర్మూలనకు సహకరించాలని, నిర్మూలనకు చైతన్యం తీసుకురావాలన్నారు.

హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ నుండి బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ఏర్పాటుకు లేఖ అందిందన్నారు. రెడ్ క్రాస్ సొసైటీకి రాష్ట్ర గవర్నర్ చైర్మన్ గా ఉంటారని పేర్కొన్నారు. ప్రతి జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా బ్లడ్ బ్యాంక్ ఉండాలని లేఖ వచ్చిందన్నారు. హనుమకొండ జిల్లాలో హనుమకొండ తో పాటు రెండో బ్లడ్ బ్యాంకు పరకాలలో ప్రారంభం చేసుకున్నామని అన్నారు. రెడ్ క్రాస్ లాంటి సొసైటీల ద్వారా రక్తదాన శిబిరాల నిర్వహణతో రక్త నిధికి చేరుతుందని అన్నారు. పరకాలలో బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ఏర్పాటు చేయడం ద్వారా చుట్టుపక్కల ఉన్న ప్రాంతాలతో పాటు భూపాలపల్లి వరకు ఉపయోగపడుతుందన్నారు. బ్లడ్ స్టోరేజ్ సెంటర్ పరకాల సివిల్ ఆసుపత్రికి అనుసంధానమై ఉంటుందన్నారు. ఈ సెంటర్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సమాజానికి ఉత్తమ సేవలను అందించాలన్నారు.

ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డిఓ డాక్టర్ నారాయణ, సిహెచ్సి ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ గౌతమ్ చౌహాన్, హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి. విజయ్ చందర్ రెడ్డి, ప్రతినిధులు బొమ్మినేని పాపిరెడ్డి, ఇ.వి. శ్రీనివాసరావు, డాక్టర్ సంధ్యారాణి, వేణుగోపాల్, డాక్టర్ శేషు మాధవ్, రమణారెడ్డి, ఇతర సభ్యులతో పాటు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత విద్య అభ్యసించుటకు రాజీనామా సమర్పణ

**సూపర్డెంట్ ఇతరుల ఒత్తిడి లేదు**




నాగర్ కర్నూల్ మే 23 (వుదయం ప్రతినిధి) జిల్లా ప్రభుత్వ సాధారణ ఆస్పత్రిలో కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఆర్థోపెడిక్ వైద్యుడు డాక్టర్ అఖిల్ గురువారం నాడు రాజీనామా చేసి ఉన్నత విద్య అభ్యసించుటకు వెళ్లారు. ఇట్టి విషయంపై పలు పత్రికల్లో మెడికల్ సూపర్డెంట్ మరియు ఇతరుల వత్తిడి ,అసౌకర్యాలు కల్పన అని ప్రచురించడం జరిగింది. డాక్టర్ అఖిల్ ఫెలోషిప్ హైయర్ ఎడ్యుకేషన్ చేయుటకు రాష్ట్ర రాజధానికి వెళ్లారు. రాజీనామా సమర్పించడంలో ఎలాంటి ఒత్తిడి లేదని ఆయన ప్రత్యేకంగా సూచించారు.

పని భారం సౌకర్యాల కల్పన పని ఒత్తిడి ఉందని పలు పత్రికల్లో ప్రత్యేకంగా శుక్రవారం పత్రిక లలో ప్రచురించడం జరిగింది. ఉన్నత విద్య చదువుటకు వెళ్లే సమయంలో రాజీనామా సమర్పణ చేయవలసిన అవసరం ఉంటుందని మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ అర్.రఘు తెలిపారు. వైద్యాధికారులు సిబ్బంది ప్రజల నుండి ఎలాంటి ఒత్తిడి అసౌకర్యం అతనికి కరగలేదని ప్రత్యేకంగా సూచించారు. అపాయింట్మెంట్ ఆర్డర్ ఇచ్చిన మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమాదేవి గారికి రాజీనామా పత్రాన్ని సమర్పణచేశారు. ఆ క్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఉన్నత చదువులకు వెళుతున్నందుకు అతని రాజీనామాను ధ్రువీకరిస్తూ ఉన్నత చదువులకు వెళ్తున్నానని దృక్పథంతోనే అంగీకరించినట్లు ఆమె కూడా తెలిపారు. పలు పత్రికలు ఈ విధంగా వార్తలు రాయటం ఆయన ఖండించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ రవిశంకర్ నాయక్, డాక్టర్ హనుమంత్, డాక్టర్ అజీమ్, డాక్టర్ ప్రశాంత్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డుపై బైఠాయించి రైతుల ధర్నా

కరీంనగర్, మే23(వుదయం ప్రతినిధి): జగిత్యాల అర్బన్ మండలంలోని గోపాల్ రావు పేట గ్రామంలో ధాన్యం కొనుగోలు చేయాలని శుక్రవారం జగిత్యాల-ధర్మపురి రోడ్డుపై బైఠాయించి రైతులు ధర్నా చేపట్టారు. దీంతో రోడ్డుపై వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. స్తంభించిన ట్రాఫిక్ ను పోలీసులు దారి మళ్లించారు.

## నిజాంపేట్ లో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు..



కుత్బుల్లాపూర్, మే 23,(వుదయం ప్రతినిధి),హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి నిజాంపేట్ లోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ అభజాంజనేయ స్వామి వారి ఆలయాన్ని దర్శించుకుని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని అభయాంజనేయ స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిజాంపేట్ రోడ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఉన్న పోచమ్మ ఆలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బి నాగేష్, బి రవికుమార్, ఎన్ రవీందర్, బి సత్యం, బి రమేష్, బి శ్రీకాంత్, బి శివ, రాకేష్, సిహెచ్ బాబు, పంగా శ్రీనివాసరావు, మౌలేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ పి అర్ కిడ్స్ ప్లే స్కూల్ ను ప్రారంభించిన కోలన్ హన్మంత్ రెడ్డి.



కుత్బుల్లాపూర్, మే 23,(వుదయం ప్రతినిధి),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని సింహపురి కాలనీ బౌరంపేట్ వాసులు డా. సరిగారి ఎల్లా రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసుకున్న ఎస్ పి అర్ కిడ్స్ ప్లే స్కూల్ ను ముఖ్య అతిథులుగా పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసీ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంజీవ రెడ్డి, అల్లేటి శ్రీనివాస్ రావు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో 12 ఇంటర్మీడియట్ గురుకులాలు ఏత్తివేయాలనే నిర్ణయం వెనక్కి తీసుకోవాలి: ఎస్ఎఫ్ఐ.

**ఎస్ఎఫ్ఐ జిల్లా భూపాలపల్లి జిల్లా కమిటీ డిమాండ్.**
**ఎస్ ఎఫ్ ఐజిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజు.**

భూపాలపల్లి మే23(వుదయం ప్రతినిధి): రాష్ట్రంలో సాంఘీక సంక్షేమ శాఖ పరిధిలో 12 గురుకుల ఇంటర్మీడియట్ కళాశాలలలు ఏత్తివేయాలనే నిర్ణయం తక్షణమే వెనక్కి తీసుకొవాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) భూపాలపల్లి జిల్లా కమిటీ డిమాండ్ చేస్తోందినీ జిల్లా కార్యదర్శి కుమార్ రాజకుమార్ తెలియజేశారు.
దాంట్లో భాగంగా జిల్లా కేంద్రంలోని కాటారం మండలంలోని.. టి జి.ఎస్ డబ్ల్యూ ఆర్..కూడా ఉందినీ
ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి



కుమ్మరి రాజు మాట్లాడుతూ..
రాష్ట్రంలో గురుకులాలు ద్వారా పేద వర్గాలకు ప్రధానంగా అణాగారిన విద్యార్థులకు ఇంటర్ విద్య అందుతోంది. నేడు కార్పోరేట్ కళాశాలలు లక్షల రూపాయల ఫీజులు వసూళ్లు చేస్తున్న నేపథ్యంలో ఈ గురుకులాలలో చదువుతున్న విద్యార్థులకు ఆసరాగా ఉన్నాయి. వాటిని ఇప్పుడు ఏత్తివేయడం ద్వారా పేద విద్యార్థులకు చదువు దూరం అవుతుంది.
ఈ నిర్ణయం ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోని ఈ గురుకులాలను కోనసాగించాలి. పేద విద్యార్థులకు ఆసరాగా ఉన్న విద్యాసంస్థలను అభివృద్ధి చేసి మరింత మందికి అడ్మిషన్లు ఇచ్చి చదువు అందేలా చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కమిటీ డిమాండ్ చేస్తోంది... తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



మధిర మే 23 (వుదయం ప్రతినిధి) మాటూరు గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొంగల భాస్కర్ రావు నాగేంద్రమ్మల కుమార్తె రిసెప్షన్ వేడుకకు హాజరై నూతన వధూవరులు స్వాతి,సురేంద్ర లను ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు,నిడమానూరు వంశీకృష్ణ,మాటూరు మాజీ సర్పంచ్ కొంగల ప్రసాద్,కొంగల ఆదినారాయణ,యూత్ నాయకులు కొంగల సతీష్ తదితరులు పాల్గొన్నారు

## క్షయ వ్యాధి నివారణకు కృషి చేయాలి



ఖానాపూర్, మే 23(వుదయం విలేకరి) ఖానాపూర్ నియోజకవర్గం, ఉట్నూర్ మండలం, క్షయ వ్యాధి నివారణకు కృషి చేయాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వేడుమ బొజ్జు అన్నారు.శుక్రవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వైద్య శాఖ సిబ్బందితో కలిసి టీబి ముక్త భారత్ కు సంబంధించిన గోడ పత్రులను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.టీబీ వ్యాధి ఓ అంటూ వ్యాధి అని,ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటిస్తేనే ఈ వ్యాధిని అరికట్టవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా టీబీ కంట్రోలర్ అధికారిణి డా.సుమలత, జిల్లా టీబీ కో-ఆర్డినేటర్ జాదవ్ సుదర్శన్, టీబీ సూపర్వైజర్ వెంకటేశ్వర్,అంబారావు ల్యాబ్ టెక్నీషియన్ వేణు తదితరులు పాల్గొన్నారు.

## సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం



ఖానాపూర్, మే 23(వుదయం విలేకరి) ఖానాపూర్ నియోజకవర్గం,ఉట్నూర్ మండలం,విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, ప్రాథమిక దశలో నాణ్యమైన విద్య అందినప్పుడే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు.శుక్రవారం ఉట్నూర్ మండలంలోని లక్కారంలో సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐదు రోజుల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల సామర్థ్య నిర్మాణం శిక్షణ తరగతుల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైందని అన్నారు.విద్యార్థులకు ప్రాథమిక దశలో నాణ్యమైన విద్య అందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.అనంతరం ఇటీవల వెలువడిన సివిల్ ఫలితాల్లో 76వ ర్యాంకు సాధించిన సాయి చైతన్య తల్లిని ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి,శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏం ఈ ఓ.,ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సిందూర్‌ను పురస్కరించుకుని దమ్మపేటలో తిరంగ యాత్ర



దమ్మపేట, మే23(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల కేంద్రం లో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి గుడి సెంటర్ నుండి శ్రీ మర్రి భక్తాంజనేయ స్వామి గుడి సెంటర్ వరకు శుక్రవారం సాయంత్రం తిరంగ యాత్ర కార్యక్రమం నిర్వహించారు. గత నెల ఏప్రిల్ 22వ తేదిన భారతదేశం ఆధీనంలోని జమ్మూ మరియు కాశ్మీర్‌లోని పహల్గామ్ సమీపంలో ఐదుగురు సాయుధ ఉగ్రవాదులు పర్యాటకులపై దాడి చేసి, 26 మంది భారతీయ పౌరులను చంపడంతో, దేశవ్యాప్తంగా నలుమూలలా నిరసనలు, బంద్‌లు, కొవ్వొత్తుల ర్యాలీలు నిర్వహించిన ప్రజలు ఉగ్రవాద దాడి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేయడంతో, భారతదేశం ఆపరేషన్ సింధూర్ పేరు తో ఈ నెల మే 7 వ తేదీన పాకిస్తాన్లోని ఉగ్రవాద శిబిరాలను నాశనం చేయడంలో భారతదేశం సాధించిన విజయాన్ని పురస్కరించుకుని, ఆపరేషన్ సింధూర్ ద్వారా అద్భుతమైన విజయాన్ని సాధించి, భారతదేశ సాయుధ దళాల ధైర్యాన్ని మరియు త్యాగాన్ని దేశవ్యాప్తంగా తెలియచేయాలని భారత సైన్యానికి సంఘీభావంగా ప్రతి ఒక్క భారతీయులలో దేశం మరియు సైనికుల పట్ల గౌరవాన్ని పెంచాలనే ప్రధానమైన ఉద్దేశ్యం తో భారత్ మాతా కీ జై, జై జవాన్, జై హింద్ అంటూ ప్రజలు తిరంగా యాత్రలో ఉత్సాహంగా పాల్గొన్నారు.


## సరస్వతి నవరత్న మాలా హారతి నిర్వహిస్తున్న కాశీ పూజారులతో కలెక్టర్ ప్రత్యేక సమావేశం



జయశంకర్ భూపాలపల్లి మే 23(వదయం ప్రతినిధి) సరస్వతి పుష్కరాలలో నవరత్న మాలా హారతి నిర్వహిస్తున్న కాశీ పూజారులతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శుక్రవారం ఈఓ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు సరస్వతి పుష్కరాలు ప్రారంభం నుండి ప్రతి రోజు రాత్రి సరస్వతి నవరత్న మాలా హారతి కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహిస్తున్నారని అభినందించారు.గత ఎనిమిది రోజులుగా సరస్వతి ఘాట్ వద్ద సరస్వతి నవరత్న మాలా హారతి కార్యక్రమం విశేషంగా భక్తుల మన్ననలు పొందుతుందని తెలిపారు. ఇది మన సాంస్కృతిక వారసత్వానికి నిదర్శనమని అన్నారు.ఈ సమావేశంలో ఈఓ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వేశ్వర స్వామి దయతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి...

**: బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్.**



కుత్బుల్లాపూర్, మే 23,(వుదయం ప్రతినిధి),దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని భౌరంపేట్ డాలర్ మెడోస్ నందు గల శ్రీ శ్రీ శ్రీ విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన తృతీయ వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామి దయతో ప్రజలంతా సిరి సంపదలు, భోగభాగ్యాలు, ఆయురారోగ్యాలతో జీవించాలన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు బ్రహ్మోత్సవ వేడుకల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యేని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బెంబడి బుచ్చిరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మురళి యాదవ్, చింతా మల్లేష్, క్రిష్ణా రెడ్డి, బల్వంత్ రెడ్డి, సునీల్ కుమార్, అనంత్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు సుదర్శన్, నరసింహ శర్మ, రామకృష్ణ, లింగారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, మధుసూదన్ రావు, బాల్ రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల పెన్నిధి... సీఎం సహాయ నిధి...

**: ఎన్ఎంసి బిఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్** కుత్బుల్లాపూర్, మే 23,(వుదయం ప్రతినిధి),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎన్ఎంసి బిఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మంజూరు చేయించిన రూ.70,000/- విలువగల సీఎం సహాయనిధి ఎల్ వో సి మంజూరు పత్రాలను లబ్ధిదారులు సాయి నగర్, బాచుపల్లి కి చెందినఎం.శాంత భర్త ఎం.హనుమంత్ రెడ్డి కుటుంబ సభ్యులకు వారి చేతుల మీదుగా ఎల్ వో సి ని పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలకు సీఎం సహాయ నిధి ఓ గొప్ప వరం అని నిరుపేదలు సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



## దివ్యాంగులు ఉద్యోగం పొందేలా...

జగిత్యాల మే 23 (వుదయం ప్రతినిధి) చదువుకున్న దివ్యాంగులు ఉపాధి ఉద్యోగ అవకాశాలు పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ తెలిపారు చదువుకున్న దివ్యాంగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం వివిధ ప్రాంతాలకు వెళ్ల లేక అందివచ్చిన అవకాశాలు కోల్పోతున్నారు గుర్తించిన ప్రభుత్వం యూత్ ఫర్ జాబ్స్ అనే సంస్థతో కలిసి ప్రత్యేక జాబ్ పోర్టల్ ను అందుబాటులోకి తీసుకొచ్చింది మంత్రి సీతక్క చేతుల మీదుగా కొన్ని నెలల కిందే దీనిని ప్రారంభించినా తెలియక అవగాహన లేక చాలా మంది ఉపయోగించుకోలేక పోతున్నారు జిల్లా వ్యాప్తంగా ఉన్న దివ్యాంగులు వారి చదువు అర్హతను బట్టి ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందే వీలుంది



ఇలా నమోదు చేసుకోవచ్చు దివ్యాంగులు వారి సెల్ ఫోన్ లేదా కంప్యూటర్ లోని గూగుల్ లో www.pwdjobportaltelangana.gov.in అని టైప్ చేసి వెబ్ సైట్ ప్రారంభించాలి పదో తరగతి ధ్రువ పత్రం ఆధారంగా పేరు సెల్ ఫోన్ నెంబర్ ఈమెయిల్ ఐడి దివ్యాంగ సదరం ధ్రువపత్రం ఏ విభాగం శాతం తదితర వివరాలు నమోదు చేసి రిజిస్టర్ చేసు కోవాలి అర్హతలను బట్టి ఆ పోర్టల్ లో నమోదు చేసుకున్న 300 కంపెనీలు విద్యార్హతలు సామర్థ్యంలు పరిగణనలోకి తీసుకొని సరిపడే ఉద్యోగం అందించనున్నారు
దీనితో దివ్యాంగులు ఇంటి వద్దే ఉండి ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందవచ్చని దివ్యాంగుల సమాచారం కోసం హరి ఆశోక్ కుమార్ తెలిపారు

## అన్నపురెడ్డిపల్లి మండలంలో ఎమ్మెల్యే జారె పర్యటన



అన్నపురెడ్డిపల్లి మే23:( వుదయం ప్రతినిధి) అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రం మరియు భీమునిగూడెం ఎర్రగుంట మర్రిగూడెం గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల హక్కు పత్రాల పంపిణీ కార్యక్రమంలో గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ.పాల్గొని లబ్ధిదారులకు వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు.అనంతరం గుంపెన సొసైటీ లో 50 శాతం రాయితీతో జనుము జిలుగు విత్తనాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. పర్యటనలో భాగంగా మర్రిగూడెం గ్రామంలో మద్ది కుమార స్వామి (లేటు) సుజాత దంపతుల కుమారుడు మధు-లక్ష్మీస్వాతిల వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, అభిమానులు అనుబంధ సంఘాల నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు...

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

దేవరకొండ, మే23(వుదయం ప్రతినిధి): మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో నాంపల్లిలో మండల పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య ఆధ్వర్యంలో శుక్రవారం లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గజ్జల శివారెడ్డి, నాంపల్లి పట్టణ అధ్యక్షులు వెంకటయ్య గౌడ్, తదిహారులు ఉన్నారు.సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గజ్జల శివారెడ్డి, నాంపల్లి పట్టణ అధ్యక్షులు వెంకటయ్య గౌడ్, తదిహారులు ఉన్నారు.

## విద్యుత్ షాక్ తో పశువులు మృతి





బెల్లంపల్లి, మే23 (వుదయం ప్రతినిధి) తాండూరు మండలం నర్సాపూర్ గ్రామ పంచాయతీ బెజ్జల (తలండి గూడ) లో శుక్రవారం ఉదయం గ్రామంలోని హైమాస్ ట్రీట్ స్థంభం వద్ద విద్యుత్ షాక్ తో టేకం సోంబాయి చెందిన ఎద్దు, తలండి జంగుబాయి కి చెందిన లేగా కోడే మృతి చెందినట్లు బాధితులు తెలిపారు. విటివిలువ ఎద్దు రూ 40,000, కోడె రూ 10, 000 లు ఉంటుందని వారు తెలిపారు. పశువులు మృతిచెందటంతో తమ కుటుంబ జీవనాధారం కోల్పోయామని, ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని వారు కోరారు

## ఏకలవ్య మోడల్ స్కూల్ లో ఇంటర్మీడియట్ ప్రవేశాల దరఖాస్తు గడువు ముగింపు

కొత్తగూడ మే 23(వుదయం ప్రతినిధి ): మహబూబాబాద్ డివిజన్ లోని ( ఏకలవ్య గురుకుల మోడల్ రెసిడెన్సియల్ స్కూల్ )కొత్తగూడ నందు ఇంటర్మీడియట్ ప్రవేశాల దరఖాస్తు గడువు నేటితో ముగియనున్నదని కొత్తగూడ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ అజయ్ సింగ్ పత్రిక ప్రకటనలో తెలిపారు. ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్లో బైపీసీ ఎంపీసీ సీఈసీ ల ప్రవేశాల కొరకు అర్హత గల విద్యార్థులు మే 24 న నేటితో దరఖాస్తు ముగుస్తున్నందున విద్యార్థులు గమనించి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.



## అసంపూర్తిగా చండూరు మున్సిపల్ కార్యాలయ భవనం

మిర్యాలగూడ, మే23(వుదయం ప్రతినిధి): నల్గొండ జిల్లా చండూరు పురపాలక కార్యాలయ భవనం గత ప్రభుత్వ హయాంలో మంజూరు అయింది. భవన నిర్మాణం బేస్మెంట్ వరకు కట్టి, పిల్లర్లుకు సీకులను నిలబెట్టి అక్కడే ఆగిపోయింది. భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించి శంకుస్థాపన చేశారు. ఇప్పటికీ నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా పురపాలక నూతన భవనం పూర్తి కావడం లేదు. గతంలో ఉన్న గ్రామపంచాయతీ భవనంలోనే విధులు నిర్వహిస్తున్నారు. పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## శ్రమజీవుల పక్షాన నిలబడి సీపీఐ రాజీలేని పోరాటం

సిద్దిపేట, మే23(వుదయం ప్రతినిధి): శ్రమజీవుల పక్షాన నిలబడి సీపీఐ రాజీలేని పోరాటం చేస్తుందని, అసంఘటిత రంగాలలో పని చేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, కార్మిక వర్గాన్ని ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. చేర్యాల మండలంలోని రాంపూర్ గ్రామ శాఖ మహాసభకు ఆయన హాజరై మాట్లాడుతూ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు కోసం ఏఐటీయూసీ దేశ వ్యాప్తంగా పోరాడుతుందన్నారు. కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు.

# తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తారు రైతులు అధైర్యపడవద్దు.

**రైతుల వరి ధాన్యం కొనుగోలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం.**
**ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన కలెక్టర్ సత్య శారద.**



ఖానాపురం మే23(వుదయం (ప్రతినిధి): ఆరుగాలం కష్టపడి పంటలు పండించిన రైతన్నల తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వ మద్దతు ధరతోనే కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేస్తారని రైతులకు జిల్లా కలెక్టర్ సత్య శారద భరోసా కల్పించారు. మండలంలోని శుక్రవారం జిల్లా కలెక్టర్ తోపాటు సంబంధిత శాఖ అధికారుల బృందం మండల కేంద్రానికి చేరుకొని ప్రైవేటు గోదాముల ప్రక్కనే ఉన్న కొనుగోలు కేంద్రాలలోని ధాన్యం రాశులను, సబ్ మార్కెట్ యార్డు ఆవరణలోని ధాన్యం రాశులను, బుధరావుపేట, మంగళవారిపేట గ్రామంలోని ఎఫ్ఏ సంఘాల ఆధ్వర్యంలోని సొసైటీ ఆధ్వర్యంలోని కొనుగోలు కేంద్రాలలోని తడిసిన వరి ధాన్యమును జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షం ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి ఉండడంతో రైతులు ధాన్యం త్వరగా కాంటాలు వెయాలని కొనుగోలు ఇన్చార్జిలను ఆదేశిస్తూ, కొనుగోలు కేంద్రాలలోని కాంటాలు అయిన ధాన్యాన్ని వెంటనే సంబంధిత మిల్లులలో దిగుమతులు చేసే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని తెలుపుతూ, వర్షా సూచన ఉన్నందున వాతావరణ మార్పును గమనించి ధాన్యాన్ని తడవకుండా టార్బల్ పట్టాలు కప్పి జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు కలెక్టర్ తెలుపుతూ, నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నియోజకవర్గ రైతుల పక్షాన సంబంధిత పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని కలిసి విన్నవించగా ఆరువేల మెట్రిక్ టన్నుల పైచిలుకు తడిసిన వరి ధాన్యం కొనే విధంగా ప్రభుత్వం నుంచి సంబంధిత శాఖ నుంచి ఆదేశాలు వచ్చా కలెక్టర్ తెలిపారు. రైతులు ముందస్తుగా వరి నాట్లు వేసుకునే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సంబంధిత వ్యవసాయ శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. అలాగే ప్రస్తుతం ఉన్న కొనుగోలు కేంద్రాలతో పాటు అదనంగా మరో కొనుగోలు సెంటర్ ను సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు కొనుగోలు చేసి సంబంధిత మిల్లులకు తరలించాలని సొసైటీ సీఈవో ను కొనుగోలు ఇన్చార్జిలను కలెక్టర్ ఆదేశించారు. అలాగే మిల్లుల వద్ద రైతుల ధాన్యంలో ఎలాంటి కోతలు కటింగ్లు విధించకుండా సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు దిగుమతి అయ్యే మిల్లుల వద్ద మానిటరింగ్ చేసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

అలాగే లారీల కొరత లేకుండా, గన్ని సంచుల కొరత లేకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. మండల కేంద్రంలోని కలెక్టర్ వరి ధాన్యా%శీ% కేంద్రాల పరిశీలనకు ముందే నర్సంపేట డివిజన్ అధికారి ఉమారాణి మండల కేంద్రంతోపాటు పెద్దమ్మగడ్డ మనుబోతులగడ్డ, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతుల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న క్రమంలో పలువురు రైతులు శ్రీనివాస పారాబాయిల్డ్ రైస్ మిల్ యజమాని వరి ధాన్యం దిగుమతులలో కటింగ్ కోత విధిస్తూ ఇబ్బందుల గురిచేస్తున్నట్లు ఆర్డీవో దృష్టికి రైతులు తేవడంతో వెంటనే ఆర్డిఓ కొనుగోలు కేంద్రాల వద్ద నుండి నేరుగా శ్రీనివాస రైస్ మిల్లుకు వెళ్లి రైతుల వరి ధాన్యం దిగుమతుల విషయంలో పలు విషయాలు అడిగి సంబంధిత యజమానిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఇకనుంచి రైతుల ధాన్యం దిగుమతులలో కోతలు కటింగ్లు విధిస్తే మిల్లుపై చర్యలు తప్పవని యజమాని ఆర్డిఓ హెచ్చరించారు. అలాగే మిల్లు వద్ద ధాన్యం దిగుమతుల కోసం గత నాలుగు ఐదురోజులుగా ఆగి ఉన్న సుమారుగా 20 లారీలు పలు ట్రాక్టర్లు ఆగి ఉండడంతో వెంటనే దిగుమతులు చేసుకోవాలని మిల్లు యజమాని ఆర్డిఓ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిసిఓ నీరజ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, ఆర్డిఓ ఉమారాణి, సివిల్ సప్లై డిఎం సంధ్యారాణి, ఏడిఏ దామోదర్ రెడ్డి, సివిల్ సప్లై డిటి సంధ్యారాణి, ఇన్చార్జ్ ఎంపీడీవో సునీల్ రాజ్, సొసైటీ సీఈవో ఆంజనేయులు, డిప్యూటీ తాహసిల్దార్ రాజారేణుక, ఏవో భోగ శ్రీనివాస్, ఎంఎస్ఓ సుగుణ, ఆర్ఐ స్వామి, ఎంఆర్ఐ గాయత్రీరావు, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎద్ల జగన్మోహన్ రెడ్డి, కొనుగోలు ఇన్చార్జి చెడిపాక ఉపేందర్, గిరగాని నరసయ్య, గట్ల సుదర్శన్, సొసైటీ స్టాఫ్ అసిస్టెంట్ మెరుగు రాజు, లారీస్ ట్రాన్స్పోర్ట్ రాజు, రికార్డ్ అసిస్టెంట్లు ఐలేష్, రవి, స్వామి, సుధాకర్, గోవర్ధన్, సొసైటీ సిబ్బంది వినయ్ వీరేష్, రైతులు పొనుగోటి యుగేందర్రావు, బోడ పూలునాయక్, వేములపల్లి రామ్మోహన్ రావు, కొత్త వీరన్న, తొట్ల సాంబయ్య, కోరే రాములు, చంద్రమౌళి, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే టోల్ వసూళ్లు నిలిపివేయాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి మే 23(వుదయం ప్రతినిధి) కాళేశ్వరం లో సరస్వతి పుష్కరాలకు వచ్చే భక్తుల వాహనాలకు తక్షణమే టోల్ వసూళు నిలిపివేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పంచాయతి అధికారులను ఆదేశించారు. టోల్ వసూళ్ల వల్ల వాహనాలు రద్దీ పెరిగి ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయని తెలిపారు. భక్తుల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని తక్షణమే టోల్ వసూళ్లు నిలిపి వేయాలని, పర్యవేక్షణకు ప్రత్యేక సిబ్బందిని నియమించాలని డిపిఓను ఆదేశించారు.

## అకాల వర్షాలు.. నష్టపోతున్న రైతులు

గజ్వేల్, మే23(వుదయం (ప్రతినిధి): సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం జగదేవపూర్ మండలం తిమ్మాపూర్ అనంతసాగర్ గ్రామాల్లో శుక్రవారం కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చిన వడ్లు కుప్పలు కుప్పలుగా పడి ఉన్నాయి. అకాల వర్షాలతో తడిసి ముద్దయితున్న వరి ధాన్యం. నత్త నడకన సాగుతున్న కొనుగోలు కేంద్రం. రైతు దండు బాల్ నరసయ్య మాట్లాడుతూ అధికారులు వెంటనే స్పందించి కేంద్రంలోని వరి ధాన్యాన్ని తొందరగా పంపించాలని ఆవేదన వ్యక్తం చేశారు.

## మెదక్ ఎంపీకి మలేషియాలో స్వాగతం

మెదక్, మే23(వుదయం (ప్రతినిధి): మలేషియా పర్యటనలో ఉన్న మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావుకి మలేషియాలోని భారతీయ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం ఘనంగా స్వాగతం పలికారు. కౌలాలంపూర్‌లో జరిగిన కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు ఆయనను పుష్పగుచ్ఛాలతో ఆహ్వానించారు. ఈ సందర్భంగా భారతీయ అసోసియేషన్ అధ్యక్షుడు మాట్లాడుతూ "మన మెదక్ ఎంపీ విదేశాల్లో భారతీయుల అభ్యున్నతికి కృషిచేస్తున్నందుకు గర్వంగా ఉంది" అని అన్నారు.

# పుష్కరాలలో వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక సేవలు





జయశంకర్ భూపాలపల్లి మే 23(వుదయం (ప్రతినిధి)జయశంకర్ భూపాలపల్లి కాలేశ్వర ముక్తేశ్వరాలయం కేంద్రంగా సాగుతున్న సరస్వతి పుష్కరాల కోసం వైద్య ఆరోగ్యశాఖ విస్తృత సేవలు అందిస్తున్నట్లు డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మధుసూదన్ తెలిపారు. 15వ తేదీ నుండి 26వ తేదీ వరకు జరుగుతున్న సరస్వతి పుష్కరాల సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ 11 క్యాంపులు ఏర్పాటు చేసి ప్రతిరోజు సుమారు 1000 నుండి 1500 మందికి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కాలేశ్వరం, ఓల్డ్ ఈవో ఆఫీస్, గుడి ప్రాంగణంలో రెండు, టెన్ సిటీ, పార్కింగ్ ఏరియా, హరిత హొటల్, జాయ్ రైడ్, గోదావరి మెయిన్ గేట్, విఐపి గాట్ నందు క్యాంపులు ఏర్పాటు చేయడం జరిగినదని అన్నారు ఈ క్యాంపు లలో వైద్యాధికారులు పారామెడికల్ సిబ్బంది విడుదలవారీగా 24/7 విధులు నిర్వహిస్తున్నారు అన్ని విధములైనటువంటి మందులు అందుబాటులో ఉన్నవి దీనితోపాటు 108 వెహికల్స్ 5,బైక్ అంబులెన్స్ 5 అత్యవసర చికిత్స కొరకు అందుబాటులో ఉండి సేవలందిస్తున్నారు రిఫరల్ హాస్పిటల్ గా మహాదేవపూర్ సి హెచ్ సి నందు ఏర్పాటు చేశారు, ఈ హాస్పిటల్ నందు నిపుణులైనటువంటి వైద్యులు గైనకాలజిస్ట్, జనరల్ ఫిజీషియన్, పీడియాట్రిక్, జనరల్ సర్జన్,అనస్థీషియా,మొదలగువారు అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్నారుఎమర్జెన్సీ కేసులను 108 ద్వారా మహాదేవపూర్ సిహెచ్సి సి తరలించడం జరుగుచున్నది.డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మధుసూదన్ మరియు ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ శ్రీదేవి, ఉమాదేవి, ప్రమోద్ కుమార్, సందీప్, సుస్మిత 24/7 అందుబాటులో ఉండి పర్యవేక్షిస్తు, విధులు నిర్వహిస్తున్నారు.నేటి వరకు 61130మందికి చికిత్స అందించడం, 324 నందిని అడ్మిట్ చేయడం, 19 మందిని వివిధ కారణాల వలన రెఫర్ చేయడం జరిగింది,మరణాలు ఏమీ లేవుముక్తేశ్వర స్వామి వారి సన్నిధిలో జరుగుతున్న సరస్వతి పుష్కరాలలో వచ్చు భక్తులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేరుకోవాలని డిఎం అండ్ డాక్టర్ మధుసూదన్ కోరారు ములుగు డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ గోపాల్ రావు, వరంగల్ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ అప్పయ్య విధి నిర్వహణలో వారి యొక్కసేవలను అందిస్తున్నారు.

# మల్కే పల్లి లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం లో భాగంగా రైతులకు సూచనలు

కాసిపేట మే 23 (వుదయం విలేకరి) మండలంలోని మల్కే పల్లి గ్రామం లో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి కృషి విజ్ఞాన కేంద్రం, బెల్లంపల్లి వారు రైతులకు పంట సాగుపై అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న " రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మల్కే పల్లి పరిసర ప్రాంతాల రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కృషి విజ్ఞాన కేంద్రం, బెల్లంపల్లి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. కోట శివకృష్ణ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ వారి అభ్యున్నతికి, వ్యవసాయంలో వస్తున్న ఆధునిక సాంకేతికతను రైతులకు చేరవేసే ఉద్దేశ్యంతో పాటుగా, తక్కువ యూరియా





వాడటం – సాగు ఖర్చును తగ్గించడం, అవసరం మేరకు రసాయనాలను వినియోగించడం – నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడటం, రశీదులను భద్రపరచడం – కష్టకాలంలో నష్టపరిహారాన్ని పొందటం, సాగు నీటిని ఆదా చేయండి – భావితరాలకు అందించడం, పంట మార్పిడి పాటించడం – సుస్థిర ఆదాయాన్ని పొందటం, చెట్లను పెంచడం – పర్యావరణాన్ని కాపాడటం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం, పిల్లలలో రైతులలో వస్తున్న పోషక సమస్యలు నివారణ పైన ప్రధాన పంటలను ఆశించే చీడపీడలు వాటి యాజమాన్యం పైన అవగాహన కల్పించారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి . ప్రభాకర్ మాట్లాడుతూ, రైతులు వరి, ప్రత్తి పంటలను మాత్రమే కాకుండా ఇతర పంటలు కూడా సాగు చేయాలని సూచించారు. నకిలీ పత్తి విత్తనాలు వాడవద్దని, విత్తనాలు కొనేప్పుడు తప్పనిసరిగా రశీదు తీసుకోవాలని, వరి, పత్తి పంట కాలాన్ని ముందుకు జరపాలని, రైతులకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఫార్మర్ ఐడి కార్యక్రమం గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం, బెల్లంపల్లి శాస్త్రవేత్తలు డా. ప్రియాసుగంధి, నాగరాజు, కాసిపేట మండల వ్యవసాయ విస్తరణ అధికారినిలు. ప్రతిభ, ప్రజా ప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.

# పాఠశాలలన్ని ఒకే దగ్గర క్లబ్ చేయడం నష్టదాయకం

**ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుందాం: పిఆర్ టీయు జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు**





మధిర మే 23(వుదయం (ప్రతినిధి) మధిర సిపిఎస్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరుగుతున్న ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమాన్ని పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు నేతృత్వంలో జిల్లా శాఖ సందర్శించటం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ ఈ శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. మండలంలోని అన్ని పాఠశాలలను క్లబ్ చేస్తూ మూడు పాఠశాలల్లో అన్నింటినీ విలీనం చేయటం నష్టదాయకమని దీనిపైన విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళనకు గురి అయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. విద్యాసంస్కరణలు చేపట్టే ముందు విద్యావేత్తలు మేధావులు ఉపాధ్యాయ సంఘం నాయకులతో చర్చించి నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని ఆయన పేర్కొన్నారు ఉపాధ్యాయ పెండింగ్ సమస్యలు అన్నింటిని ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రంగారావు, మాజీ జిల్లా అధ్యక్షులు మోత్కురి మధు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్ బ్రహ్మారెడ్డి రాష్ట్ర బాధ్యులు రెబ్బా. శ్రీనివాసరావు తూమాటి కృష్ణారెడ్డి జిల్లా బాధ్యులు రత్నకుమార్,
చంద్రశేఖర్, రవికుమార్ మధిర మండల బాధ్యులు తెల్ల మేకల శ్రీనివాసరావు,మల్లెలశ్రీనివాస్ ,బాబురాజ శ్యామల రావు, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## చెప్పులు కుట్టే వాడి కొడుకు అమెరికా అధ్యక్షుడు అయ్యాడు కానీ ఓ దళితుడి కి గ్రామంలో ప్రెసిడెంట్ అవకాశం లేకపోవడం ఎంత దుర్మార్గం!

పెద్దపల్లి జిల్లా: జిల్లా: మే, 23 (వుదయం) ప్రతినిధి:స్టోరీ:,ఇది 21వ శతాబ్దం. మనదేశం చంద్రమండలంపై అడుగుపెడుతోంది, డిజిటల్ భారత్‌ను నిర్మిస్తోంది. కానీ భారత గ్రామాల్లోని సామాజిక వాస్తవాలు మాత్రం కాలంతో



మారడం లేదు. మానవ సమానత్వంపై ప్రపంచ నాయకులు ఎన్ని సందేశాలిచ్చినా, ప్రజాస్వామ్య మూలాలు గ్రామాల్లో నాశనమవుతున్నాయి. ఒక దళితుడు గ్రామంలో ప్రెసిడెంట్ (సర్పంచ్) పదవికి పోటీ చేయాలనుకున్నాడనుకోండి. అతడి ముందు సామాజిక అణచివేత, కులపరిణామాలు, సాంప్రదాయ రాజకీయ వ్యూహాలు అడ్డు వస్తున్నాయి. అర్హతలు ఉన్నా, అభ్యర్థిత్వం వేసినా, నామినేషనే వెనక్కు తీసుకునేలా చేయడం, ఒత్తిళ్లు, బెదిరింపులు జరుగుతున్న ఉదంతాలు అరుదుకావడం లేదు. పెద్దపల్లి, నిర్మల్, నల్గొండ జిల్లాల్లో ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో దళిత అభ్యర్థులకు ఎదురైన అవమానకర పరిస్థితులు దీనికి ఉదాహరణలు. సమాజంలో మార్పు తక్కువగా కనిపిస్తోంది. ఆధునిక పాఠశాలలు చదువుకున్నా, చదివించుకున్నా %–% కులబేధాలు మాత్రం లోతైన గాయాల్లా మన ఊర్ల గుండెల్లో ఉన్నాయి. అమెరికాలో దాస్య వ్యవస్థలో జన్మించిన అబ్రహం లింకన్ ఆ కష్టాలన్నీ జయించి దేశాధ్యక్షుడయ్యాడు.

కానీ భారతదేశం గ్రామాల్లో మాత్రం దళితులు నాయకత్వ పదవులకు చేరకూడదన్న పరోక్ష ధోరణి కొనసాగుతోంది. ఇది మన ప్రజాస్వామ్యానికి మచ్చలాంటిది.

సామాజిక న్యాయం గురించి మాట్లాడే నాయకులు, ప్రభుత్వాలు ఈ భేదభావాలను ఎదుర్కొనడంలో సత్వర చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. సమానత్వం మన రాజ్యాంగ హక్కు అయితే, దానిని వ్యవస్థాపితంగా అమలు చేయాల్సిన బాధ్యత పాలకులది. ముగింపు:ఒక దళితుడు నిడదవోలు నుండి వచ్చి దేశ ప్రధానమంత్రిగా ఎదగడం మన గర్వకారణం అయితే, ఒక చిన్న గ్రామంలో నైనా దళితుడిని నాయకుని గా చూస్తేనే అది అసలైన సమానత్వం.

# హరినామ సంకీర్తనలో పాల్గొన్న భక్తులు

దేవరకద్ర, మే23(వుదయం (ప్రతినిధి): హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో తిరుమలలో నిర్వహిస్తున్న శ్రీ వేంకటేశ్వర స్వామి అఖండ హరినామ సంకీర్తన కార్యక్రమంలో శుక్రవారం ఉట్కూర్ మండలం బిజ్వార్ గ్రామ శ్రీ ఆంజనేయ స్వామి భజన మండలి సభ్యులు పాల్గొన్నారు. స్వామి వారి భజన చేశారు. తిరుమల తిరుపతిలో స్వామి వారి భజన చేసే అవకాశం లభించడం అదృష్టంగా భావిస్తున్నామని భజన మండలి అధ్యక్షుడు దొరోళ్ల కృష్ణయ్య అన్నారు. భజనలో సభ్యులు పాల్గొన్నారు.

## మాటూరులో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన మాజీ సర్పంచ్

నల్లగొండ, మే23(వుదయం (ప్రతినిధి): : త్రిపురారం మండలం పరిధిలోని శ్రీ మాటూరు బంగారుమైసమ్మ తల్లి అమ్మవారి ఆధ్వర్యంలో నిర్వహించే జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను మాటూరు మాజీ సర్పంచ్ వాంకుడోత్ లలిత పాండు నాయక్, అంతర్జాతీయ ద్వివాంగుల క్రికెట్ ప్లేయర్ తెలంగాణ ధనావత్ వస్త్రం నాయక్ తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించి రాష్ట్రానికి దేశానికి పేరు తీసుకురావాలన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.



ఖానాపురం మే23(వుదయం (ప్రతినిధి): మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన బండారి ఐలమ్మమల్లన్న దంపతుల కుమారుని వివాహానికి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై నూతన దంపతులు ఇద్దరూ ఎస్ఐలు బండారి శివయాదవ్ –హేమలతపై అక్షింతలు వేసి ఆశీర్వదించారు.


ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఓడిసీఎంఎస్ మాజీ చైర్మన్ గూగులోతు రామస్వామినాయక్, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు జాటోత్ రమేష్, నాయకులు బూస అశోక్ యాదవ్, జాటోత్ బాలునాయక్, జాటోత్ సోదరులాల్, పోతరాజు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

నర్సాపూర్, మే23(వుదయం (ప్రతినిధి): నర్సాపూర్ పట్టణ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి రూ 3, 17000/ చెక్కులను పలువురు లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులున్న ప్రతి పేద కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ వలన ఎంతో మేలు జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు చంద్రా గౌడ్, నాయకులు సత్యం గౌడ్, మండల పార్టీ అధ్యక్షుకు భోగ శేఖర్, చిరివేళ్ళప్రసాద్, సిలివేరు వీరేశం, తదితరులు పాల్గొన్నారు.

## త్వరగా ధాన్యం మిల్లులకు తరలించాలి

బాన్సువాడ, మే23(వుదయం (ప్రతినిధి): ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి త్వరగా తూకం వేసి మిల్లులకు తరలించాలని కామారెడ్డి అదనపు కలెక్టర్ (రెవిన్యూ) అన్నారు. శుక్రవారం సదాశివనగర్ మండలంలోని అడ్లూరు ఎల్లారెడ్డి, కుప్రియల్, కామారెడ్డి మండలంలోని సారంపల్లి గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించారు. వరి పంట తడిసిపోకుండా ముందస్తుగా తూకం వేసి సంబంధిత మిల్లులకు తరలించాలని కేంద్రం ఇంచార్జీలను ఆదేశించారు.

# బిజినెస్



## గోల్డ్ లవర్స్ ఇక కొనేసేయండి.. బంగారం ధర తగ్గిందోచ్..?



గోల్డ్ ధరలు భారీగా పెరుగుతూపోగా.. నిన్న అనగా బంగారం ధరలు తగ్గుముఖం పట్టాయి. మరి హైదరాబాద్‌లో ఇవాల్టి బంగారం ధరలు ఎలా ఉన్నాయంటే.. ఆ ధరలు ఇప్పుడు ఈ స్టోరీలో ఇప్పుడు తెలుసుకుందామా. గోల్డ్ లవర్స్ ఇది వినండి.. గత కొద్దిరోజులుగా బంగారం ధరలు దోబూచులాడుతున్నాయ్. కొద్దిరోజులు బంగారం ధరలు భారీగా పెరుగుతూపోతుంటే.. మరికొద్ది రోజులు తగ్గుముఖం పడుతున్నాయి. వరుసగా రెండు రోజులు రూ. 2650 మేరకు స్వచ్ఛమైన బంగారం ధర.. నిన్న(గురువారం) స్వల్పంగా తగ్గుముఖం పట్టింది. 24 క్యారెట్ల బంగారం ధర రూ. 350 మేరకు తగ్గితే.. 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ. 380 మేరకు తగ్గింది. అటు వెండి ధరలు కూడా బంగారం బాటలోనే పయణిస్తున్నాయి. సిల్వర్ రేట్లు భారీగా తగ్గాయి. చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 97,530గా ఉండగా.. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 89,400గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 89,400గా ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 97,530గా ఉంది. అటు హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం నగరాల్లో 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 97,530గా ఉండగా.. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 89,400గా ఉంది. బంగారం బాటలోనే వెండి ధరలు భారీగా తగ్గాయి. గత రెండు రోజులుగా సుమారు రూ. 4 వేల మేరకు పెరిగిన వెండి ధర.. నిన్న(గురువారం) రూ. 1000 మేరకు తగ్గింది. ముంబై, ఢిల్లీ, కోల్‌కతా నగరాల్లో కేజీ వెండి ధర రూ. లక్ష ఉండగా.. చెన్నై, హైదరబాద్, కేరళ, విజయవాడ, విశాఖపట్నంలో కిలో వెండి రూ. 1,11,000గా ఉంది.



## లాభాల్లో ట్రేడవుతున్న దేశీయ స్టాక్ మార్కెట్లు

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు శుక్రవారం ఫ్లాట్‌గా ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలో మిశ్రమ సంకేతాల నడుమ మదుపర్లు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. దీంతో ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు ప్రధాన షేర్లలో కొనుగోళ్ల అండతో ప్రస్తుతం లాభాల్లో ట్రేడవుతున్నాయి. ఉదయం 9 గంటల 27 నిముషాల సమయంలో సెన్సెక్స్ 235 పాయింట్ల లాభంతో 81,251 వద్ద ట్రేడవుతుండగా.. నిఫ్టీ 114 పాయింట్ల లాభంతో 24,728 వద్ద ఉన్నాయి. సెన్సెక్స్‌లోని 30 షేర్లలో ఎటర్నల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఐటీసీ, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, బజాజ్ ఫిన్‌సర్వ్, అల్ట్రాటెక్ సిమెంట్, టెక్ మహీంద్రా, నెస్లే ఇండియా, అదానీ పోర్ట్స్, టాటా స్టీల్ లాంటి షేర్లు లాభాల్లో ట్రేడవుతున్నాయి. సన్ ఫార్మా, ఐసీఐసీఐ బ్యాంక్, మహీంద్రా అండ్ మహీంద్రా (ఎంఅండ్ఎం), టైటాన్ షేర్లు నష్టాల్లో కదలాడుతున్నాయి.

## సరికొత్త రికార్డు స్థాయికి బిట్‌కాయిన్ ధర..

బిట్‌కాయిన్ సరికొత్త రికార్డ్ బ్రేక్ చేసింది. జనవరి 2025 తర్వాత మరోసారి ఆల్ టైమ్ గరిష్ట స్థాయికి చేరుకుంది. ఈ క్రమంలో మే 22, 2025న ప్రపంచంలోనే అతిపెద్ద క్రిప్టోకరెన్సీ అయిన బిట్‌కాయిన్ 2 శాతం పెరిగిపోయి సరికొత్త గరిష్టానికి చేరింది. ఈ వారం బిట్‌కాయిన్ సరికొత్త సృష్టించింది. ఈ క్రమంలో బిట్‌కాయిన్ ధర మొదటిసారిగా $110,000 (రూ. 91 లక్షలకు పైగా) స్థాయికి చేరుకుంది. ఆసియా మార్కెట్లలో గురువారం ఉదయం ట్రేడింగ్ సమయంలో బిట్‌కాయిన్ 2.2% వరకు పెరిగి రికార్డ్ స్థాయిని తాకింది. అమెరికాలో స్టేబుల్‌కాయిన్ బిల్లు గురించి అంచనాలు పెరిగిన నేపథ్యంలో ఈ బూమ్ వచ్చింది. ఇది క్రిప్టోకరెన్సీకి కొత్త నియమాలను సృష్టిస్తుందని నమ్ముతున్నారు. ఎక్స్ఛేంజ్‌లో వ్యాపారులు కొనుగోలు చేసిన కాల్ ఆప్షన్‌లలో, అత్యధిక ఓపెన్ ఇంటరెస్ట్ %వి110,000, వి120,000, వి%300,000 స్థాయిలో ఉన్నాయి. ఈ ఎంపికలన్నీ జూన్ 27తో ముగిసిపోతాయి. ఈ క్రమంలో బిట్‌కాయిన్ మరింత పెరుగుతుందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. మైఖేల్ సాయిలర్‌తో అనుబంధించబడిన స్ట్రాటజీ అనే కంపెనీ ఇప్పటివరకు %వి%50 బిలియన్ల (రూ. 4 లక్షల కోట్లకు పైగా) విలువైన బిట్‌కాయిన్‌లను కొనుగోలు చేసింది. ఇది కాకుండా, కన్వర్టిబుల్ బాండ్లు, ప్రిఫర్డ్ స్టాక్స్ వంటి అనేక కొత్త టెక్



కంపెనీలు కూడా వివిధ మార్గాల్లో బిట్‌కాయిన్‌లను సేకరిస్తున్నాయి. కాంటర్ ఫిట్జ్‌గెరాల్డ్ యూనిట్ అయిన టెథర్ హోల్డింగ్స్, సాఫ్ట్‌బ్యాంక్ గ్రూప్ కలిసి ట్వంటీ వన్ క్యాపిటల్ ఇంక్ అనే కొత్త కంపెనీని ఏర్పాటు చేశాయి. ఇవి బిట్‌కాయిన్ ట్రెజరీపై పని చేస్తాయి. దీంతో పాటు, వివేక్ రామస్వామి కంపెనీ స్ట్రైవ్ ఎంటర్‌ప్రైజెస్ కూడా నాస్‌డాక్ అసెట్ ఎంటిటీస్ ఇంక్‌లో జాబితా చేయబడింది. ఈ క్రమంలో జనవరి, ఏప్రిల్ మధ్య జరిగిన బిట్‌కాయిన్ మునుపటి క్షీణతను తాకిందని IG విశ్లేషకుడు టోనీ సైకామోర్ అన్నారు. నిజానికి అది ఒక దిద్దుబాటని, మాంద్యం కాదని అన్నారు. కానీ ఇప్పుడు బిట్‌కాయిన్ $110,000పైన నిలదొక్కుకుంటే, తదుపరి లక్ష్యం $ 125,000 చేరుకుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. బిట్‌కాయిన్ ధరలలో నిరంతర పెరుగుదల స్టేబుల్‌కాయిన్ చట్టంపై అంచనాలు, పెద్ద కంపెనీల నుంచి క్రిప్టో మార్కెట్ ఆసక్తి మరోసారి బుల్లిష్ మోడ్‌లోకి తీసుకొచ్చింది. ఈ క్రమంలో రాబోయే వారాల్లో బిట్‌కాయిన్ ధరలు మరింత పెరుగుతాయని ఆయా వర్గాలు భావిస్తున్నాయి. ఇదే సమయంలో %జ్ష్ట్రవతీవబఎ, ూశీశ్రీఖఱు, ూఱ్‌వఎశీఱఅ, ఋతీఱఋఅశీ% వంటి ఇతర కాయిన్‌లు కూడా పెరుగుదలను నమదు చేశాయి.

## బజాజ్ చేతికి కేటీఎం

### మెజారిటీ వాటాల కొనుగోలుకు ప్రయత్నాలు





రుణాల ఊబిలో కూరుకుపోయి కష్టాలు పడుతున్న ఆస్ట్రియాకు చెందిన బైక్‌ల తయారీ కంపెనీ కేటీఎంలో మెజారిటీ వాటాలు కొనుగోలు చేయాలనుకుంటున్నట్టు బజాజ్ ఆటో ప్రకటించింది. తమ పూర్తి యాజమాన్య సంస్థ బజాజ్ ఆటో ఇంటర్నేషనల్ హోల్డింగ్స్ బీవీ ద్వారా ఈ కొనుగోలు చేయాలనుకుంటున్నట్టు వెల్లడించింది. ఇందుకోసం ఇప్పటికే 80 కోట్ల యూరోల (రూ. 7,765 కోట్లు) రుణ ప్యాకేజి సమకూర్చినట్టు తెలిపింది. అన్ని రకాల అనుమతులు సాధించినట్టయితే కేటీఎంలో ప్రస్తుతం మైనారిటీ వాటాలున్న బజాజ్ మెజారిటీ వాటాలతో ఆ కంపెనీ యజమానిగా మారుతుందని ఆ ప్రకటనలో పేర్కొంది. ఉమ్మడి అభివృద్ధి కార్యక్రమం కింద భారత్ కేంద్రంగా నిర్వహిస్తున్న కేటీఎం వ్యాపారాల్లో వేగం పెంచే కృషిని కొనసాగిస్తామని బజాజ్ తెలిపింది. ఈ కార్యక్రమం కింద ఉభయ సంస్థలు ఉమ్మడిగా బైక్‌ల అభివృద్ధి, తయారీ, విక్రయ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. 80 దేశాలకు ఎగుమతి చేస్తున్నాయి. కేటీఎం రుణ పునర్నిర్మాణానికి, వ్యాపారాల కొనసాగింపునకు తాము సమకూర్చిన నిధులు ఉపయోగపడతాయని కంపెనీ ఆ ప్రకటనలో తెలిపింది. ఆ 80 కోట్ల యూరోల్లో 20 కోట్ల యూరోలు ఇప్పటికే అందించామని, మిగతా సొమ్మును త్వరలో సమకూరుస్తామని కూడా పేర్కొంది. అత్యంత కీలక దశలో నిధులు సమకూర్చడంతో పాటు యాజమాన్య బాధ్యతలు కూడా చేపట్టడం ద్వారా కేటీఎం భవిష్యత్తును నిర్దేశించగల శక్తిగా బజాజ్ నిలుస్తుందని కంపెనీ తెలిపింది.

## త్వరలో ఎన్ఎస్ఇ లిస్టింగ్

నేషనల్ స్టాక్ ఎక్సేంజీ (ఎన్ఎస్ఇ) ఎనిమిదేళ్ల నిరీక్షణ తర్వాత ఎట్టకేలకు పబ్లిక్ ఇష్యూకు రానుంది. సెబీ అనుమతులు లభించే అవకాశం ఉంది. ఎన్ఎస్ఇ లిస్టింగ్ అంశాన్ని స్వయంగా సెబీ ఛైర్మన్ తుహిన్ కాంత పాండే వెల్లడించారు. ఎన్ఎస్ఇ ఐపిఒకు సంబంధించిన అన్ని పెండింగ్ సమస్యలు త్వరలోనే తొలగనున్నాయన్నారు. అయితే ఎప్పటిలోగా ఈ సమస్యలు పరిష్కారమవుతాయనే విషయాన్ని మాత్రం ఆయన వెల్లడించలేదు. రెగ్యులేటరీ ఆందోళన నేపథ్యంలో ఎన్ఎస్ఇ ఐపిఒ ప్రతిపాదన గత ఎనిమిదేళ్లకు పైగా మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ వద్దనే పెండింగ్‌లో ఉంది. సిబ్బందికి ఇచ్చే పరిహారం, క్లియరింగ్ కార్పొరేషన్‌లో యాజమాన్యం, టెక్నాలజీ వంటి అనేక అంశాలపై సెబీ పలు ప్రశ్నలు సంధించింది. దీని కారణంగా ఐపిఒ రాక ఆలస్యం అవుతోంది. ఎన్ఎస్ఈ విలువ సుమారు రూ. 4.7 లక్షల కోట్లుగా ఉంది. దీంతో భారత్‌లోనే 10వ అత్యంత విలువైన ప్రయివేటు కంపెనీగా నిలిచింది.

## నికర ఎఫ్‌డిఐల్లో 96 శాతం పతనం




విదేశీ పెట్టుబడులకు భారత్ ఆశజనకంగా కానరావడం లేదు. దేశ ఆర్థిక వ్యవస్థలో బలహీనతలు డిమాండ్‌ను సన్నగిల్లేలా చేస్తోంది. ఈ నేపథ్యంలోనే గడిచిన ఆర్థిక సంవత్సరం (2024–25)లో నికర విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ఏకంగా 96 శాతం పతనమై 353 మిలియన్ డాలర్లకు పడిపోయాయని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) వెల్లడించింది. విదేశీ కంపెనీల ఇక్కడి పెట్టుబడుల నుంచి భారత కంపెనీలకు చెందిన విదేశాల్లోని పెట్టుబడులను తీసేస్తే.. మిగిలేది నికర ఎఫ్‌డిఐలుగా పరిగణిస్తారు. కరోనా కాలం 2020–21లోనూ ఏకంగా 44 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చాయి. తదుపరి ఏడాది 38.6 బిలియన్లు, 2022–23లో 28 బిలియన్ డాలర్లు, 2023–24లో 10.1 బిలియన్లుగా చివరగా 2024–25లో కేవలం 0.4 బిలియన్లు (353 మిలియన్లు) ఎఫ్‌డిఐలు నమోదయ్యాయి. 2024–25లో స్థూల పెట్టుబడులు 81 బిలియన్లుగా, ఇంతక్రితం ఏడాది 71.3 బిలియన్లుగా, 2022–23లో 71.4 బిలియన్లుగా చోటు చేసుకున్నాయి. అత్యధిక పెట్టుబడులు సింగపూర్, అమెరికా, యుఎఇ, మారిషాస్, నెథర్లాండ్ దేశాల నుంచి అధిక ఎఫ్‌డిఐలు వచ్చాయి. 2024–25లో భారత కంపెనీలు విదేశాల్లో 29.2 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టాయి. ఇంతక్రితం ఏడాది పెట్టుబడులతో పోల్చితే 75 శాతం పెరుగుదల నమోదయ్యింది.



# జాతీయం – అంతర్జాతీయం

## రన్యారావుకు వెడ్డింగ్ గిఫ్ట్ ఇచ్చారు

కన్నడ నటి రన్యారావు గోల్డ్ స్మగ్లింగ్ కేసులో కర్ణాటక హెూం మంత్రి జి. పరమేశ్వరకు చెందిన విద్యాసంస్థలపై ఈడీ దాడులు జరిపిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాలపై కర్నాటక రాష్ట్ర ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. రన్యారావు , మంత్రి పరమేశ్వర సంస్థ మధ్య ఆర్థిక లావాదేవీలపై డీకే మాట్లాడారు. ఆ నటికి మంత్రి పెళ్లికానుక ఇచ్చారని, అందులో తప్పేముందన్నారు. బంగారం అక్రమ రవాణా కేసుకు సంబంధించి శ్రీ సిద్ధార్థ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ వైద్య కళాశాలపై ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) బుధ, గురువారాల్లో దాడులు చేసింది. ఈ కాలేజీకి మంత్రి పరమేశ్వర ఛైర్మన్గా ఉన్నారు. ఈ కేసులో రన్యారావుకు కళాశాలకు మధ్య ఆర్థిక లావాదేవీలు గుర్తించామని, ఈడీ పేర్కొంది. ఈ క్రమం లోనే నేడు హెూం మంత్రి నివాసానికి డీకే శివకుమార్ వెళ్లారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... “ ఇప్పుడే పరమేశ్వరను కలిశాను. మేం ప్రజా జీవితంలో ఉన్నాం. కొన్ని సంస్థలనూ నడుపుతున్నాం. సాధారణంగా మేం ఎంతోమందిని కలుస్తుంటాం. వారు ఏం చేస్తున్నారో ఎలా తెలుస్తుంది.

ఇక వివాహ వేడుకలకు వెళ్లినప్పుడు కూడా డబ్బులు ఇస్తుంటాం. ఇక్కడ నేను చట్టం, ఈడీ సోదాల్లో జోక్యం చేసుకోవడం లేదు. ఏం జరిగిందో వాస్తవం తెలుసుకునేందుకే ఇక్కడకు వచ్చాను. పెళ్లి సమయంలో నటికి గిఫ్ట్గా ఇచ్చానని మంత్రి తెలిపారు. అది సహజమే. అందులో ఎలాంటి



తప్పు లేదు. ” అని డీకే వ్యాఖ్యానించారు. అయితే రన్యారావు నేర చర్యలను ఏ రాజకీయ నేత కూడా సమర్ధించడం లేదని స్పష్టం చేశారు. డీకే వ్యాఖ్యలపై హెూం మంత్రి పరమేశ్వరను సంప్రదించగా, “ ఆ విషయం శివకుమార్నే అడగండి. నేను దర్యాప్తునకు సహకరిస్తా” అని వెల్లడించారు. రన్యారావు స్మగ్లింగ్ కేసులో రాజకీయ నేతల హస్తం ఉందనే అనుమానంతో ఇటీవల జరిగిన ఆమె వివాహానికి హాజరైన వ్యక్తులపై దర్యాప్తు అధికారులు ఆరా తీస్తున్న సంగతి తెలిసిందే

## హార్వర్డ్లో విదేశీ విద్యార్థుల ప్రవేశానికి అనుమతి నిరాకరణ

హార్వర్డ్ యూనివర్శిటీలో విదేశీ విద్యార్థులను చేర్చుకునే అనుమతిని ట్రంప్ యంత్రాంగం రద్దు చేసింది. యూనివర్శిటీపై కొనసాగుతున్న దర్యాప్తులో భాగంగా ఈ చర్యలు చేపట్టినట్లు డిపార్ట్మెంట్ ఆఫ్ హెూమ్లాండ్ సెక్యూరిటీ కార్యదర్శి క్రిస్టీ నొయెమ్ పేర్కొన్నారు. హార్వర్డ్ యూనివర్శిటీకి గురువారం పంపిన లేఖలో ఆమె పేర్కొన్నారు. వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభయ్యే ముందు హార్వర్డ్ స్టూడెంట్ అండ్ ఎక్స్చేంజ్ విజిటర్ ప్రోగ్రామ్ సర్టిఫికేషన్( విదేశీ విద్యార్థులకు అనుమతి) తిరిగి పొందే అవకాశాన్ని కోరుకుంటే.. వారు 72 గంటల్లోపు అవసరమైన సమాచారాన్ని అందించాల్సి వుంటుందని లేఖలో పేర్కొన్నారు. ప్రస్తుతం ఆ యూనివర్శిటీలో చదువుతున్న విదేశీ విద్యార్థులు ఇతర క్యాంపస్లకు బదిలీ కావాల్సి వుంటుంది లేదా చట్టపరమైన హెూదాను కోల్పోతారని తెలిపింది. ఈ చర్య హార్వర్డ్ను హింస, యూదు వ్యతిరేకతకు బాధ్యులుగా చేస్తుంది. విదేశీ విద్యార్థులను యూనివర్శిటీలో చేర్చుకోవడం హక్కు కాదు, ప్రత్యేక హక్కు అని ఆమె ఎక్స్లో పేర్కొన్నారు. విదేశీ విద్యార్థుల నుండి వసూలు చేస్తున్న అధిక ట్యూషన్ ఫీజులు యూనివర్శిటీ



బిలియన్ డాలర్ల నిధిని నింపడానికి సహాయపడుతోందని అన్నారు. యూనివర్శిటీ సమాచారం ప్రకారం.. 2024-25 విద్యా సంవత్సరంలో హార్వర్డ్లో సుమారు 6,800 మంది విదేశీ విద్యార్థులను చేర్చుకోగా, యూనివర్శిటీ మొత్తం నమోదులో ఇది 27శాతం. ప్రతి ఏడాది 500 నుండి 800 మంది భారతీయ విద్యార్థులు మరియు స్కాలర్లు హార్వర్డ్లో చదువుతున్నారని యూనివర్శిటీ అధికారిక వెబ్సైట్ పేర్కొంది. ప్రస్తుతం భారతదేశం నుండి 788 మంది విద్యార్థులు హార్వర్డ్ యూనివర్శిటీలో చేరారు.

## సల్మాన్ నివాసంలోకి చొరబాట్లు..

ప్రముఖ బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్ ఇంటి వద్ద వరుసగా రెండు రోజులుగా జరుగుతున్న పరిణామాలు భద్రతా సిబ్బందికి కలవరం కల్గించాయి. మంగళవారం తరువాత బుధవారం అనుమానాస్పద స్థితిలో ఆగంతకులు బంగళాలోనికి వెళ్లేందుకు యత్నించారు. అక్కడున్న సెక్యూరిటీ గార్డులను బెదిరించారు. ఈ క్రమంలో ఇప్పటికే ఇద్దరిని అరెస్టు చేశారు. చిరకాలంగా కృష్ణ జింకల వేట ఉదంతంలో సల్మాన్కు చావు బెదిరింపులు అనేకం వస్తున్నాయి.



ఈ క్రమంలోనే ఇప్పుడు నివాసంలోకి కొందరు చొరబడటం మరింత ఆందోళనకు దారితీసింది. ఇక్కడి బాంద్రా ప్రాంతంలో సల్మాన్ బిల్డింగ్ ఉంది. అరెస్టు అయిన వారిలో ఒక యువకుడు ఓ యువతి ఉన్నారని బంద్రా పోలీసులు తెలిపారు. వీరిపై కేసులు నమోదు చేసి , విచారిస్తున్నట్లు చెప్పారు. బాంద్రా వెస్ట్లోని గెలాక్సీ అపార్ట్మెంట్ వద్ద ఇప్పుడు భద్రతను మరింతగా పెంచారు. అరెస్టు అయిన 23 సంవత్సరాల జితేంద్ర కుమార్ సింగ్ మంగళవారం ఈ నివాసంలోకి ప్రవేశించారు. అంతకు ముందు చాలా సేపటి వరకూ ఆయన నివాసం వద్ద తచ్చాడారు. తరువాత భద్రతా సిబ్బంది కన్నుగప్పి లోపలికి చేరాడని వెల్లడైంది. ఈ సమయంలో హీరో లోపల ఉన్నారా? లేదా అనేది తెలియలేదు. ఇంటిలోపలికి చేరుకున్న ఈ వ్యక్తిని పోలీసులు బయటకు వెళ్లాలని గదమాయించడంతో తన చేతిలోని సెల్ఫోన్ తీసి నేలకు విసిరికొట్టాడు. ఈ వ్యక్తి చత్తీస్గఢ్కు చెందిన వాడుగా తెలిసింది. కాగా బుధవారం ఉదయం ఓ మహిళ నివాసంలోకి చేరుకుంది. ముందుగా అపార్ట్మెంట్లోపలికి చేరుకుని , తరువాత సల్మాన్ ఫ్లాట్లోనికి వెళ్లింది.

ఇంటరాగేషన్ దశలో ఇద్దరు కూడా తాము సల్మాన్ ఫ్యాన్స్మని, ఆయనను కలిసేందుకు వచ్చామని తెలిపారు. అయితే పలు ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వలేకపోవడంతో వీరిని అదుపులోకి తీసుకున్నారు.

## తీవ్రవాదంపై పోరులో బాసటగా వుంటాం



ఉగ్రవాదంపై అంతర్జాతీయంగా చేసే పోరాటంలో భారత్కు తమ పూర్తి మద్దతు వుంటుందని యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ) గురువారం పునరుద్ఘాటించింది. ఉగ్రవాదమనేది అంతర్జాతీయ ముప్పు అని మానవాళికి ఒక రుగ్మత వంటిదని వ్యాఖ్యానించింది. ఆపరేషన్ సిందూర్, పాక్ ప్రేరేపిత ఉగ్రవాదం గురించి ప్రపంచ దేశాలకు తెలియజెప్పేందుకు శివసేన ఎంపి శ్రీకాంత్ షిండే నేతృత్వంలో వచ్చిన భారత అఖిలపక్ష ప్రతినిధి బృందంతో సమావేశం అనంతరం ఫెడరల్ నేషనల్ కౌన్సిల్కి చెందిన రక్షణ, హెూం, విదేశాంగ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ అలీ రషీద్ అల్ నౌమి ఈ వ్యాఖ్యలు చేశారు. తీవ్రవాదం కేవలం ఒక దేశానికి లేదా ప్రాంతానికి చెందిన ముప్పు కాదు, ఇది అంతర్జాతీయ ముప్పు. ఈ విషయమైన అంతర్జాతీయ సమాజమంతా ఏకతాటిపైకి రావాలని మేం విశ్వసిస్తున్నాం. మానవాళికి మరింత మెరుగైన భవితవ్యాన్ని కల్పించేందుకు అవసరమైన ప్రణాళికలు, వ్యూహాలను రూపొందించడంలో కసరత్తు చేయడానికి పార్లమెంట్ సభ్యులు కలిసికట్టుగా ముందుకు రావాలి.” అని అల్ నౌమి కోరారు.

భారత ప్రజల భద్రత విషయంలో రాజీపడేది లేదని, భారత్ తమకు వ్యూహాత్మక భాగస్వామి అని చెప్పారు. యుఎఇ బృందంతో తమ సమావేశం, చర్చలు విజయవంతంగా జరిగాయని, భారత్పై దాడిని ఖండించిన మొదటి దేశం యుఎఇ అని షిండే తెలిపారు.

## గీత దాటుతున్న ఇడి తప్పుపట్టిన సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ : తమిళనాడు ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే మద్యం రిటైలర్ టాస్మాక్పై ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఇటీవల సోదాలు జరిపారు. దీనిపై సుప్రీం కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈడీ అన్ని హద్దులు దాటుతోందని ఆక్షేపించింది. సమాఖ్య పాలన భావనను ఈడీ ఉల్లంఘిస్తోందన్న ధర్మాసనం , టాస్మాక్పై జరుగుతున్న మనీలాండరింగ్ దర్యాప్తుపై స్టే విధించింది. టాస్మాక్లో రూ.1000 కోట్ల మేర అవకతవకలు జరిగాయని ఆరోపించిన ఈడీ ఈ ఏడాది మార్చి లో ఆ సంస్థ ప్రధాన కార్యాలయంలో సోదాలు జ రిపింది. మే నెల ఆరంభంలో టాస్మాక్ అధికారుల ఇళ్లల్లోనూ తనిఖీలు చేసింది. ఈ అవకతవకలకు సంబంధించి రాష్ట్ర పోలీసులు , అవినీతి నిరోధక శాఖ నమోదు చేసిన కేసుల ఆధారంగాఈడీ మనీలాండరింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిం ది. దీనిపై తమిళనాడు సర్కారు హైకోర్టుకు వెళ్లింది. ప్రభుత్వ అనుమతి లేకుండా ఈడీ సోదాలు జ రుపుతోందని , విచారణ పేరిట టాస్మాక్ అ ధికారులను హింసిస్తోందని ఆరోపించిం ది. ఈ పిటిషన్ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేస్తూ , ఈడీ దర్యాప్తునకు అంగీకరించింది.న దీం తో తమిళనాడు ప్రభుత్వం , టాస్మాక్ సుప్రీం కోర్టును ఆశ్రయించాయి. దీనిపై తాజాగా విచారణ జరిపిన అత్యున్నత న్యా యస్థానం ఈడీ తీరును తప్పు పట్టింది. సోదాల పేరుతో హ ద్దులు దాటుతున్నారని ఆ గ్రహించింది. ఈ పిటిషన్పై సమాధానం ఇ వ్వాలం టూ దర్యాప్తు సం స్థకు నోటీసులు జారీ చేసింది. సు ప్రీం ఉత్తర్వులపై డీఎం కే హర్షం వ్యక్తం చేసింది. తమిళనాడు ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీసేందుకు బీజేపీ చేస్తున్న కుట్రలకు ఇది చెంపపెట్టు లాంటిదని దుయ్యబట్టింది.

## వక్ఫ్పై మధ్యంతర ఉత్తర్వుల పట్ల తీర్పు రిజర్వ్


వక్ఫ్ (సవరణ) చట్టాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు గురువారం కూడా విచారించింది. పిటిషన్లతో పాటు కేంద్రం వాదనలు విన్న సర్వోన్నత న్యాయస్థానం మూడు కీలక అంశాల పట్ల మధ్యంతర ఉత్తర్వులపై తీర్పు రిజర్వ్ చేసింది. వక్ఫ్ చట్టాన్ని వ్యతిరేకిస్తున్న పిటిషనర్ల తరపున వాదిస్తున్న సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, రాజీవ్ ధావన్, అభిషేక్ మను సింఘ్వీల వాదనలను సీజేఐ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసితో కూడిన ధర్మాసనం దాదాపు మూడు రోజుల పాటు వాదనలు విని తీర్పును రిజర్వ్ చేసింది. కేంద్రం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. వక్ఫ్చట్టం లౌకికవాదంతో ముడిపడి ఉందని.. పార్లమెంట్ ఆమోదించిన ఏదైనా చట్టం రాజ్యాంగబద్ధంగా భావించబడుతున్నందున.. దాన్ని నిలిపివేయ లేమంటూ కేంద్రం స్పష్టం చేసింది. పిటిషనర్ల తరపున హాజరైన కపిల్సిబల్ వాదనలు వినిపిస్తూ రాజ్యాంగ సూత్రాలను విస్మరించారన్నారు. చట్టం న్యాయ వ్యవస్థేతర ప్రక్రియ ద్వారా వక్ఫ్ ఆస్తులను స్వాధీనం చేసుకునేం దుకు ఓ మార్గమన్నారు. పిటిషనర్లు మూడు కీలక అంశాలపై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. వక్ఫ్ బై కోర్ట్స్, వక్ఫ్ బై యూజర్, వక్ఫ్ బై డీడ్గా ప్రకటించిన ఆస్తులను డీనోటిఫై చేసే అధికారం ఈ మూడు అంశాలలో ఒకటి. రాష్ట్ర వక్ఫ్ బోర్డులు, కేంద్ర వక్ఫ్ కౌన్సిల్ కూర్పునకు సంబంధించినది రెండో అంశం. ఎక్స్ అఫిషియో సభ్యులు తప్ప మిగిలిన సభ్యులందరూ ముస్లింలే ఉండాలన్నది పిటిషనర్ల వాదన. ఇక మూడవది.. వక్ఫ్ ఆస్తా లేక ప్రభుత్వ ఆస్తా అన్న విషయాన్ని నిర్ధారించడానికి కలెక్టర్ విచారణ చేపట్టిన తరువాత ఆ ఆస్తిని వక్ఫ్ ఆస్తిగా పరిగణించరాదన్న నిబంధనను పిటిషనర్లు వ్యతిరేకిస్తున్నారు.

## గాజాపై ఇజ్రాయిల్ నేత అనుచిత వ్యాఖ్యలు

గాజాకు సాయం నిలిపివేయడంతో సుమారు 14,000కు పైగా చిన్నారులు మృత్యుముఖాన ఉన్నారని ఐరాస ఇటీవల ప్రకటించింది. వెల్లడించిన సంగతి తెలిసిందే. పోషకాహారం లోపంతో బాధపడుతున్న తల్లులు, చిన్నారులకు మరింత సాయాన్ని అనుమతించేలా



ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహూపై ఒత్తిడి తీసుకురావాలని ఐరాస సహా ప్రపంచ దేశాలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే పచ్చిమితవాద ఇజ్రాయిల్ నేత మోషే ఫైగ్లిన్ గాజాపై తన ఆగ్రహాన్ని వెళ్లగక్కారు. గాజాలో ప్రతి బిడ్డ మాకు శత్రువేనని బుధవారం వ్యాఖ్యానించారు. ” మా శత్రువు హమాస్, దాని మిలటరీ వింగ్ మాత్రమే కాదు. గాజాలోని ప్రతి బిడ్డా, ప్రతి శిశువు మాకు శత్రువే. ఆ నగరాన్ని మేం ఆక్రమించుకుని, అక్కడ స్థిరపడాలి. అక్కడ ఒక్క బిడ్డకూడా మిగలడు. ఇంతకంటే గొప్ప విజయం మరొకటి లేదు” అని అన్నారు. ఇజ్రాయిల్ ఒక హాబీగా శిశువులను చంపుతోందని ఐడిఎఫ్ డిప్యూటీ చీఫ్ ఆఫ్ స్టాఫ్, కొత్త రాజకీయ పార్టీ ది డెమోక్రాట్స్ అధ్యక్షుడు యైర్ గోలన్ ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఆయన ప్రకటన అనంతరం ఫైగ్లిన్ వ్యాఖ్యలు వచ్చాయి. ఇటీవల మీడియా సమావేశంలో నెతన్యాహూ చర్యలపై గోలన్ తీవ్రంగా విమర్శలు గుప్పించారు. మనం తిరిగి వివేకవంతమైన దేశంగా వ్యవహరించకపోతే, దక్షిణాఫ్రికా మాదిరిగా ఇజ్రాయిల్ ఒక నిరంకుశ రాజ్యాంగా మారే అవకాశం ఉందని అన్నారు. వివేకవంతమైన దేశం సాధారణ పౌరులపై పోరాడదు. శిశువులను హాబీగా చంపదు. దేశం నుండి ప్రజలను ప్రజలను వెళ్లగొట్టదు. సంక్షోభ సమయంలో ప్రస్తుత నాయకత్వం దేశాన్ని నైతికత, సమర్థవంతంగా నడిపించకుండా, ప్రతీకారధోరణితో నిండిపోయింది. ఇది మన ఉనికికే ప్రమాదం కలిగిస్తుందని అన్నారు.



## కోవిడ్ నుంచి కోలుకున్నా: శిల్పా శిరోద్కర్

కోవిడ్19 నుంచి కోలుకున్నానని, ఇప్పుడు బాగున్నానని నటి శిల్పా శిరోద్కర్ గురువారం తెలిపింది. 51ఏళ్లున్న ఆమె ఈ మేరకు ఇన్స్టాగ్రామ్లో పోస్ట్ పెట్టింది. ‘చివరికి కోలుకున్నా, ఇప్పుడు బాగున్నా, మీరు కనబరిచిన ప్రేమకు థ్యాంక్స్, గురువారం ఆనందంగా ఉంది’ అంటూ బాంద్రావోర్లీ సీ లింక్లో కారు నుంచి ఓ ఫోటో కూడా పెట్టింది. 1990 దశకంలో ఆమె నటించిన ‘బేవఫా సనం’, ఖుదా గవాహ్’, గోపీ కిషన్’ వంటి సినిమాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఇటీవల ‘బిగ్ బాస్ 18’ కూడా పాల్గొంది. మాస్క్లు ధరించమని, సురక్షితంగా ఉండమని ఆమె తన ఫాలోయర్లని కోరింది. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు కోవిడ్ కారణంగా ఇద్దరు మరణించారని మహారాష్ట్ర వెల్లడించింది. కాగా కోవిడ్ భయాందోళనలు దేశంలో రోజురోజుకు పెరుగుతున్నాయి.

## జమ్మూలో.. విస్తృతంగా సోదాలు

పహల్గాం ఉగ్రదాడితో జాతీయ భద్రతపై భారత్ ప్రభుత్వం అప్రమత్తమైన విషయం తెలిసిందే. దీంతో దేశంలోని పలు రాష్ట్రాల్లో ఎన్ఐఏ విస్తృతంగా సోదాలు నిర్వహిస్తుంది. తీవ్రవాద కార్యకలాపాల కట్టడి లక్ష్యంగా ఆయా ప్రాంతాల్లో పాక్ కేంద్రంగా పనిచేస్తున్న ఉగ్రమూకల ఏజెంట్లను ఇప్పటికే అధికారులు అరెస్ట్ చేశారు. యూట్యూబర్ జ్యోతి మల్హోత్రతోపాటు దేశవ్యాప్తంగా ఏపీ, పంజాబ్, మహారాష్ట్ర, ఢిల్లీల్లో పలువురిని పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఇవాళ జమ్ముకశ్మీర్లోని పూంచ్ జిల్లా పరిధిలోని పలు ప్రాంతాల్లో ఏకకాలంలో స్టేట్ ఇన్విస్ట్ గేషన్ ఏజెన్సీ (%ూ×ూ%) దాడులు చేపట్టింది. ఉగ్రవాదులతో సత్సంబంధాలున్న ఓ వ్యక్తి ఇంట్లో సోదాలు చేసి కీలక ఆధారాలు సేకరించింది. ఈనెల 17కూడా ఏకకాలంలో జమ్మూలోని 11కీలక ప్రాంతాల్లో %ూ×ూ% దాడులను నిర్వహించి..పలువురిని అరెస్ట్ చేసింది. భారత్లో అక్రమంగా ఉంటూ పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రసంస్థలకు సమాచారం చేరవేస్తున్నారని అధికారులు తెలిపారు.

## వాషింగ్టన్లో ఇజ్రాయెల్ సిబ్బంది హతం

అమెరికా రాజధాని వాషింగ్టన్లె ఇజ్రాయెల్ ఎంబసీ సిబ్బందికి చెందిన ఇద్దరి హత్య జరిగింది. ఇక్కడి జూయిష్ మ్యూజియంకకు సమీపంలోనే ఈ కాల్పుల ఘటనలో వారు చనిపోయారు. గాజాలో ఇజ్రాయెల్ సేనల స్వైరవిహారం దశలో ఇప్పుడు ఇజ్రాయెల్ ఎంబసీ సిబ్బంది హత్య జరగడం , అదీ అమెరికాలో పరిణామం చోటుచేసుకోవడం కలకలం రేకెత్తించింది. బుధవారం సిబ్బంది వారు ఇద్దరు మ్యూజియంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని వెళ్లుతున్న దశలోనేవారిపై కాల్పులు జరిగాయి, కాల్పులకు దిగిన వ్యక్తి పాలస్తీనియా అనుకూల నినాదాలకు దిగాడని పోలీసులు తెలిపారు. పాలస్తీనియాకు స్వేచ్ఛ దక్కాలి అని నినదించారు. ఘటనపై ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి గిడియన్ సార్ స్పందించారు. దాడికి దిగిన వ్యక్తిని భద్రతా సిబ్బంది అదుపులోకి తీసుకుంది, విచారణ చేపట్టారు. ఈ వ్యక్తిని 30 సంవత్సరాల ఎలియస్ రోడ్రిగ్యూగా గుర్తించారు. చికాగో నివాసి అని వెల్లడైంది. కాల్పులకు ముందు ఈ వ్యక్తి మ్యూజియం వెలుపలనే ఉండి , ఇజ్రాయెలీల కోసం కాపు కాసినట్లు వెల్లడైంది. యూధుల హత్య దారుణ విషయం అని, ఇక ఇటువంటి హత్యకాండ ఆగిపోవాలని అమెరికా అధ్యక్షుటు ట్రంప్ సందేశం వెలువరించారు. వాషింగ్టన్లోనే ఈ కాల్పుల ఘటన జరగడం, మిత్ర అత్యంత సన్నిహిత దేశం ఇజ్రాయెల్ దౌత్య సిబ్బంది బలి కావడం అమెరికా ఉన్నతాధికారుల్లో కలవరానికి దారితీసింది.

## భారత్కు అండగా ఉంటాం: జపాన్

ఎంపి సంజయ్ కుమార్ ఝా నేతృత్వంలోని అఖిలపక్ష ప్రతినిధి బృందం గురువారం జపాన్ రాజధాని టోక్యో చేరుకుంది. ఆపరేషన్ సిందూర్ తర్వాత ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న పోరాటానికి ప్రపంచవ్యాప్త మద్దతు కోరుతూ ఒక బృందం విదేశాలకు వెళ్లిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఆదేశ విదేశాంగ మంత్రితో అఖిలపక్ష ప్రతినిధి బృందం భేటీ అయింది. టోక్యోలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశాల సందర్భంగా భారత్-జపాన్ బలమైన భాగస్వామ్యాన్ని, ఉగ్రవాదంపై ఉమ్మడి పోరాటాన్ని పునరుద్ఘాటించాయి. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్న భారత్ ప్రభుత్వానికి తమ మద్దతు ఉంటుందని ఆదేశ విదేశంగా మంత్రి చెప్పారు. ఉగ్రవాద చర్యలను అంతమొదించడానికి తమ సహాయ సహకారాలు ఇండియాకు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అంతకు ముందు టోక్యోలోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి వద్ద ఎంపీల బృందం పూలమాలతో నివాళ్లుర్పించారు.

## ఐఈడి పేలి డిఆర్జి జవాను మృతి

నక్సలైట్లు ఏర్పాటుచేసిన మందుపాతర (ఐఈడి) పేలడంతో ఛత్తీస్గఢ్లోని నారాయణ్పూర్ జిల్లాకు చెందిన జిల్లా రిజర్వ్ గార్డ్(డిఆర్జి) చనిపోయాడని అధికారులు తెలిపారు. అభుజ్మడ్ ప్రాంతంలోని దట్టమైన అడవుల్లో ఈ ఘటన బుధవారం సాయంత్రం జరిగిది. భద్రతా సిబ్బంది మావోయిస్టులపై పెద్ద ఎత్తున ఎదురు కాల్పులు జరిపి తిరిగి వస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ఎదురుకాల్పుల్లో సిపిఐ(ఎం) ప్రధాన కార్యదర్శి నంబల కేశవ్ రావు అలియాస్ బసవరాజు(70) సహా 27 మంది నక్సలైట్లు చనిపోయారు. నారాయణ్పూర్, బీజాపూర్ జిల్లాల సరిహద్దులోని అడవుల్లో ఈ ఎన్కౌంటర్ జరిగింది. కాగా భద్రతా సిబ్బంది తిరిగి వస్తున్నప్పుడు బీజాపూర్ డిఆర్జికి చెందిన రమేశ్ హేమ్లా అనే జవాను ఐఈడిపై కాలుపెట్టడంతో అది పేలి అక్కడికక్కడే చనిపోయాడని పోలీస్ అధికారి తెలిపారు. ఖోత్లురం కొర్రమ్ అనే మరో డిఆర్జి సభ్యుడు కూడా బుధవారం జరిగిన ఎన్కౌంటర్లో మరణించాడు. గురువారం మధ్యాహ్నం 12 గంటలకు నారాయణపూర్లోని పోలీస్ లైన్స్లో మరణించిన ఇద్దరు జవాన్లకు పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించాక, వారి మృత దేహాలను వారి స్వస్థలాలకు పంపుతామని పోలీస్ అధికారి వివరించారు.

# చక్కని ఆరోగ్యం

## పంటి నొప్పితో ఇబ్బందిగా ఉందా..?



పంటి నొప్పి అనేది మామూలు సమస్య అనిపించవచ్చు. కానీ అది కలిగించే ఇబ్బంది మాత్రం చాలా ఎక్కువగా ఉంటుంది. ఒకసారి నొప్పి మొదలైతే తినడం, మాట్లాడడం, నిద్రపోవడం అన్నీ కష్టమవుతాయి. ఈ సమయంలో తీసుకునే ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం. ఎందుకంటే కొన్ని పదార్థాలు పంటి నొప్పిని పెంచే ప్రమాదం కలిగి ఉంటాయి. మీ దంతాలలో నొప్పి ఉంటే.. ముందుగా తీపి పదార్థాల నుండి దూరంగా ఉండటం అవసరం. చాక్లెట్లు, స్వీట్లు, బిస్కెట్లు వంటి వాటిలో ఉండే చక్కెరలు బ్యాక్టీరియా పెరగడానికి కారణమవుతాయి. ఇవి పళ్ళపై దాడి చేసి క్యావిటీ ఏర్పడేలా చేస్తాయి.

దీంతో నొప్పి ఇంకా ఎక్కువవుతుంది. ముఖ్యంగా నిద్రకు ముందు ఈ పదార్థాలు తీసుకోకపోవడం మంచిది. ఐస్ వాటర్, సోడా, కోల్డ్ డ్రింక్స్, ఐస్ క్రీమ్ లాంటివి తాగడం వల్ల మీ పళ్ళలోని నరాలపై దెబ్బ పడుతుంది. ఇది కొన్ని సందర్భాలలో తీవ్రమైన నొప్పికి దారి తీస్తుంది. ముఖ్యంగా టూత్ సెన్సిటివిటీ ఉన్నవారు చల్లటి పదార్థాలను పూర్తిగా వదిలేయాలి. నారింజ, మామిడిపండు, ద్రాక్ష వంటి పుల్లటి పండ్లు ఆమ్లపదార్థాలతో నిండి ఉంటాయి. ఇవి పళ్ళ ఉపరితలాన్ని నెమ్మదిగా దెబ్బతీయడమే కాకుండా నొప్పిని పెంచే అవకాశమూ ఉంది. అందువల్ల పంటి సమస్యలు ఉన్నవారు ఈ రకమైన పండ్లను తినకుండా ఉండాలి. పళ్ళలో నొప్పి ఉన్నప్పుడు గట్టి పదార్థాలను నమలడం వల్ల నొప్పి మరింత తీవ్రమవుతుంది. క్యారెట్, బీట్ రూట్ వంటి కూరగాయలు, అలాగే చికెన్ లేదా మటన్ ముక్కలను నమలడం వల్ల పళ్ళకు ఒత్తిడి పెరుగుతుంది. ఇది నొప్పిని మించిపోయేలా చేస్తుంది. వీటిని మెత్తగా వండుకుని, ముద్దలా చేసుకుని తినడం మంచిది.

పంటి నొప్పిని తగ్గించుకోవాలంటే మీ బ్రషింగ్ పద్ధతిలోనూ మార్పులు చేయాలి. గట్టిగా బ్రష్ చేయడం వల్ల పళ్ళు మరింత సున్నితంగా మారతాయి. అందుకే సాఫ్ట్ బ్రిస్టల్ బ్రష్ ఉపయోగించాలి. అలాగే వేడి, చల్లటి పదార్థాలను కలిపి తినకూడదు. గోరువెచ్చటి పదార్థాలు మాత్రమే తీసుకోవడం వల్ల ఉపశమనం కలుగుతుంది. పంటి నొప్పి అనేది చిన్న సమస్యగా కనిపించినా సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే అది పెద్ద ఇబ్బంది కావచ్చు. తీపి పదార్థాలు, చల్లటి పానీయాలు, పుల్లటి పండ్లు, గట్టి ఆహార పదార్థాల్ని పూర్తిగా మానేయడం ద్వారా నొప్పిని నియంత్రించుకోవచ్చు. అలాగే రోజువారీ ఆహారపు అలవాట్లలో మార్పులు చేసి శుభ్రత పాటించడం వల్ల మీరు ఈ సమస్యను త్వరగా అదుపులోకి తీసుకురాగలరు.

## ఇది మామూలు పండు కాదు..



ఆరోగ్యం కోసం మనం ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటాం. అలాంటి వాటిలో భాగంగా ప్రతి రోజూ ఉదయం అల్పాహారంలో ఒక గిన్నె దానిమ్మ గింజలు చేర్చుకోవడం ఎన్నో అద్భుత ప్రయోజనాలను అందిస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. సుమారు 170 గ్రాముల ఒక గిన్నె దానిమ్మ గింజల్లో 145 కేలరీలు, 33 గ్రాముల కార్బోహైడ్రేట్లు, 24 గ్రాముల చక్కెరలు, 7 గ్రాముల డైటరీ ఫైబర్, 3 గ్రాముల ప్రోటీన్, 1 గ్రాము కొవ్వు ఉంటాయి. అంతేకాకుండా, ఇది విటమిన్ సి రోజువారీ అవసరంలో 30%, విటమిన్ కె లో 36%, ఫోలేట్ (బి9) లో 15% అందిస్తుంది. దానిమ్మ గింజలు (ఆరిల్స్) పోషకాలకు నిలయం. శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఇందులో పుష్కలంగా ఉంటాయి. ఈ యాంటీఆక్సిడెంట్లు మంటను తగ్గించడంలో, కణాలను దెబ్బతినకుండా కాపాడటంలో, వృద్ధాప్య ప్రక్రియను నెమ్మది చేయడంలో సహాయపడతాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ప్రతిరోజూ ఒక గిన్నె దానిమ్మ తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడం, రక్త ప్రవాహాన్ని మెరుగుపరచడం, రక్తపోటును తగ్గించడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్ ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం, అధిక రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్, ఆక్సీకరణ ఒత్తిడి, హైపర్‌గ్లైసీమియా వంటి వివిధ వ్యాధుల ప్రమాద కారకాలను నివారించడంలో లేదా చికిత్స చేయడంలో దానిమ్మ సహాయపడుతుంది. శక్తినిస్తుంది: దానిమ్మలో సహజసిద్ధమైన ఫ్రక్టోజ్, గ్లూకోజ్ ఉంటాయి, ఇవి ప్రాసెస్ చేసిన చక్కెరల వల్ల కలిగే "క్రాష్" లేకుండా తక్షణ శక్తిని అందిస్తాయి. అలాగే, హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచి, కణాలకు ఆక్సిజన్ ప్రవాహాన్ని మెరుగుపరుస్తుంది, అలసట లేదా రక్తహీనత ఉన్నవారికి ఇది చాలా సహాయపడుతుంది. చర్మ సౌందర్యం: విటమిన్ సి పుష్కలంగా ఉండటం వల్ల చర్మాన్ని కాంతివంతం చేసి, కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతుంది. దానిలోని శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ముడతలు, సన్నని గీతలు, చర్మం వదులుగా మారడానికి కారణమయ్యే ఫ్రీ రాడికల్స్‌ను ఎదుర్కొంటాయి. అధిక నీటి శాతం చర్మాన్ని తేమగా, మృదువుగా, నిండుగా ఉంచుతుంది. యూవీ కిరణాల వల్ల కలిగే చర్మ నష్టాన్ని కూడా యాంటీఆక్సిడెంట్లు సరిచేసి, పిగ్మెంటేషన్ లేదా టానింగ్‌ను తగ్గిస్తాయి. యాంటీ-ఇన్ఫ్లమేటరీ గుణాలు: పునికలాజిన్స్, ఆంథోసైనిన్స్ వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు కణాల స్థాయిలో మంటను తగ్గించడంలో సహాయపడతాయి. దానిమ్మను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల గుండె జబ్బులు, మధుమేహం, కీళ్లనొప్పులతో సంబంధం ఉన్న దీర్ఘకాలిక మంట తగ్గవచ్చు. గుండె ఆరోగ్యానికి మేలు:దానిమ్మలోని పాలిఫెనాల్స్, ఫ్లేవనాయిడ్లు చెడు కొలెస్ట్రాల్ ఆక్సీకరణను తగ్గించడంలో సహాయపడతాయి. ఇది రక్తనాళాలను సరళంగా ఉంచి, రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది, అడ్డుపడకుండా నిరోధిస్తుంది. నిపుణుల ప్రకారం, దానిమ్మను రోజూ తీసుకోవడం వల్ల సిస్టోలిక్ రక్తపోటు తగ్గుతుంది, ముఖ్యంగా హైపర్‌టెన్షన్ ఉన్నవారిలో రక్తనాళాల గోడలను విశ్రాంతి చేసి, గుండెపై ఒత్తిడిని తగ్గిస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిల నియంత్రణ:తీపిగా ఉన్నప్పటికీ, దానిమ్మ తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్‌ను కలిగి ఉంటుంది. పూర్తిగా తిన్నప్పుడు ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తుంది ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించే వారికి కూడా అనుకూలంగా ఉంటుంది. జీర్ణక్రియకు సహాయపడుతుంది: దానిమ్మ గింజల్లో కరిగే ఫైబర్ ఉంటుంది, ఇది క్రమం తప్పకుండా మలవిసర్జనకు సహాయపడుతుంది, మలబద్ధకాన్ని నివారిస్తుంది మంచి గట్ బ్యాక్టీరియాకు పోషణను అందిస్తుంది. దానిమ్మలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ సమ్మేళనాలు, ముఖ్యంగా పునికలాజిన్స్, ప్రేగులలోని మంటను తగ్గిస్తాయి. ఇది కాలేయం, పిత్తాశయం పనితీరుకు కూడా సహాయపడుతుంది.

క్యాన్సర్ నిరోధక గుణాలు: నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్ ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం, దానిమ్మ పండు నుండి లభించే పాలిఫెనాల్స్ క్యాన్సర్‌ను నివారించే చికిత్స చేసే ప్రభావాలను కలిగి ఉన్నాయని అనేక జంతు నమూనాలలో అధ్యయనం చేయబడింది. యాంటీఆక్సిడెంట్లు, పునికలాగిన్స్, ఎలాజిక్ యాసిడ్ వంటివి దానిమ్మలో పుష్కలంగా ఉంటాయి.

## షుగర్ కంట్రోల్ కావాలంటే..!



డయాబెటిస్ ఒక దీర్ఘకాలిక వ్యాధి. ఒక్కసారి వచ్చిందంటే బాధితులు జీవితాంతం చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుకునే ప్రయత్నాలు చేయాలి. ప్రస్తుత కాలంలో డయాబెటిస్ అనేది అతి పెద్ద ముప్పుగా మారింది. డయాబెటిస్ కేసులు భారీగా పెరుగుతున్నాయి. చిన్నా పెద్దా తేడా లేకుండా చాలామంది ఈ షుగర్ వ్యాధితో బాధపడుతున్నారు. కానీ, జీవన శైలి మార్పులు, చిన్నపాటి ఆహారపు అలవాట్లు పాటిస్తే డయాబెటిస్ బారిన పడకుండా ఉంటారని వైద్యులు సూచిస్తున్నారు. మధుమేహం ఉన్నవారు తమ ఆహారం, పానీయాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. చాలా మంది వైద్యులు సూచించిన మందులు తీసుకోవాలని తెలిసినప్పటికీ, పండుగలు వేడుకల పేరుతో తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తుంటారు.. మధుమేహం ఉన్నవారికి మందులు, ఆహారం కాకుండా నడక ఉత్తమ ఔషధంగా వైద్యులు చెబుతున్నారు. షుగర్ బాధితులు ప్రతిరోజు ఉదయం, సాయంత్రం నడిస్తే మీ చక్కెర స్థాయి ఎప్పటికీ పెరగదు. ప్రతిరోజూ కొంచెం నడవడం అలవాటు చేసుకోవడం మీ ఆరోగ్యానికి చాలా మంచిది. ముఖ్యంగా కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి దీనికంటే మంచి ఔషధం లేదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వాకింగ్ అనేది గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. బరువు నిర్వహణను పెంచుతుంది. గుండె జబ్బులు, టైప్ 2 డయాబెటిస్ వంటి దీర్ఘకాలిక వ్యాధులను నివారిస్తుంది. మధుమేహం ఉన్నవారికి కూడా వాకింగ్ ఒక అద్భుత నివారణ. క్రమం తప్పకుండా నడవడం వల్ల శరీరంలో ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగుపడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది. ప్రతిరోజూ ఒక గంట పాటు నడవడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగుపడుతుంది. ఇది కండరాలలో గ్లూకోజ్ తీసుకోవడం పెరగడానికి దారితీస్తుంది. మెరుగైన గ్లైసెమిక్ నియంత్రణకు దారితీస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడానికి సహాయపడుతుంది. ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచడం, ఇన్సులిన్ నిరోధకతను తగ్గించడం ద్వారా శరీరంలో చక్కెర పెరుగుదలను నివారించడంలో నడక అనేది ప్రభావవంతంగా పనిచేస్తుంది.

వాకింగ్‌తో చక్కెరను నియంత్రించడంలో మాత్రమే కాకుండా రక్తపోటును నిర్వహించడంలో, అధిక రక్తపోటును నియంత్రించడంలో కూడా ప్రభావవంతంగా ఉంటుంది. ఇది హృదయ సంబంధ ప్రమాదాలను తగ్గిస్తుంది.

## ఒక్క ముక్క తింటే చాలు.. నిద్ర బాగా పడుతుంది..!



నేటి కాలంలో నిద్రలేమి సమస్య సర్వసాధారణంగా మారిపోయింది. ఎందుకంటే.. చాలా మంది ఎంత ప్రయత్నించినా రాత్రిపూట నిద్రపట్టక అవస్థలు పడుతుంటారు. అలాంటి వారికి రాత్రంతా అటు ఇటు భూజాలను మారుస్తూ నిద్రలేమితో ఆయాసపడుతూ ఉంటారు. అలాంటి వారికి ఆహారంలో కొన్ని మార్పులు చేయడం ద్వారా నిద్రలేమి సమస్యను పరిష్కరించవచ్చు అంటున్నారు వైద్య నిపుణులు. కొన్ని రకాల ఆహార పదార్థాలను తినడం ద్వారా నిద్రలేమి సమస్యను దూరం చేసుకోవచ్చు అని చెబుతున్నారు. అవకాడోలో కూడా మెగ్నీషియం లభిస్తుంది. పోషకాల పరంగా, అవకాడోలో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. దీనిని నిమ్మకాయ మరియు ఉప్పుతో సలాడ్ లాగా తినవచ్చు లేదా సుగంధ ద్రవ్యాలతో గుజ్జు చేసి బ్రెడ్ మీద వ్యాప్తి చేయవచ్చు. దీన్ని సేవిస్తే రాత్రి పడుకున్న వెంటనే నిద్రపోతుంది. మఖానా మెగ్నీషియం మంచి మూలం. దీన్ని నెయ్యి, ఉప్పు, ఎండుమిరియాలతో తేలికగా వేయించి తినవచ్చు. మఖానా ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. నిద్రలేమికి ఇది ఉత్తమ ఔషధం.కొబ్బరి నీరు మెగ్నీషియం, పొటాషియం మంచి మూలం. ఇది కండరాలను సడలించడానికి సహాయపడుతుంది. భోజనం తర్వాత కొబ్బరి నీరు తాగడం వల్ల శరీరం విశ్రాంతి పొందుతుంది. హాయిగా నిద్రపడుతుంది. చిలగడదుంపలో మెగ్నీషియం పుష్కలంగా ఉంటుంది. ఇది రాత్రి భోజనానికి ముందు తినడం బెస్ట్ ఫుడ్ అవుతుంది. రాత్రి భోజనంలో చిలకడదుంప తినడం వల్ల రక్తంలో చక్కెర నియంత్రణలో ఉంటుంది. పైగా ఇది బాగా నిద్రపోవడానికి కూడా సహాయపడుతుంది. గోరువెచ్చని పాలల్లో దాల్చిన చెక్క పొడిని కలుపుకుని తాగడం వల్ల కూడా నిద్రలేమి సమస్య దూరం అవుతుంది. బెడ్‌పై వాలగానే త్వరగా గాఢ నిద్రలోకి జారుకుంటారు. ఇలా క్రమం తప్పకుండా చేయడం వల్ల నిద్రలేమి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. త్వరగా సమస్య తగ్గి నిద్రలోకి జారుకుంటారు.

## కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే..!



అలా చేయడం వల్ల మూత్రం ద్వారా శరీరంలోని మలినాలు బయటకు వెళ్లిపోతాయని అంటున్నారు.. దీనివల్ల కిడ్నీ స్టోన్స్, యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్ల ముప్పు తగ్గుతుంది. ముదురు పసుపు పచ్చ రంగు మూత్రం, చాలా తక్కువగా మూత్రానికి వెళ్లడం, నోరు పొడిబారడం, అలసట మీరు డీహైడ్రేషన్‌కు గురయ్యారన్నదానికి సంకేతాలు అంటున్నారు. శరీరంలోని మలినాలను బయటకు పంపించే కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే రోజుకు ఓ పరిమిత మొత్తంలో నీళ్లు తాగాలని వైద్య ఆరోగ్యనిపుణులు చెబుతున్నారు. రోజుకు తగినంత నీళ్లు తాగితేనే కిడ్నీలు మలినాలను తొలగించి, శరీరంలో ద్రవాల స్థాయిని బ్యాలెన్స్ చేస్తుందని వైద్యులు సూచిస్తున్నారు. ఇది సంపూర్ణ ఆరోగ్యానికి తోడ్పడుతుందని అంటున్నారు. కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే ఒక ఆరోగ్యవంతమైన వ్యక్తి రోజుకు 2 నుంచి 3 లీటర్లు అంటే 8 నుంచి 12 గ్లాసుల నీళ్లు తాగాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. అలా చేయడం వల్ల మూత్రం ద్వారా శరీరంలోని మలినాలు బయటకు వెళ్లిపోతాయని అంటున్నారు.. దీనివల్ల కిడ్నీ స్టోన్స్, యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్ల ముప్పు తగ్గుతుంది. ముదురు పసుపు పచ్చ రంగు మూత్రం, చాలా తక్కువగా మూత్రానికి వెళ్లడం, నోరు పొడిబారడం, అలసట మీరు డీహైడ్రేషన్‌కు గురయ్యారన్నదానికి సంకేతాలు అంటున్నారు. ఆరోగ్యకరమైన మూత్రం లేత పసుపు రంగులో ఉంటుంది. రోజుకు కనీసం ఆరు నుంచి 8 సార్లు మూత్రవిసర్జనకు వెళ్లడం ఆరోగ్యకరం. నీళ్లు మరీ ఎక్కువగా తాగినా ప్రమాదమే. అంటే రోజుకు 4 లేదా 5 లీటర్లకు మించి నీళ్లు తాగితే శరీరంలోని ముఖ్యమైన ఖనిజాలు కూడా బయటకు వెళ్లిపోతాయి. కిడ్నీలపై భారం కూడా పెరుగుతుంది. కిడ్నీల కోసం రోజూ కేవలం మంచి నీళ్లే ఎక్కువగా తాగడం మంచిది.

షుగర్ ఎక్కువగా ఉన్న డ్రింక్స్, ఆల్కహాల్, అతిగా కెఫీన్ తీసుకోవడం కిడ్నీలను దెబ్బ తీస్తుందని నిపుణులు సూచిస్తున్నారు.

## ఫూల్‌మఖానాని ఇలా తింటే ఎన్ని లాభాలో ?



ఎండాకాలంలో శరీరాన్ని చల్లబరిచే ఆహారాలు తీసుకోవడం చాలా ముఖ్యం. అలాంటి వాటిలో మఖానా కూడా అతి ముఖ్యమైనది. మఖానా తీసుకోవడం వల్ల వేసవి తాపం నుంచి శరీర ఉష్ణోగ్రతని తగ్గించి చల్లదనం అందుతుంది. అంతేకాదు.. మఖానా పుష్కలమైన పోషకాలు నిండి ఉంది. ఇందులో మెగ్నీషియం, పొటాషియం, ఫైబర్‌లు సమృద్ధిగా ఉన్నాయి. ఇవన్నీ కూడా ఆరోగ్యానికి చాలా మంచిది. మఖానీ పూర్తి లాభాలను పొందాలంటే తినే విధానం తప్పనిసరిగా తెలుసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఫూల్ మఖానా.. ఇది కూడా డ్రై ఫ్రూట్స్‌లాంటిదే. వీటిలో ఎన్నో గొప్ప ఔషధ గుణాలు ఉన్నాయి. అందుకే, వీటిని పలు రకాల మందుల తయారీలో కూడా వాడతారని నిపుణులు చెబుతున్నారు.. వీటితో కలిగే లాభాలను పూర్తిగా పొందాలంటే మఖానాని పాలలో నానబెట్టి తినడం మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మఖానాను పాలలో నానబెట్టి తింటే పాలలోని ప్రోటీన్, కాల్షియం, మఖానాలోని ఫైబర్‌తో కలిసి సూపర్‌ఫుడ్‌గా మారుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. దీనిని తీసుకోవడం వల్ల జీర్ణ వ్యవస్థ మెరుగ్గా మారుతుంది. శరీరానికి అన్నీ పోషకాలు అందుతాయి. దీని వల్ల బాడీ ఎనర్జీగా కూడా ఉంటుంది. పాలలో నానబెట్టిన మఖానా తినటం వల్ల ఆరోగ్యంతో పాటు చర్మానికి కూడా లాభాలు ఉన్నాయి. మఖానా బ్లడ్ షుగర్ లెవల్స్‌ని సరి చేస్తుంది. దీని వల్ల గుండె ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. అంతేకాదు, ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్ బాడీలోని ఆక్సిడేటీవ్ స్ట్రెస్‌ని తగ్గించి ఒత్తిడిని దూరం చేస్తాయి. దీని వల్ల గుండెపై అదనపు భారం కూడా తగ్గుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. పాలు, మఖానాని కలిపి తీసుకుంటే శరీరానికి కావాల్సిన ప్రోటీన్ సులభంగా అందుతుంది. దీంతో కండరాలు దృఢంగా మారుతాయి. మఖానాలోని కార్బోహైడ్రేట్స్, పాలలోని సహజ చక్కెరలు శక్తిని రెట్టింపు చేయడంలో సహాయపడతాయి. పాలు, మఖానా కలిపి తీసుకుంటే ఎనర్జీ లెవెల్స్ ఒక్కసారిగా పెరుగుతాయి. బరువు తగ్గాలనుకునేవారు ఆహారంలో మఖానా పాలను చేర్చుకోవాలి. ఇది తక్కువ కేలరీల కంటెంట్‌ను కలిగి ఉంటుంది. మఖానా పాలు శక్తి బూస్టర్‌గా పనిచేస్తుంది. మీరు రోజంతా పని ఒత్తిడితో అలసిపోతే ఫూల్‌మఖానా, పాలతో తీసుకోవటం వల్ల మీకు తక్షణ శక్తి లభిస్తుంది. మఖానాను పాలలో కలిపి తీసుకోవడం వల్ల వాపు, మలబద్ధకం, కడుపు నొప్పి మొదలైన సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది.

# సినిమా

## ఇక మొదలెడదామా.. 'ఉస్తాద్ భగత్‌సింగ్' అప్‌డేట్..

ఇంటర్నెట్‌డెస్క్: పవన్ కల్యాణ్ అభిమానులు ఎదురుచూస్తున్న సినిమాల్లో 'ఉస్తాద్ భగత్‌సింగ్' ఒకటి. హరీశ్ శంకర్ దర్శకత్వంలో రానున్న ఈ సినిమా అప్‌డేట్స్ కోసం అభిమానులు ఎన్నో రోజులుగా ఆసక్తి కనబరుస్తున్నారు. తాజాగా వారికి గుడ్‌న్యూస్ చెప్పింది టీమ్. త్వరలోనే దీని షూటింగ్ పునఃప్రారంభం కానున్నట్లు తెలిపింది. "పవన్‌కు సంబంధించిన బెస్ట్ పాత్రను సెలబ్రేట్ చేసుకోవడానికి సిద్ధం కండి. ఉస్తాద్ భగత్‌సింగ్' చాలా సంవత్సరాలు గుర్తుండిపోయే చిత్రం. త్వరలోనే కొత్త షెడ్యూల్ ప్రారంభం కానుంది. మరిన్ని అప్‌డేట్స్ కోసం వేచి ఉండండి" అంటూ పోస్టర్ విడుదల చేసింది. పవన్ కల్యాణ్‌కు సంబంధించిన సన్నివేశాలు చిత్రీకరించనున్నట్లు అర్థం వచ్చేలా ఆ పోస్టర్‌ను డిజైన్ చేశారు. దీన్ని షేర్ చేసిన హరీశ్ శంకర్.. 'ఇక మొదలెడదాం..' అని క్యాప్షన్ పెట్టారు. పవన్‌కల్యాణ్ రాజకీయాల్లో బిజీగా ఉండడంతో కొన్ని నెలలు సినిమా షూటింగ్‌లకు విరామం ఇచ్చారు. ఇటీవలే తిరిగి షూటింగ్‌లలో పాల్గొంటున్నారు. ఈ క్రమంలోనే తాజాగా 'హరిహర వీరమల్లు'ను పూర్తి చేశారు. ఇప్పుడు 'ఉస్తాద్ భగత్‌సింగ్' సెట్స్‌లో అడుగుపెట్టనున్నారు. దీంతో ఆయన అభిమానులు సంబర పడుతున్నారు. 'గబ్బర్‌సింగ్' తర్వాత పవన్ కల్యాణ్ – హరీశ్ శంకర్ కాంబోలో రూపొందుతోన్న ఈ చిత్రంపై ప్రేక్షకులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఇందులో పవన్ కల్యాణ్ పోలీస్ పాత్రలో కనిపించనున్నారు. ఆయన సరసన శ్రీలీల నటిస్తున్నారు. దేవీశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.





## జాన్వీని విపరీతంగా ట్రోల్ చేశారు కానీ..: దర్శకుడు వ్యాఖ్యలు

జాన్వీ కపూర్ ఇషాన్ ఖట్టర్ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'హోమ్‌బౌండ్' నీరజ్ ఘయ్యాన్ దర్శకత్వంలో ఇది రూపుదిద్దుకుంది. ఈ చిత్రాన్ని ఉద్దేశించి తాజాగా దర్శకుడు నీరజ్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. జాన్వీకపూర్ ఇప్పటివరకు ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నారని ఆయన అన్నారు. సినిమా విడుదలయ్యాక ఆమెకు ఎంతో గుర్తింపు వస్తుందన్నారు. సినిమా కోసం ఆమె ఎంతో కష్టపడిందని చెప్పారు. "జాన్వీకపూర్ ఇప్పటివరకూ ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నారు. ఆమె నటనను ఉద్దేశించి చాలామంది ట్రోల్స్ చేశారు. కానీ, ఈ సినిమా విడుదలయ్యాక ప్రేక్షకులు ఆమెను ఎంతగానో ప్రశంసిస్తారు. ఆమెలోని నిజమైన నటిని గుర్తిస్తారు. ఆమె సామర్థ్యాన్ని తెలుసుకుంటారు" అని నీరజ్ తెలిపారు. "ఈ సినిమా కోసం జాన్వీకపూర్‌ను ఎంచుకోవాలని ముందునుంచే అనుకున్నాను. ఆమెకు కథ చెప్పగానే ఎంతో నచ్చేసింది. మా టీమ్‌లో భాగమయ్యేందుకు అంగీకరించింది. అయితే, ఇదొక సీరియస్ స్టోరీ. సామాజిక-రాజకీయ నేపథ్యంలో రూపొందిన ఈ కథపై మరింత పట్టు రావడం కోసం అంబేడ్కర్ రచించిన 'ది యానిహిలేషన్ ఆఫ్ కాస్ట్' పుస్తకాన్ని ఆమెకు అందించాను. కథను పూర్తిగా అర్థం చేసుకున్న ఆమె పాత్రలో ఒదిగిపోయింది" అని ఆయన వెల్లడించారు. ఇదే ఇంటర్వ్యూలో పాల్గొన్న చిత్ర నిర్మాత కరణ్ జోహార్ (%ఖుతీఖుఅ జీశీష్ట్రుతీ%) జాన్వీకపూర్ కెరీర్ గురించి మాట్లాడారు. ఆమె ఎదుగుదల చూస్తుంటే తనకు ఒక థెరపీలా ఉందని వెల్లడించారు. జాన్వీకపూర్, ఇషాన్ కలిసి నటించిన రెండో చిత్రమిది. వీరిద్దరి కాంబోలో వచ్చిన తొలి చిత్రం 'ధడక్'. 'హోమ్‌బౌండ్' విషయానికి వస్తే.. సామాజిక – రాజకీయ నేపథ్యంలో ఈ సినిమా సిద్ధమైంది. ఓ మారుమూల గ్రామానికి చెందిన ఇద్దరు స్నేహితులు.. సమాజంలో గౌరవ మర్యాదలను పొందడం కోసం పోలీసు ఉద్యోగాన్ని సాధించాలనుకుంటారు. ఈక్రమంలోనే వారికి ఎన్నో ఇబ్బందులు ఎదురవుతాయి. సమస్యల వల్ల వారి మధ్య అనుబంధం దెబ్బతింటుంది. చివరకు వారు అనుకున్న లక్ష్యాన్ని సాధించగలిగారా? లేదా? అనేది ఈ సినిమా కథ. ఈ చిత్రాన్ని కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శించగా.. 9 నిమిషాల పాటు స్టాండింగ్ ఒవేషన్ దక్కించుకుంది.

## ఆంటీ పాత్రలు చేయడంలో తప్పేముంది?

### 'డబ్బా రోల్స్' వివాదంపై స్పందించిన సిమ్రాన్



కోలీవుడ్ స్టార్ హీరోయిన్ సిమ్రాన్ ఇటీవల చేసిన 'డబ్బా రోల్స్' వ్యాఖ్యలు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారిన విషయం తెలిసిందే. దీనిపై తాజాగా ఆమె మరోసారి స్పందించారు. తాను ఏ నటిని ఉద్దేశించి ఆ వ్యాఖ్యలు చేయలేదని.. కానీ తనతో ఒక నటి చేసిన వ్యాఖ్యలు తనను బాధించాయని సిమ్రాన్ తెలిపారు. ఒక అవార్డు వేడుకలో సిమ్రాన్ మాట్లాడుతూ, తాను ఇటీవల ఒక సినిమా చూసి తన సహనటికి మెసేజ్ చేశానని, అందులో ఆమె నటన బాగుందని మెచ్చుకుంటూ మెసేజ్ పంపించానని చెప్పారు. అయితే దానికి ఆ నటి, "ఆంటీ రోల్స్ చేయడం కంటే ఇది ఎంతో బెటర్" అని సమాధానం ఇచ్చిందని సిమ్రాన్ తెలిపారు. ఈ మాటలు తనను బాధించాయని, పనికిమాలిన 'డబ్బా రోల్స్'లో నటించడం కంటే ఆంటీ లేదా 25 ఏళ్ల కూతురికి తల్లి పాత్రలు చేయడం ఎంతో బెటర్ అని సిమ్రాన్ వ్యాఖ్యానించారు.

సిమ్రాన్ చేసిన 'డబ్బా రోల్స్' వ్యాఖ్యలు జ్యోతికను ఉద్దేశించే చేశారని కొందరు నెటిజన్లు కామెంట్లు చేయడం మొదలుపెట్టారు. అయితే ఈ వ్యాఖ్యలపై మరోసారి స్పందించిన సిమ్రాన్ నటి పేరును మాత్రం బయటపెట్టలేదు. సిమ్రాన్ స్పందిస్తూ, తన కోస్టార్ చేసిన కామెంట్స్ తనను ఎంతగానో బాధించాయని, ఆ బాధతోనే అవార్డుల కార్యక్రమంలో తనకు అనిపించింది చెప్పానని తెలిపారు. కెరీర్ ప్రారంభం నుంచే అప్పుడప్పుడు ఆంటీ రోల్స్ లో నటిస్తూ వచ్చానని, ఆ రోల్స్ చేయడం తనకూ ఇష్టమేనని, ఆ పాత్రల్లో నటించడంలో తప్పేముందని ప్రశ్నించారు. "నేను నా 25వ ఏటనే 'కన్నతిల్ ముతమిట్టాల్' సినిమాలో తల్లి పాత్ర చేశాను. అలాంటి పాత్రలు చేయడం నాకు చాలా ఆనందాన్నిచ్చింది. పనికిమాలిన పాత్రలు చేయకుండా, మనకు నమ్మకం ఉన్న పాత్రలు చేయాలి. ఏ పని చేసినా ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి" అని సిమ్రాన్ అన్నారు. అంతేకాకుండా, సినీ పరిశ్రమలో హీరోయిన్లు ఎప్పటికీ ఒకరికొకరు స్నేహితులు కాలేరని, తనకు ఎదురైన అనుభవంతో అది మరోసారి రుజువైందని ఆమె పేర్కొన్నారు. స్నేహితులు అనుకున్నవారు కూడా కొన్ని సందర్భాల్లో తమ వ్యాఖ్యలతో బాధపెడతారని తెలిపారు. అవార్డుల కార్యక్రమంలో తాను మాట్లాడిన తర్వాత ఆ నటి తనకు మళ్లీ ఫోన్ చేసిందని, అయితే అంతకుముందు ఉన్న బంధం ఇప్పుడు లేదని సిమ్రాన్ స్పష్టం చేశారు.



# ఘనంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పుట్టినరోజు వేడుకలు

కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి తదితరులు



చిట్యాల మే 23(వుదయం ప్రతినిధి)బీ రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలను నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ చిన్న వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్యాల సెంటర్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పలువురు నాయకులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్మన్ పలువురు నాయకులు మాట్లాడుతూ 5 సార్లు ఎమ్మెల్యేగా,2 సార్లు మంత్రిగా,ఒకసారి ఎంపీ గా గెలిచిన చరిత్ర మంత్రి వెంకట్ రెడ్డిదే.... నిత్యం ప్రజల మధ్యలో ఉండి ప్రజల సమస్యల పరిష్కారం చేస్తూ ప్రజల మనలను పొందిన నాయకుడు రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అని అన్నారు. తెలంగాణ స్వరాష్ట్ర పోరాటంలో పాల్గొని యావత్ తెలంగాణ ప్రజలకోసం మంత్రి పదవికే రాజీనామా చేసిన గొప్ప చరిత్ర వెంకట్ రెడ్డి దేన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రెండవసారి అధికారంలోకి వచ్చాక వెంకట్ రెడ్డి సీఎం కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. చిట్యాల పట్టణంలో ని జాతీయ రహదారి 65 పై నిర్మిస్తున్న ఫ్లైఓవర్ నిర్మాణంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అండర్ పాస్ లను పెంచాలని ఈ విషయమై స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం, మంత్రి వెంకట్ రెడ్డి కలిసి సమస్య పరిష్కారం అయ్యేలా పోరాటం చేస్తామని తెలిపారు. చిట్యాల పట్టణ ప్రజల భద్రత కోసం కృషి చేయాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పైన ఉందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాస్, మాజీ ఏఎంసీ చైర్మన్ కాటం వెంకటేశం, మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ, పట్టణ అధ్యక్షులు చిన్న మల్లయ్య, మాజీ ఎంపీటీసీ ఎద్దులపూరి కృష్ణ, ఆర్యవైశ్య సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసి శేపూరి యాదయ్య, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, రేముడాల లింగస్వామి, నాయకులు ఎస్కే ఇబ్రహీం, ఎల్ల మల్లేష్, బొబ్బలి రాంరెడ్డి, జంపాల వెంకన్న, కోమటిరెడ్డి రామిరెడ్డి, సాగర్ల గోవర్ధన్, బోడ శ్రీను, దేశపాక రాజేష్, పాల శివ, బూడిద లింగస్వామి, సంతు సింగ్, పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటులో జిలుగు, జనుము విత్తనాలు

మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు



చిట్యాల మే 23(వుదయం ప్రతినిధి)బీ నల్గొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గం, చిట్యాల మండలంలోని రైతులకు పచ్చి రొట్టె ఎరువులు అయినా జిలుగు,జనుము విత్తనాలు చిట్యాల సింగిల్ విండో కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయని రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అవసరం ఉన్న రైతులు తమ యొక్క పట్టాదార్ పాస్ పుస్తకం,ఆధార్ కార్డు తీసుకొని రాగలరని మీ సంబంధిత వ్యవసాయ విస్తరణాధికారి మీ వ్యవసాయ భూమి బట్టి అనుమతి ఇవ్వబడును అని తెలిపారు. ప్రభుత్వ రాయితీని మినహాయించి జిలుగు 30 కేజీల బస్తా రు.2137.50,జనుము 40 కేజీల బస్తా రు.2510/- పచ్చిరొట్ట పంటలను పూత దశలో నేలలో కలియదున్నడం వలన భూమికి నత్రజని స్థిరీకరణ జరిగి నేల భూసారం పెరుగుతుంది అని మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు ప్రకటనలో తెలిపారు.

# ఎన్నికల ముందు ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీని ప్రభుత్వం అమలు చేయాలి.



ఖానాపురం మే 23 వుదయం ప్రతినిధి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులు పక్షాన జాటోతు జేతురా%శీ% తెలిపారు. మండలంలోని బుధరావుపేట ఆదర్శ మోడల్ స్కూల్ లోని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులకు సంబంధించిన పలు అంశాలతో కూడిన వాల్ పోస్టర్ను ఆవిష్కరించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని తెలుపుతూ, గత 15 సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులకు వెంటనే ప్రమోషన్ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ జీవో రెండోను తక్షణమే రద్దుచేసి జీవో ఐదును అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుకున్నట్లు ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయుల తరఫున ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులు కర్ణాకర్, వాగ్య, జయ, లక్ష్మయ్య, వీరన్న తదితరు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల ఇళ్ల నిర్మాణాలను సందర్శించి కార్యదర్శులకు అవగాహన.

ఇన్చార్జి ఎంపీడీవో అంబటి సునీల్ కుమార్ రాజు



ఖానాపురం మే23వుదయం ప్రతినిధి): .ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను సందర్శించి మండల కార్యదర్శిలకు ఇండ్ల నిర్మాణంపై అవగాహన కల్పించినట్లు ఇన్చార్జ్ ఎంపీడీవో అంబటి సునీల్ కుమార్ రాజ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలానికి ఒక గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి అట్టి గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ నియమ నిబంధన మేరకు ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్ల, రేషన్ కార్డు లేని వారికి రేషన్ కార్డులు, జాబ్ కార్డు లేని వారికి జాబ్ కార్డులు, రైతుబంధు రైతు బీమా తదితర ప్రభుత్వ స్కీములన్ని అమలు చేస్తూ, పైలెట్ ప్రాజెక్టుగ్రా మండలంలోని రాగంపేట గ్రామాన్ని ఎంపిక చేసి అర్హులైన 64 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయగా 15 మంది లబ్ధిదారుల ఇండ్లను గ్రౌండింగ్ చేయగా తొమ్మిది మంది లబ్ధిదారులు ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు బేస్మెంట్ లెవల్ పూర్తి చేసినట్లు కార్యదర్శులకు ప్రత్యక్షంగా చూపించి మండల వ్యాప్తంగా మిగిలిన గ్రామాలలోని ఇదేవిధంగా ఎంపిక చేసి ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేసే విధంగా ప్రస్తుతం బేస్మెంట్ లెవెల్ నిర్మాణం జరిగిన ప్రతి ఇంటి వద్దకు కార్యదర్శులను తీసుకువెళ్లి క్షుణంగా పరిశీలించుకుంటూ కార్యదర్శులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించినట్లు ఇన్చార్జి ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ఇంజనీరింగ్ అధికారి నవీన, పంచాయతీ కార్యదర్శులు మాలతి, సట్ల సుప్రజ, షేక్ అబేదాబేగం, దోమల రజిత, అనిత, పులి స్రవంతి, శ్యామల, వరుణ్, బాలు, సురేష్, యుగేందర్, సుధాకర్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ కళాశాలలో ప్రవేశానికి ఆశ్రమ పాఠశాల విద్యార్థుల ఎంపిక





జన్నారం, మే 23(వుదయం విలేకరి) ప్రతిభ కళాశాలలో ప్రవేశానికి జన్నారం లోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపిక అయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.శివరాజం తెలిపారు.గత మార్చి, ఏప్రిల్ నెలల్లో తెలంగాణ ప్రభుత్వం సహకారంతో కాలేజ్ ఆఫ్ ఎక్సెన్స్ ఆధ్వర్యంలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు రెండు విడతల్లో ప్రవేశ పరీక్షలు నిర్వహించారు.ఆ ప్రవేశ పరీక్షల్లో గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థులు మెస్రం నాగరాజు ఎంపీసీ గ్రూపునకు హైదరాబాద్ లోని రాజేంద్రనగర్ లో గల ఐఐటి ఫౌండేషన్ కళాశాలకు,జుగునాక చంద్రపాల్ బైపీసీ గ్రూపునకు వరంగల్ లోని ప్రతిభ కళాశాలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ మారుమూల గిరిజన విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఎంపికైన విద్యార్థులను మంచిర్యాల టీటీడీవో జనార్ధన్,ఏసి యం వో రాజమౌళి, ఉపాధ్యాయులు అభినందించారు.

## శిక్షణతో బోధనా నైపుణ్యాల అభివృద్ధి - శ్రీరాంపూర్ ఎమ్మార్వో పుల్లూరు జగదీశ్వరరావు



పెద్దపల్లి జిల్లా: మే, 23 (వుదయం) ప్రతినిధి: కాల్వ శ్రీరాంపూర్ మండలం లోనిమండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఐదు రోజులపాటు నిర్వహిస్తున్న ఉపాధ్యాయ వృత్తాంతర శిక్షణ కార్యక్రమం ఉపాధ్యాయుల బోధనా నైపుణ్యాల అభివృద్ధికి దోహదపడుతోందని ఎమ్మార్వో పుల్లూరు జగదీశ్వర రావు తెలిపారు. శిక్షణ శిబిరంలో పాల్గొన్న ఆయన ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.ప్రస్తుత శిక్షణ ద్వారా ఉపాధ్యాయులు అన్ని సబ్జెక్టుల్లో, ముఖ్యంగా డిజిటల్ బోధన పట్ల నైపుణ్యం సంపాదించనున్నారని, దీని ద్వారా ప్రభుత్వ పాఠశాలలు మరింత బలపడతాయని చెప్పారు. అలాగే, తానే రచించిన లిటిల్ బాలల కథలు పుస్తకాన్ని మండల విద్యాధికారి సిరిమల్లె మహేష్ కి అందజేశారు.ఈ సందర్భంగా విద్యాధికారి మాట్లాడుతూ, చిన్నచిన్న కథల రూపంలో కష్టమైన సైన్స్ పాఠాలను అందరికీ అర్థమయ్యేలా రూపొందించిన ఈ పుస్తకం ఉపయుక్తమవుతుందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు దీన్ని కొనసాగిస్తూ మరిన్ని రకాల ఉపయుక్త కథల రూపంలో బోధన అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.శిక్షణ కార్యక్రమంలో ఆర్పీలు స్వప్న, సంపత్, వేణు, కుమార్ భానుచందర్, దేవేందర్ తదితరులు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన. ఎంపీ రఘురామ్ రెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్



సత్తుపల్లి మే 24 (వుదయం ప్రతనిధి)సత్తుపల్లి నియోజకవర్గం సత్తుపల్లి పట్టణం, రాణి సెలెబ్రేషన్స్ ఫంక్షన్ హాల్ లోతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ నిర్మాణం లో భాగంగా సత్తుపల్లి పట్టణం లో 369 మందికి మరియు సత్తుపల్లి మండలం లోని అన్ని గ్రామాల వారీగా మొత్తం 581 మంది పేద కుటుంబ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన ఖమ్మం జిల్లా ఎంపీ రామసహాయం రఘురామ్ రెడ్డి మరియు సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , డాక్టర్ మట్టా దయానంద్ ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదింటి ప్రజలు 10 సంవత్సరాలు నిరీక్షణ తర్వాత తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం పేదవాడి ఇంటి కల నెరవేర్చడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,

గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో, సత్తుపల్లి నియోజకవర్గంలో ఈరోజు ఇందిరమ్మ ఇల్లుగృహ నిర్మాణం చేసుకోవటానికి మనందరం ఒక పండగ లాగా, కాంగ్రెస్ కుటుంబ సభ్యులు లాగా ఇందిరమ్మ పట్టాలు తీసుకుంటున్నాం, కాంగ్రెస్ ప్రభుత్వంలో మాత్రమే పేద కుటుంబ సభ్యులకు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని తెలియజేసిన సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి దయానంద్ దళిత నియోజకవర్గమైన మన సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్న రాష్ట్ర ఉప మంత్రి బట్టి విక్రమార్కకి, తుమ్మల నాగేశ్వరరావు కి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి , ఖమ్మం జిల్లా ఎంపీ రామసహాయం రఘురామ్ రెడ్డి కి ప్రజలందరూ తరఫున ధన్యవాదాలు తెలియజేసిన సత్తుపల్లి ఎమ్మెల్యే ఇందిరమ్మ ఇల్లు పట్టాల పంపిణీ కార్యక్రమంలోసత్తుపల్లి పట్టణం మున్సిపల్ కమీషనర్ నరసింహ, ఎంపీడీఓ, ఎంఆర్ఓ ,గృహ నిర్మాణాశాఖ డి ఈ మాట్లాడుతూ ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇల్లు నిర్మాణంలో మొదటినుండి చేపట్టవలసిన ప్రతి అంశాన్ని లబ్ధిదారులకు పూర్తిగా వివరించారు... సత్తుపల్లి మండలంలో మొత్తం 581 మరియు సత్తుపల్లి పట్టణం లో 369 ఇందిరమ్మ ఇల్లు చేపడుతున్నామని, సత్తుపల్లి నియోజకవర్గం లో పైలెట్ ప్రాజెక్టు గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం జరుగుతున్న సందర్భంలో వారికి మొదటి విడత లక్ష రూపాయలు అందరి అకౌంట్లో కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం డబ్బులు జమ చేసిందని వివరాలతో తెలియజేశారు... తెలంగాణ రాష్ట్రంలోనే ఇందిరమ్మ ఇల్లు ప్రక్రియలో సత్తుపల్లి నియోజకవర్గం అగ్ర గ్రామీగా ఉందని తెలియజేసిన ప్రభుత్వ అధికారులు. ఈ కార్యక్రమంలోఖమ్మం జిల్లా జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు నారాయణ వరపు శ్రీనివాస్, కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పంచాయతీ సెక్రెటరీ, ప్రభుత్వ అధికారులు, ఎన్ , సిపిఐ పార్టీ దండు ఆదినారాయణ,సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ సుజాల రాణి తోట, సత్తుపల్లి పట్టణ మాజీ కౌన్సిలర్స్,సీనియర్ నాయకులు చల్లగుల్ల నరసింహ రావు, చల్లగుల్ల కృష్ణయ్య, దొడ్డకుల గోపాలరావు ఎండి గఫార్

ఉడతనేని అప్పారావు, దొడ్డా శ్రీను, ఇమ్మనేని ప్రసాద్ రావు, ముత్తా రెడ్డి,సుబ్బారెడ్డి, కమల్ పాషా, నరకుల్ల అప్పారావు, మాజీ ఎంపీపీ చల్లారి వెంకటేశ్వరరావు మరియు సత్తుపల్లి పట్టణం లో అన్ని వార్డుల మరియు సత్తుపల్లి మండలం లోని అన్ని పంచాయతీల ఇందిరమ్మ కమిటీలు, సత్తుపల్లి మండలం, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,గ్రామస్తులు, ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు పాల్గొన్నారు...

# తడిసిన ధాన్యాన్ని రైతులు అధర్య పడవద్దు...

**సజావుగా ధాన్యం కొనుగోలు...**
**జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**
**ధాన్యం కొనుగోలు చేసిన సంచులను వెంటనే బైల్డ్ రైస్ మిల్లర్లకు తరలించాలి...**
**అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**
**కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను వెంటనే ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలి...**
**ప్రతి రోజు కొనుగోలు కేంద్రాల నుంచి వెంటనే ధాన్యం తరలింపు చేయాలి...**
**బుగ్గారం మండలం మద్దునూరు గ్రామం ధర్మపురి మండలం నేరెళ్ల గ్రామం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలన**
**జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**





జగిత్యాల మే 23 (వుదయం ప్రతినిధి) జిల్లాలో తడిసిన ధాన్యం కుప్పలను ఆరబోసి మ్యాచర్ వచ్చిన వెంటనే వేగవంతంగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు శుక్రవారం బుగ్గారం మండలం మద్దునూరు గ్రామం ధర్మపురి మండలం నేరెళ్ల గ్రామం ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు జగిత్యాల జిల్లాలోని తడిసిన ధాన్యం ఆరబోసి మ్యాచర్ వచ్చిన వెంటనే ధాన్యాన్నికొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని కొనుగోలు చేసిన సంచులను నానినట్లయితే బాయిల్డ్ రైస్ మిల్లర్లకు వెంటనే పంపించాలని అధికారులకు ఆదేశించారు ప్రతి రోజు మిల్లులకు పంపాలి రవాణా నిమిత్తం లారీల కొరత ఎక్కడా లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలన్నారు కొనుగోలు సెంటర్లలో ధాన్యం రవాణా అంశంలో వాహనాల కొరత హామాలీల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు రైతులు అప్రమత్తంగా ఉండాలని రైతులు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ అన్నారు సెంటర్ ఇంచార్జ్ అధికారులు అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో పాటు డిసిఓ మనోజ్ కుమార్ డిఎస్ఓ జితేందర్ రెడ్డి డిఎం జితేంద్ర ప్రసాద్ బుగ్గారం తహసిల్దార్ ధర్మపురి ఇన్చార్జ్ తహసిల్దార్ సుమన్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# నూతన తహసిల్దార్ పుల్లారావుకు శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.



అన్నపురెడ్డిపల్లి మే 23: (వుదయం ప్రతినిధి) మండలంలో నూతనంగా వచ్చిన తహసిల్దార్ పుల్లారావుకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుక్రవారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వనమా గాంధీ, వేదాల వెంకన్న, మల్లికార్జున స్వామి దేవస్థానం సభ్యురాలు రూంజా బుచ్చమ్మ, కేశెట్టి ముక్తేశ్వరరావు, దారా ప్రదీప్ కృష్ణ, దోసపాటి రాంబాబు, దోసపాటి శంకర్రావు, శ్రీను పుల్లారావు శ్రీను సునీల్ సీతయ్య ఆంజనేయ చిట్లూరు గుప్తా తదితరులు పాల్గొన్నారు....

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన సుజిత్ రావు



మెట్ పల్లి మే 23 (వుదయం ప్రతినిధి) మెట్పల్లి మండలం వెంపేట గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ కాంగ్రెస్ నాయకులు సల్ల సునీల్ కూతురి వివాహ వేడుకలు జరగగా ఇట్టి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన టిపిసిసి డెలిగేట్ సుజిత్ రావు ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు తోపాటు మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ రాష్ట్ర కిసాన్ సేల్ జాయింట్ కో ఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి టిపిసిసి ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబొద్దీన్ పాషా జిల్లా కిషన్ సేల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దామెర రాజశేఖర్ రెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొడిమ్యాల దీపక్ రాజ్ నియోజవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ అమ్ముల పవన్ కోరుట్ల మండల యూత్ కాంగ్రెన్ ఉపాధ్యక్షులు కుంటాల వికాన్ ఇబ్రహీంపట్నం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నల్లూరు సాగర్ వెంకటగిరి కల్లెడ గంగాధర్ మామిడి రాజశేఖర్ రెడ్డి ఎండి జాఫర్ బైండ్ల శ్రీకాంత్ పిట్టల వెంకటేష్ ముద్దం ప్రశాంత్ చీమల రాజు ఏండి మజ్జు నల్ల పోతురాజు శ్రీకాంత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అలయన్స్ క్లబ్ జిల్లా క్యాబినెట్ ప్రమాణ స్వీకారం...



కోరుట్ల మే 23 (వుదయం ప్రతినిధి) అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్ జగిత్యాల జిల్లా 271 క్యాబినెట్ ప్రమాణ స్వీకారం కోరుట్ల పట్టణ నమః బాక్వెట్ హాల్ లో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ అలై రాజుకుమార్ సక్సేనా అలయన్స్ క్లబ్ ఫౌండర్ ఫాస్ట్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ అలై తిరుపతిరాజు 1వ వార్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ అలై బాల గంగాధర్ శాస్త్రి ప్రెసిడెంట్ ఇన్నర్ వీల్ కమిటీ మెంబర్ అలై కటకం రాజేంద్రప్రసాద్ సౌత్ మల్టిపుల్ జాయింట్ ట్రెజరర్ అలై కటుకం సురేందర్ నూతనంగా ఎన్నికైన అలయన్స్ క్లబ్ జగిత్యాల జిల్లా 271 గవర్నర్ అలై బండ్ల గజానందం ను వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ 1అలై కటుకం రాజశేఖర్ ను వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ 2 అలై అవదూత రజనీకాంత్ క్యాబినెట్ సెక్రటరీ అలై కొక్కుల శంకర్ ట్రెజరర్ అలై కటకం సురేఖ పిఆర్ఓ అలై బండ్ల మురళి ని అభినందించారు ఈసమావేశంలో వివిధ క్లబ్ ల పిఎస్టీలు లైఫ్ మెంబర్స్ అలయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు

# జువ్వాడి నర్సింగరావు ను మర్యాదపూర్వకంగా కలిసిన ఇరిగేషన్ ఈఈ చక్రపాణి



కోరుట్ల మే 23 (వుదయం ప్రతినిధి) ఎస్సారెస్పీ డ్యాం నుండి మెట్పల్లి ఇరిగేషన్ ఈఈ గా బదిలీ పై వచ్చిన మర్రి చక్రపాణి శుక్రవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు ను హైదరాబాదులోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేశారు

# చిన్నారులను ఆశీర్వదించిన కల్వకుంట్ల సుజిత్ రావు



మెట్ పల్లి మే 23 (వుదయం విలేఖరి) మల్లాపూర్ మండలం పాత దామరాజు పల్లి గ్రామానికి చెందిన సామ రాకేష్ కుమారుల పుట్టుదోతుల (నూతన వస్త్రాలంకరణ) కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించిన టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు ఈ కార్యక్రమంలో కల్వకుంట్ల సుజిత్ రావు తో పాటు మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి టీపీసీసీ ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్తు నారాయణ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొడిమెల దీపక్ రాజ్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ సెక్రటరీ అమ్ముల పవన్ ఇబ్రహీంపట్నం మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లూరి సాగర్ వెంకటగిరి కల్లెడ గంగాధర్ మామిడి రాజశేఖర్ రెడ్డి ఎండి జాఫర్ గోపిడి నరేష్ కొత్తూరు నారాయణ బైండ్ల శ్రీకాంత్ పిట్టల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# ధ్వజస్తంభ ప్రతిష్టాపన...

ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల మే 23 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం చిన్న మెట్పల్లి గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడ కృష్ణారావు లు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టగా ఈ సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాన్ని అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండి ప్రజలు సుఖసంతోషాలతో పిల్లాపాపలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆర్మూర్ గంగాధర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొల్లి నర్సయ్య నాగులపల్లి రాజేందర్ లింగంపల్లి తిరుపతి కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఎన్నారై సెల్ సభ్యులు నరేష్ చిన్న మెట్పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రజలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది...

కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు



మెట్ పల్లి మే 23 (వుదయం విలేఖరి) అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు కోరుట్ల నియోజకవర్గ పరిధిలోని మెట్పల్లి మండలం జగ్గాసాగర్ గ్రామంలో శుక్రవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జువ్వాడి కృష్ణారావు సందర్శించారు అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల పక్షపాతి అని రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తుందని రైతులు ఆందోళన చెందవద్దని అన్నారు ఈకార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పిడుగు తిరుపతిరెడ్డి మెట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం కోరుట్ల బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ భూస రాజేశ్వర్ మాజీ సర్పంచ్ గడ్డం లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వం చేపట్టిన అమృత్ 2,0 భాగంగా ఉమెన్స్ ఫర్ ట్రీస్ కార్యక్రమం



మెట్ పల్లి మే 23 (వుదయం విలేఖరి) మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అమృత్ 2,0 కార్యక్రమంలో భాగంగా ఉమెన్స్ ఫర్ ట్రీస్ కార్యక్రమాన్ని చెరువు వద్ద నిర్వహించారు అనంతరం కమిషనర్ మాట్లాడుతూ మెట్పల్లి పట్టణ ప్రజలు మానవ మనుగడ సవ్యంగా సాగాలంటే మొక్కలే జీవనాధారంగా అభివర్ణిస్తూ శుక్రవారం మున్సిపల్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అమృత్సర్ 2,0 కార్యక్రమంలో భాగంగా ఉమెన్స్ ఫర్ ట్రీస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు చెరువు కట్టలపై చెరువు కింద విరివిగా మొక్కలు నాటాలని వాటి సంరక్షణ బాధ్యత మహిళా సంఘాల సభ్యులు తీసుకోవాలన్నారు రానున్న వర్షాకాలంలో మొక్కలను నాటి పచ్చదనంతో విరజిల్లేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరం తీసుకుందామన్నారు ఈకార్యక్రమంలో డిఈ నాగేశ్వరరావు ఆర్వో బిర్జా అజ్మతుల్లా బేక్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ ఆర్ఐ అక్షయ్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణువర్ధన్ రెడ్డి టీఎంసీ సోమిడి శివ ముజీబ్ ఎస్ హెచ్ జి మెంబర్లు ఆర్పీ లు తదితరులు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన సుజిత్ రావు



మెట్ పల్లి మే 23 (వుదయం విలేఖరి) మల్లాపూర్ మాజీ సర్పంచ్ అల్లూరి ఆదిరెడ్డి కుమారుడి వివాహం గత కొద్ది రోజుల క్రితం జరుగగా శుక్రవారం వారి స్వగృహానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించిన టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు ఈ కార్యక్రమంలో సుజిత్ రావు తో పాటు మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్.తెలంగాణ కాంగ్రెస్ కిసాన్ సేల్ జాయింట్ కో ఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి.టిపిసిసి ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొడిమ్యాల దీపక్ రాజ్ నియోజవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ అమ్ముల పవన్ ఇబ్రహీంపట్నం మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లూరి సాగర్ వెంకట గిరి కల్లెడ గంగాధర్ అడ్వకేట్ మధుసుధన్ రెడ్డి మామిడి రాజశేఖర్ రెడ్డి ఎండి జాఫర్ గోపిడి నరేష్ పిట్టల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# ధ్వజస్తంభ ప్రతిష్టాపన...

ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్



కోరుట్ల మే 23 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం చిన్న మెట్పల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయ ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కోరుట్ల నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు లు విచ్చేసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించగా అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసి వేద ఆశీర్వచనాన్ని అందించారు ఈ సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు హోమాలు అభిషేకాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో పాటు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ కిసాన్ కాంగ్రెస్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఆలయ నిర్వాహకులు గ్రామ ప్రజలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# లక్ష్మి వెంకటేశ్వర స్వామి జాతర మహోత్సవం...

వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి కృష్ణారావు



మెట్ పల్లి మే 23 (వుదయం విలేఖరి) కోరుట్ల నియోజకవర్గ పరిధిలోని మెట్పల్లి మండలం చింతలపేట గ్రామంలో శ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామి జాతర మహోత్సవం శుక్రవారం నిర్వహించారు ఇట్టి జాతర మహోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వడి కృష్ణారావు అనంతరం మెట్పల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో శ్రీ మల్లన్న స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ స్వామివారి కృపాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతో పాటు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మహిపాల్ యాదవ్ గోపిడి పెద్ద అంజిరెడ్డి మారు శ్రీనివాస్ రెడ్డి ఎర్ర మారుతి అనంత రెడ్డి ప్రభాకర్ రెడ్డి విడిసి సభ్యులు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఆలయాల నిర్వాహకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# అన్నపు రెడ్డి పల్లి మండలంలో తిరుగుతున్న ఇసుక మరియు కంకర లారీల యాజమానులకు మరియు డ్రైవర్లకు సూచనలు



అన్నపురెడ్డిపల్లి మే 23 :(వుదయం ప్రతినిధి)ఓవర్‌లోడింగ్ నిషేధించాలి: గరిష్ట లోడును మించకుండా సరుకు రవాణా చేయాలి.శ్రమ విరామాలు తప్పనిసరి: డ్రైవర్లు నిరంతర ప్రయాణం చేయకుండా, ప్రతి 4%-%5 గంటలకోసారి విశ్రాంతి తీసుకోవాలి.మద్యం సేవించి వాహనం నడపకూడదు: మద్యం లేదా మత్తు పదార్థాల ప్రభావంలో వాహనం నడిపితే కఠిన చర్యలు తీసుకోబడును. వాహనానికి సరైన లైటింగ్, రిఫ్లెక్టర్‌లు ఉండాలి: ముఖ్యంగా రాత్రి ప్రయాణంలో హెడ్‌లైట్లు, టెయిల్ లైట్లు, రిఫ్లెక్టర్‌లు పనిచేసేలా చూసుకోవాలి.సీటు బెల్ట్‌లు తప్పనిసరి: డ్రైవర్లు, సహచరులు సీటు బెల్ట్ ధరించాలి.రద్దీ ప్రదేశాలలో నెమ్మదిగా నడపాలి: స్కూళ్లు, మార్కెట్లు, గ్రామ కేంద్రాలు వంటివి వచ్చినప్పుడు నెమ్మదిగా నడపాలి.వాహన నిర్వహణ: బ్రేక్‌లు, టైర్లు, స్టీరింగ్ వంటి భాగాలను తరచూ తనిఖీ చేయాలి.%ఖ-బతీఅం% వద్ద జాగ్రత్తగా తిరగాలి. ఎస్సై చంద్రశేఖర్ చూసించారు...

# మాజీ సర్పంచ్ ను పరామర్శించిన ఎమ్మెల్యే

మక్తల్, మే23వ్రుదయం ప్రతినిధి): మక్తల్ మండలం చందాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ రాములు గత కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. శుక్రవారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి గ్రామానికి వెళ్లి మాజీ సర్పంచ్ ను పరామర్శించారు. ఆర్థిక సహాయం అందించి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇచ్చారు. అండగా ఉంటామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే శంకర్ తో షాద్ నగర్ ఏసీపీ భేటీ

షాద్‌నగర్, మే23వ్రుదయం ప్రతినిధి):: షాద్ నగర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) గా బదిలీపై ఇక్కడికి వచ్చిన ఎస్ లక్ష్మీనారాయణ స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా ఏసీపీ తన పరిచయాన్ని చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శాంతిభద్రతల పర్యవేక్షణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.